

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## నేడు రేపల్లెలో సీఎం చంద్రబాబు పర్యటన

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా పింఛను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

3



# పట్టాల పంపిణీతో 26వేల పేద కుటుంబాలకు భరోసా

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో పేదలకు వందల రెట్ల లబ్ధి
- ఎన్టీఆర్ జిల్లాలో ఇంటి పట్టాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- రూ.28,112 కోట్ల విలువైన 707 ఎకరాల భూములకు హక్కులు
- విమెన్ వర్క్‌ఫోర్సులో అగ్రస్థానంలో విశాఖ, విజయవాడ
- కూటమి ప్రభుత్వ ప్రతి అడుగూ స్వర్ణాంధ్ర సాధన వైపే
- ప్రభుత్వం చేసే అభివృద్ధికి అడ్డు పడటమే గొడ్డలి పార్టీ పని
- 'పేదలకు పట్టాభిషేకం' బహిరంగ సభలో సీఎం చంద్రబాబు

పేదల భూములకు హక్కులు కల్పిస్తూ వారి ఆత్మగౌరవానికి పట్టాభిషేకం చేశామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయవాడలో 26,401 కుటుంబాలకు పట్టాలు అందించి.. ఇప్పటివరకు 60 వేల మంది పేదలకు రూ.52 వేల కోట్ల విలువైన భూములపై హక్కులు కల్పించామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టే లక్ష్యంగా రాష్ట్రాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళు న్నామని పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి.. ప్రతి ప్రాంతానికి నీటి భద్రత కల్పిస్తామని వెల్లడించారు. అమరావతి-విజయవాడ-గుంటూరును సమగ్ర నగరంగా తీర్చిదిద్దడంతోపాటు రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. పేదల జీవితాల్లో భరోసా.. రాష్ట్ర భవిష్యత్తులో సంపదే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.





విజయవాడ ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 11 నుంచి 20 వరకు నిర్వహించనున్న దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానిస్తున్న దుర్గగుడి ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఈఓ శీనా నాయక్, పాలక మండలి సభ్యులు.

లోపలి పేజీలో..



## కెపాసిటీ బిల్డింగ్‌పై ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ

- ప్రభుత్వోద్యోగులకు నైపుణ్యాభివృద్ధి అవసరం
- పట్టణాల్లో తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

5

## భవిష్యత్ అవసరాలకై సమగ్ర నీటి ప్రణాళిక

- సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

6

## పేదల సేవలో పథకాల కన్వర్జెన్స్: సీఎం

పేద కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను సమన్వయం చేసి గరిష్ఠ ప్రయోజనం కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గిస్తూ.. పేదరిక నిర్మూలనను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణతో పాటు టెక్నాలజీ ఆధారిత పౌర సేవలతో సుపరిపాలనను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు.

6

# ఉద్యోగాల కల్పనే మా ఏకైక ఎజెండా

- రాజకీయ నిరుద్యోగులే డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్నారు
- ఆ స్పోర్ట్స్ సర్టిఫికెట్లు వైసీపీ హయాంలో జారీ చేసినవే
- క్వాంటమ్ అనేది ఊహ కాదు... నెక్స్ట్ జెనరేషన్ టెక్నాలజీ
- జెన్ జీ యువత వ్యవస్థలో మార్పు కోరుకుంటున్నారు
- ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2026లో ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్

## 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం..

యువత ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యోగాల కల్పనే ప్రధాన ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నుంచి చివరి స్థాయి ఉద్యోగి వరకు ప్రతి ఒక్కరూ ఉద్యోగాల సృష్టిపైనే దృష్టి సారించారని తెలిపారు. యువత కలల సాకారం కోసమే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని పేర్కొన్నారు. అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేసి, క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ - 2026లో రాజ్ దీప్ ప్రశ్నలు.. మంత్రి లోకేష్ సమాధానాల పూర్తి సారాంశం లోపలి పేజీలలో.



# పట్టాల పంపిణీతో

# ౨౬వేల పేద కుటుంబాలకు భరోసా

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో పేదలకు వందల రెట్ల లబ్ధి
- ఎన్టీఆర్ జిల్లాలో ఇంటి పట్టాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- రూ.28,112 కోట్ల విలువైన 707 ఎకరాల భూములకు హక్కులు
- విమెన్ వర్క్‌ఫోర్సులో అగ్రస్థానంలో విశాఖ, విజయవాడ
- కూటమి ప్రభుత్వ ప్రతి అడుగూ స్వర్ణాంధ్ర సాధన వైపే
- ప్రభుత్వం చేసే అభివృద్ధికి అడ్డు పడటమే గొడ్డలి పార్టీ పని
- విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' బహిరంగ సభలో సీఎం చంద్రబాబు

విజయవాడ (చైతన్య రథం): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు వేసిన ప్రతి ఓటుకూ న్యాయం చేస్తూ ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడుతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని వ్యాఖ్యానించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూములకు హక్కులు కల్పిస్తూ పేదలకు పట్టాలు పంపిణీ చేశారు. బహిరంగ సభలో ఏర్పాటు చేసిన ర్యాంపుపై మంత్రులు సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్‌తో కలిసి నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "విశాఖపట్నంలో 28 వేలమందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చాం. ఇప్పుడు విజయవాడలో 26,401 వేల మంది కుటుంబాలకు పట్టాలు ఇస్తున్నాం. మొత్తం కలిపి ఇప్పటి వరకూ 60 వేలమంది పేదలకు పట్టాలు ఇవ్వటం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.52 వేల కోట్ల విలువైన భూముల్ని పేదలకు ఇవ్వటం సంతోషంగా ఉంది. పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం ఇది.



విజయవాడలో ఇస్తున్న భూముల విలువ రూ.28,112 కోట్లుగా ఉంది. 707 ఎకరాల్లోని 34 లక్షల చదరపు గజాల స్థలానికి పేదలకు హక్కులు కల్పించాం. ఒక్కో స్థలం విలువ రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకూ ఉంటుంది. ఇదే పేదల ఆత్మగౌరవానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం. దశాబ్దాలుగా పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించి మీ స్థలాలకు హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పేదలకు పట్టాలు వచ్చేలా కృషి చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నా. గత పాలనలో ఐదేళ్లపాటు విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం, ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను భవిష్యత్తు కోసం జాగ్రత్తగా కాపాడుకోవాలని అందరికీ సూచిస్తున్నాను. రాష్ట్రంలో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నాం. విశాఖ, వట్టిచెరుకూరు, కంగుమంది, కైకలూరు, అమలాపురంలాంటి చోట్ల ఉన్న ఈ తరహా



సమస్యల్ని పరిష్కరించి పట్టాలు ఇచ్చాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డంకులు

"2019-24లో గత పాలకులు ప్రతి ఇంట్లోనూ ఆస్తుల వివాదాలు సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై వారి బొమ్మలేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ఇబ్బందులు సృష్టించారు. సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకోడానికి రూ.800 కోట్లు ఖర్చు చేశారు. ఆ డబ్బులు ఉంటే పేదలకు మరింత సంక్షేమం జరిగేది. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూములన్నిటినీ రీసర్వే చేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. ఎలాంటి వివాదాలు లేని కొత్త వ్యవస్థను తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సంక్షేమం-అభివృద్ధి-సంపద సృష్టి అనేది నిరంతరం జరిగేలా వివిధ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇప్పటికే రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. వైసీపీ రాక్షసులు పట్టిసీమ ప్రాజెక్టుకు అడ్డుపడ్డారు. కానీ పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేసి ఇప్పటికే 490 టీఎంసీ నీటిని తీసుకువచ్చాం. ఎల్ నినో కారణంగా కృష్ణా నదిలో శ్రీశైలం, ప్రకాశం బ్యారేజీకి నీరే రాలేదు. పట్టిసీమ నుంచి నీరు తెచ్చి డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. విజయవాడకు కూడా నీటి సమస్య లేకుండా చేయగలిగాం. గోదావరి నదిలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 1,400 టీఎంసీ నీరు సముద్రంలోకి వెళ్లాయి. రోజుకు 75 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోంది. అందులో ఓ 100 టీఎంసీ తెచ్చుకుంటే అంతా సస్యశ్యామలం అవుతుంది. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదికి పూర్తి చేసి గ్రావిటీపై తీసుకువస్తాం. కృష్ణా డెల్టాలో పొదుపు చేసిన నీటిని రాయలసీమ ప్రాంతానికి ఇస్తాం. అన్ని ప్రాంతాలకూ తాగు, సాగునీరు ఇవ్వాలన్నదే మా లక్ష్యం. మనతో పాటు మన పొరుగు రాష్ట్రాల వారు కూడా బాగుండాలన్నదే మా సిద్ధాంతం. గోదావరి-కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీటి కొరతే రాదు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. 2028 కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా-గోదావరి నీళ్లు పుష్కలంగా మనకు వస్తాయి" అని సీఎం వ్యాఖ్యానించారు.

### మహిళా వర్క్‌ఫోర్సులో ఏపీ కీలకం

"అభివృద్ధి భవిష్యత్తులో సంపద సృష్టికి అవసరం. అభివృద్ధి-సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు. ప్రజల ఆదాయాన్ని పెంచేలా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదల సంక్షేమానికి మా ప్రభుత్వం

(తరువాయి 3లో..)



చైతన్యరథం



# పట్టాల పంపిణీతో 26వేల పేద కుటుంబాలకు భరోసా

(2వ పేజీ తరువాయి..)

మొదటి ప్రాధాన్యం ఇస్తోంది. ఠంచనుగా మొదటి తేదీనే వారికి పెన్షన్ ఇస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా ఆడబిడ్డలకు డబ్బులు ఆదా అవుతున్నాయి. గత పాలకులు రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీల భారం వేశారు. మేం ట్రూ డౌన్ చేసి విద్యుత్ భారం తగ్గించాం. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్నాం. అన్న క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపేలా మేం చర్యలు తీసుకుంటున్నాం. మత్స్యకారుల సేవలో, ఆటోడ్రైవర్ల సేవలో, నేతన్నల సేవలో కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాలకు చేయూత అందుతోంది. వడ్డెర్లు, గీత కార్మికులకు కూడా సహకారం అందిస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా పీ4 కార్యక్రమం తీసుకువచ్చాం. కుప్పంలో ఓ సాధారణ మహిళను టీవీఎస్ కంపెనీ దత్తత తీసుకుంది. నిన్నటి వరకూ కూలీగా ఉన్న ఆ మహిళ ఇటుకల బట్టీ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుని 20 మందికి ఉపాధి అందిస్తోంది. కేంద్ర గణాంకశాఖ విమెన్ వర్క్‌ఫోర్స్‌పై ఓ నివేదిక విడుదల చేసింది. విశాఖ మొదటి స్థానంలో ఉంది. ప్రతి వంద మందిలో 42 మంది మహిళలు ఉన్నారు. విజయవాడలో ప్రతి వంద మందిలో 37 మంది పనిచేస్తున్నట్టు వెల్లడైంది. పారిశ్రామికవేత్తలుగా ప్రతి వంద మందిలో 30 శాతం మంది మహిళలే ఉన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ కింద మార్కెటింగ్ చేయిస్తున్నాం. ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే వచ్చే ఏడాదిలోగా మరో 5.5 లక్షల ఇళ్లు ఇస్తాం. పేదలందరికీ ఇంటిజాగా, ఇల్లు, తాగునీటికి కుళాయి ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని" సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.



**గ్లోబల్ సిటీస్ ఇండెక్స్‌లో ఏపీ నగరాలు**

"పురాణ కాలంలో రాజులు యజ్ఞాలు చేస్తే రాక్షసులు అడ్డుపడేవారు. ఇప్పుడు గొడ్డలి పార్టీ అదే పనిచేస్తోంది. పేదలకు పట్టాలు ఇస్తుంటే ఎలా ఇస్తారంటూ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోంది. ఇలా ఏ పనిచేసినా ఆ పార్టీ నేతలు అడ్డుపడుతున్నారు. అమరావతి ప్రజా రాజధాని నిర్మాణాన్ని కూడా ఆ పార్టీ అడ్డుకుంటోంది. ప్రపంచ బ్యాంకులు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగులబెట్టారు. ఇలా నానా విన్యాసాలు చేశారు. రాజధాని నిర్మాణానికి నిధులు రాకుండా అడ్డుకునేందుకు ప్రపంచబ్యాంకుకు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగలబెట్టారు. నానా విన్యాసాలు చేశారు. మూడు రాజధానులని, అమరావతి శ్మశానమని వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత వచ్చిన రోజే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. మావిగన్ అంటే విజయవాడలో ఉన్నవారికైనా అర్ధం అయ్యిందా అని ప్రశ్నిస్తున్నా. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా అమరావతి అత్యుత్తమ రాజధాని నగరంగా తయారవుతుంది. విజయవాడకు, అమరావతికి అందం తెచ్చిపెట్టేది నీళ్లే. ఇది బ్లూ సిటీ, 50 శాతం పచ్చదనంతో కళకళలాడేలా నగర నిర్మాణం జరుగుతోంది. రాజధాని అమరావతిలో వినియోగించే విద్యుత్ అంతా గ్రీన్ ఎనర్జీనే. నెట్ జీరోగా నగరాన్ని తీర్చిదిద్దుతున్నాం. విజయవాడ, గుంటూరులో భూములకు విలువ పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్ల ద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది. బుల్లెట్ ట్రైన్ సహా, 4 లేన్ రైల్వే లైన్ వస్తుంది. అమరావతి-విజయవాడ-గుంటూరు ఒకే నగరంగా తయారవుతాయి. మన విజయవాడ ప్రపంచంలోని వెయ్యి నగరాల్లో చోటు సంపాదించింది. నాణ్యమైన జీవన ప్రమాణాలు, మానవ వనరులు, పర్యావరణం లాంటి అంశాల్లో విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖ చోటు సంపాదించాయి. విజయవాడ నగరంలో కాలుష్యం లేకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయిస్తున్నాం. విజయవాడ ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్‌తో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం. మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డు షిప్‌బిల్డింగ్ సెంటర్ నిర్మిస్తోంది. రూ.8 వేల కోట్ల పెట్టుబడులతో ఈ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేస్తుంది. ప్రకాశం బ్యారేజీ ఎగువన, దిగువన వైకుంఠపురం, చోడవరం దగ్గర బ్యారేజీలను నిర్మించి నీటిని నిల్వచేస్తాం. అమరావతికి కనెక్టివిటీ పెరిగేలా వెస్ట్ బైపాస్‌తో పాటు మరో బ్రిడ్జి కూడా నిర్మాణం చేస్తాం. రూ.50 వేల కోట్లతో పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో రూ.11 వేల కోట్లతో పనులు ప్రారంభించాం.

ఒక్క కియా ప్రాజెక్టు అనంతపురంలో, వెలిగొండ మార్కాపురంలో, భోగాపురం విజయనగరంలో మార్పులు తీసుకువస్తున్నాయి. అమరావతి ఈ ప్రాంతంలో భూముల రేట్లు పెరిగాయి. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్, రైల్ నెట్‌వర్క్‌లు పూర్తై అవకాశాలను అందిపుచ్చుకోవాలి" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**పేటీఎం బ్యాచ్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

"2019-24 మధ్య కాలంలో విభజన కంటే ఎక్కువగా రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. ఇప్పుడు ఆ కష్టనష్టాలను అధిగమించి వికాసం వైపు మనం ముందడుగు వేస్తున్నాం. ప్రతి అడుగు స్వర్ణాంధ్ర సాధన దిశగా వేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఇక ఎవరి వల్లా రాష్ట్రం నష్టపోకూడదనే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా మేం పనిచేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజాబలమే శ్రీరామ రక్షగా 2024లో మేం అధికారంలోకి వచ్చాం. గొడ్డలి పార్టీని చిత్తుగా ఓడించి శాశ్వతంగా సమాధి చేయాలని కోరుతున్నా. ప్రభుత్వం చేసిన మంచి గురించి ప్రజలు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలి. పేటీఎం బ్యాచ్ ఫేక్ రీల్స్‌తో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. లబ్ధిపొందిన వారంతా అనుభవాలు పంచుకుంటే సోషల్ మీడియా బద్దలవుతుంది. గతంలో సీఈఓ సీఎం అని పిలిచినా కలగని ఆనందం వాటర్‌మ్యాన్ అంటూ చేసిన వ్యాఖ్యతో కలిగింది. పలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందిస్తున్నందుకు వాటర్‌మ్యాన్ అంటూ పత్రికలు రాశాయని" సీఎం వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ సహా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## నేడు రేపల్లెలో సీఎం చంద్రబాబు పర్యటన

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా పింఛను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేయనున్నారు. పర్యటనలో భాగంగా లబ్ధిదారులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకోనున్నారు. గురువారం ఉదయం 10.45 గంటలకు ఉండవల్లి క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం బయలుదేరి 11 గంటలకు రేపల్లెకు చేరుకుంటారు. 11.25 గంటలకు రేపల్లె పట్టణంలోని నాలుగో వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3.25 గంటలకు రేపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. పర్యటన ముగించుకుని సాయంత్రం 5.20 గంటలకు ఉండవల్లి క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.



## హవల్దార్ కువ్వరపు కిషన్ మృతిపై చంద్రబాబు, లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్య రథం): అరుణాచల్‌ప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తూ సరిహద్దు ప్రాంతంలో జరిగిన విషాద వాహన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రకాశం జిల్లాకు చెందిన భారత సైన్య హవల్దార్ కువ్వరపు కిషన్ మృతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ధైర్యవంతుడైన సైనికుడు దేశ సేవలో ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.

దేశ సేవలో కిషన్ చూపిన ధైర్యసాహసాలు, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని చంద్రబాబు పేర్కొన్నారు. కిషన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి ప్రభుత్వం, ప్రజలు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. కిషన్ మృతిపై లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



అరుణాచల్‌ప్రదేశ్‌లో సరిహద్దు ప్రాంతంలో జరిగిన వాహన ప్రమాదంలో కిషన్ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కిషన్ పార్థివదేహం స్వగ్రామానికి చేరుకున్నట్లు తెలిసిందని పేర్కొంటూ.. తీవ్ర విషాదంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సానుభూతి తెలిపారు. కిషన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ 'ఓం శాంతి' అని లోకేష్ పేర్కొన్నారు.












విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లబ్ధిదారు మహిళలకు వేదికపై పట్టాలు అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎంపీ శివనాథ్, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాప్రతినిధులు, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, కూటమి నేతలు పాల్గొన్నారు.












# కెపాసిటీ బిల్డింగ్‌పై ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ

- **ప్రభుత్వోద్యోగులకు నైపుణ్యాభివృద్ధి అవసరం**
- **పట్టణాల్లో తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు**
- **ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖలు అందించే సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ, అన్న క్యాంటీన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, సంక్షేమ హాస్టళ్లలో వసతులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులకు కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం చెప్పారు. ఐగాట్ కర్మయోగి ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పించామని... రియల్ టైమ్‌లో పని చేసేలా ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారన్నారు. వివిధ వర్చువల్ కోర్సుల ద్వారా ప్రభుత్వోద్యోగులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఐఏఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ఓరియెంటేషన్ తీసుకుంటూ స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకుంటారో... అదే తరహాలో ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఇక తాగునీటి సమస్యను నివారించే విషయంలో ఎంతమాత్రం నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్ష సందర్భంగా పట్టణాల్లో తాగునీటి సరఫరా ఎలా ఉందని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో వర్షాలు పడడంతో పట్టణాల్లో తాగునీటి సమస్య చాలా వరకు తగ్గిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. రాయలసీమలో రెండు మున్సిపాలిటీల్లో కొద్దిపాటి తాగునీటి సమస్య ఉందని.. దాన్ని అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక విశాఖ నగరంలో కూడా గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ అయిందని.. తాగునీటి సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు వివరించారు. పట్టణాల్లో కానీ.. పల్లెల్లో కానీ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు పడ్డాయని నిర్లక్ష్యంతో ఉండొద్దని సూచించారు. ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వాములను చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం



అమరావతి (చైతన్య రథం): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో అక్టోబర్ 11 నుంచి 20 వరకు నిర్వహించనున్న దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు ఆహ్వానించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి ప్రసాదాన్ని అందించి సీఎంకు వేదాశీర్వచనం చేశారు.

దసరా ఉత్సవాల ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, భద్రత తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ముఖ్యమంత్రిని కలసి ఆహ్వానించిన వారిలో దుర్గగుడి ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఈఓ శీనా నాయక్, పాలక మండలి సభ్యులు ఉన్నారు.








## ఒంగోలు ఉత్సవానికి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'ఒంగోలు ఉత్సవం'కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. 1876లో 9 వేలమంది జనాభాతో మున్సిపాలిటీగా ప్రారంభమైన ఒంగోలు ప్రస్థానం.. నేడు 3 లక్షలకుపైగా జనాభాతో విస్తరించిందని సీఎం పేర్కొన్నారు. 150 ఏళ్ల ప్రస్థానంలో నగరం ఎన్నో చారిత్రక మైలురాళ్లను అధిగమించిందన్నారు.

ఒంగోలు గడ్డ అనగానే పౌరుషానికి ప్రతీకగా నిలిచే ఒంగోలు జాతి గిత్త కీర్తి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తి గుర్తుకొస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత వైభవాన్ని ఘనంగా స్మరించుకుంటూనే.. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని, ఆధునిక నగరాన్ని అందించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. 'మన ఊరు... మన సంబరం... మన జ్ఞాపకం' పేరుతో 150 ఏళ్ల ఒంగోలు నగర ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, యంత్రాంగంతో పాటు నగర పౌరులందరికీ ఎక్స్ ట్వీట్‌లో సీఎం చంద్రబాబు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల సేవలో పథకాల కన్వర్జెన్స్

## సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఏపీని ఆదర్శంగా నిలపాలి: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): పేద కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను సమన్వయం చేసి.. వాటి ద్వారా లబ్ధిదారులకు గరిష్ఠ ప్రయోజనం కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతల తగ్గింపు నిరంతర ప్రక్రియగా కొనసాగాలని స్పష్టం చేశారు. సంక్షేమంతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు అదనపు చేయూత అందించి.. ప్రతి నియోజకవర్గాన్ని పేదరికం, ఆర్థిక అసమానతలు లేని దిశగా తీర్చిదిద్దాలని సూచించారు. బుధవారం క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో 'పేదల సేవలో–సంక్షేమ కార్యక్రమాల కన్వర్జెన్స్'పై సీఎం సమీక్షించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ప్రస్తుతం 4–5 సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం తదితర పథకాల ప్రయోజనాలను సమన్వయం చేసి పేద కుటుంబాలకు మరింత చేయూత అందించాలని సూచించారు.

**11 లక్షల కుటుంబాలకు మార్గదర్శకుల చేయూత**

పీ4 మోడల్ రాష్ట్రంలో అమలవుతున్న తీరును నిరంతరం పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఇప్పటికే 11 లక్షలమంది బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు చేయూత అందిస్తున్నారని తెలిపారు. ఆర్థిక అసమానతలను తగ్గించేలా సంక్షేమంతో పాటు పీ4 కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. పీ4 కార్యక్రమాలను సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థ ద్వారా పర్యవేక్షించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. పేదల ఆర్థిక అభ్యున్నతిలో మహిళలను భాగస్వాములను చేయాలని సీఎం చెప్పారు. స్వయం బ్రాండ్ ద్వారా డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తూ వారి ఆర్థిక ప్రగతికి కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



### ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ

ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ అవసరమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందించేందుకు ఉద్యోగుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంచాలని సూచించారు. ఐఐటీలు, ఐఐఎంల వంటి ప్రముఖ సంస్థల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధులకు కూడా ఇలాంటి సంస్థల్లో కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. పౌర సేవలను సమర్థంగా అందించడం ద్వారా ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడేలా పనిచేయాలని సీఎం సూచించారు. పాలనలో టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తే పౌర సేవలు మరింత సులభతరంగా అందించవచ్చన్నారు.

### నియోజకవర్గ స్థాయిలో విజన్ యూనిట్లు

కలెక్టర్లు, నోడల్ అధికారులు నియోజకవర్గాల్లో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. పొలిటికల్ గవర్నెన్స్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నియోజకవర్గ స్థాయిలో విజన్ యూనిట్లను బలోపేతం చేయాలని చెప్పారు. స్వర్ణాంధ్ర సాధనలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల వరకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న కొన్ని ఉత్తమ విధానాలను దేశవ్యాప్తంగా అనుసరించేలా కేంద్రం ఆలోచిస్తోందని పేర్కొన్నారు.

### నాణ్యతతో అభివృద్ధి పనులు

పల్లె పండుగ–3.0 ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజా ఆస్తులు సమకూరుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను పూర్తి పారదర్శకంగా, నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఏటా అక్టోబర్ 2న స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించాలని, రాష్ట్రంనుంచి గ్రామస్థాయి వరకు వివిధ కేటగిరీల్లో అవార్డులు ప్రకటించాలని సూచించారు. ద్రవ్యోల్బణ భారం ప్రజలపై పడకుండా అన్నిస్థాయిల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రైతు బజార్లలో తక్కువ ధరకు ఉల్లి అందించే చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# భవిష్యత్ అవసరాలకై సమగ్ర నీటి ప్రణాళిక



- **పక్కాగా ఇరిగేషన్ క్యాలెండర్ అమలు**
- **విశాఖ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు**
- **సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): వివిధ రంగాలకు నీటి భద్రతే లక్ష్యంగా సమగ్ర నీటి ప్రణాళిక రూపొందించాలని, సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఎక్కడా రాజీ పడేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం జలవనరుల శాఖపై సీఎం సమీక్షించారు. రాష్ట్రానికి అవసరమైన సమగ్ర నీటి ప్రణాళికను రూపొందించాలంటూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... అన్ని రంగాలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికను రూపొందించాలన్నారు. తాగునీరు, సాగునీరు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులు మొదలుకుని... పంట కాల్వల వరకూ పూర్తిస్థాయి ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంలో ఎత్తిపోతల పథకాలు, మైక్రో ఇరిగేషన్, హైడల్ విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. విశాఖ నగర వాసుల తాగునీరు, పారిశ్రామిక నీటి అవసరాలను తీర్చేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా తాగునీటి సరఫరా కెనాల్ మీదుగా కణితి బాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు నీటిని నిరంతరాయంగా పంపే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అలాగే జలశయాల నుంచి విశాఖ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రాంతాలకు క్రమం తప్పకుండా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

### పోలవరానికి పర్యాటక హంగులు

ఇరిగేషన్ క్యాలెండర్‌లో పొందుపరిచిన ప్రాధాన్యతా ప్రాజెక్టుల కోసం రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్యాలెండరులో నిర్దేశించుకున్న విధంగా ప్రాజెక్టు పనులను చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణ పురోగతిపై సీఎం ఆరా తీస్తూ.. వచ్చే ఏడాది మార్చినాటికి ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తి కావాలని, ఎక్కడా ఆర్థికపరమైన లేదా ఇతర ఇబ్బందులు రాకూడదని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటకంగానూ అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పోలవరం ఎడమ కాల్వ ద్వారా వచ్చే నీటితో వీలైనంత మేరకు అనకాపల్లి జిల్లాలోని రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపాలన్నారు. జల సంరక్షణనూ ప్రజా ఉద్యమంగా మలచాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం... వాటివల్ల కలిగే ప్రయోజనాలు... నీటి ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సామాజిక మాద్యమాలను వినియోగించుకోవాలని సూచించారు. జలధార–జలహారతి వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, భూగర్భ జలాల పెంపుతో కలిగే లాభాలను వివరించి ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సమీక్షలో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక శాఖ, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం




# యువతకు ఉద్యోగాల కల్పనే

# మా ఏకైక ఎజెండా

- **రాజకీయ నిరుద్యోగులే డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్నారు**
- **ఆ స్పోర్ట్స్ సర్టిఫికెట్లు వైసీపీ హయాంలో జారీ చేసినవే**
- **క్వాంటమ్ అనేది ఊహ కాదు... నెక్స్ట్ జెనరేషన్ టెక్నాలజీ**
- **జెన్ జీ యువత వ్యవస్థలో మార్పు కోరుకుంటున్నారు**
- **ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2026లో ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్**



కొచ్చి, కేరళ (చైతన్య రథం): "యువత మమ్మల్ని అడుగుతున్న ఒకే ఒక్క విషయం ఉద్యోగాల కల్పన. అందుకే మా ప్రభుత్వం ఉద్యోగాల కల్పనే ప్రధాన ఎజెండాగా పెట్టుకుంది. ముఖ్యమంత్రి నుంచి చివరిస్థాయి ఉద్యోగి వరకు అందరూ ఉద్యోగాల సృష్టిపైనే పనిచేస్తున్నారు. యువత కలల సాకారం కోసమే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం నిర్ణయించాం" అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2026లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్ దీప్ సర్దేశాయ్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలిచ్చారు. ఇందులో భాగంగా.. "డీఎస్సీపై రాజకీయ నిరుద్యోగులే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు, వాస్తవానికి వారు ఆరోపిస్తున్న స్పోర్ట్స్ సర్టిఫికెట్లన్నీ గత వైసీపీ ప్రభుత్వంలో జారీ చేసినవే"నని లోకేష్ స్పష్టం చేశారు. క్వాంటమ్ అనేది ఊహ కాదు, నెక్స్ట్ జెనరేషన్ టెక్నాలజీ. ఆంధ్రప్రదేశ్ దాన్ని అందిపుచ్చుకుంది. తొలి 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నాం. దానిపై పరిశోధనలు, మెటీరియల్ సైన్స్, క్రయోజెనిక్ టెక్నాలజీవంటి రంగాల్లో పని చేసి క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనుకుంటున్నామని చెప్పారు. తాను క్రికెట్ చూడటానికి వెళ్లినపుడు కూడా పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపి పెట్టుబడులు రాబట్టినట్లు మంత్రి లోకేష్ తెలిపారు.



## ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ -2026లో రాజ్ దీప్ ప్రశ్నలు.. మంత్రి లోకేష్ సమాధానాలు

**రాజ్ దీప్ సర్దేశాయ్:** ఎలక్షన్ కమిషన్ విషయంలో టీడీపీ వైఖరి ఏమిటి? ఎన్నికల సంఘంపై వివాదం మొదలైన వెంటనే మీ లోక్‌సభ నేత కూడా పారదర్శకత కోసం ఎన్నికల సంఘం వివరణ ఇవ్వాలని కోరారు. ఇప్పుడు పరిస్థితి అంతా సర్దుకున్నట్టుగా కన్పిస్తోంది. టీడీపీకి ఎన్నికల సంఘంతో ఎలాంటి సమస్య లేనట్టుగా ఉంది. అసలు టీడీపీ వైఖరి ఏమిటి? ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్నట్టుగా జ్ఞానేశ్‌కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని మీరు భావిస్తున్నారా?

**నారా లోకేష్:** వ్యవస్థను ప్రశ్నించే వారికి కొంత బాధ్యత కూడా ఉండాలన్నది నా అభిప్రాయం. ప్రస్తుతం చాలా రాజకీయ పార్టీలు 'సర్' గురించి ప్రశ్నిస్తున్నాయి. టీడీపీ కూడా ఒక రాజకీయ పార్టీగా 'సర్'కు సంబంధించిన వివిధ అంశాలపై ఎప్పటికప్పుడు వివరణలు కోరింది. నిజానికి దాదాపు ఏడాది క్రితమే మేము అనేక అంశాలపై వివరణ కోరాం. ఎందుకంటే మేము కూడా మా రాష్ట్రంలో 'సర్' ప్రక్రియను ఎదుర్కొన్నాం. వ్యవస్థ పూర్తిగా పరిపూర్ణమా? అంటే ఖచ్చితంగా కాదు. ఏ వ్యవస్థలోనైనా మెరుగుపరచాల్సిన అంశాలుంటాయి. అయితే దాన్ని మెరుగుపరచాలనే ప్రయత్నం జరుగుతోంది. ఎన్నికల సంఘం ఇచ్చిన వివరణను టీడీపీ పరిశీలించింది. అది సక్రమంగానే ఉందని మేము భావిస్తున్నాం. ఇక ముందు కూడా ఈ ప్రక్రియను మరింత మెరుగుపరచడానికి మా వంతు సలహాలు, సూచనలు ఇస్తాం. కొంతమంది ఓటర్లు మరణించడం, కొంతమంది నివాసాలు మార్చుకోవడం వల్ల కొన్ని అనుమానాలకు, సందేహాలకు అవకాశం ఉండొచ్చు. కానీ మేము మా రాష్ట్రంలో ఈ ప్రక్రియను ఎదుర్కొన్నాం. మా పార్టీ 92 శాతం ఓట్లను మ్యాప్ చేసింది. ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లతో కలిసి ఓటర్ల మ్యాపింగ్ చేస్తుంది. మేము అవసరమైన పత్రాలను సమర్పించాం. ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** రాహుల్ గాంధీ చెబుతున్నట్లుగా ఎన్నికల సంఘం బీజేపీ లేదా ఎన్డీయే నాయకత్వం ఆదేశాల మేరకు పనిచేస్తోందన్న వాదన మీరు అంగీకరించరా? బీజేపీ ప్రతి ఎన్నికలో గెలిచేలా జ్ఞానేశ్‌కుమార్‌ను నియమించారని ఆయన ఆరోపిస్తున్నారు.

**నారా లోకేష్:** అలా వ్యవస్థను మార్చి ఉంటే కేరళలో బీజేపీ ఎందుకు ఓడిపోయింది? తెలంగాణలో ఎందుకు ఓడిపోయింది? పార్లమెంట్ ఎన్నికలను చూస్తే అనేక రాష్ట్రాల్లో బీజేపీకి మెజారిటీ స్థానాలు వచ్చాయి. కేరళలో కూడా పరిస్థితి భిన్నంగా ఉంది. కాబట్టి రాజకీయంగా ఓడిపోయినప్పుడు ఎన్నికల సంఘాన్ని నిందించడం సులభం. గెలిచినప్పుడు మాత్రం గెలుపునకు అనేక కారణాలు చెబుతారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఓటర్ల జాబితాలో ఉండటం చాలా ముఖ్యం. ఒక రాజకీయ పార్టీగా మేము ఓటర్ల జాబితా ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నాం. మేము వాస్తవాలు, డేటా ఆధారంగానే మాట్లాడతాం. మా వైఖరి చాలా స్పష్టంగా ఉంది. మేము మా అభిప్రాయాలను ఎప్పటికప్పుడు వ్యక్తం చేశాం. ఎన్నికల సంఘాన్ని అనేకసార్లు కలిశాం. 'సర్' ఒక నిర్దిష్ట విధానంలో జరగాలని మా అభిప్రాయాన్ని చెప్పాం. మా సూచనలు వారి ముందున్నాయి. మా అభిప్రాయం ఎక్కడా మారలేదు.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** ఇప్పుడు 'జెన్ జెడ్' గురించి, యువభారతంలో కనిపిస్తున్న అసంతృప్తి గురించి మీ అభిప్రాయం ఏమిటి?

**నారా లోకేష్:** ప్రస్తుతం భారతదేశంలో ఒక కొత్త ఉద్యమం వస్తోందని నేను భావిస్తున్నాను. దీనికి కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేదు. ఇది జనరేషన్ ఆధారిత మార్పు. వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉందని భావిస్తున్న యువత ఒక వర్గంగా ఏర్పాటై ఉద్యమిస్తోంది. మా ప్రభుత్వంలో కూడా ఇంకా మెరుగుపరచాల్సిన అనేక అంశాలున్నాయి. ఇప్పుడు మనం సమస్యలను గుర్తించాం. మనం ఎక్కడ ఉన్నామో అర్థం చేసుకున్నాం. యువతతో కలిసి వాటికి పరిష్కారాలు కనుగొనడం నాకు చాలా ఉత్సాహాన్నిస్తుంది. యువత కోరుతున్నది –జాబ్స్.. జాబ్స్.. జాబ్స్.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** 2024 ఎన్నికలకు ముందు యువతకు అనేక హామీలిచ్చారు. యువత ఇప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాల సమస్యను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు? విద్యాశాఖ మంత్రిగా 'క్యాంటీన్ పే చర్చ' వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. కాలేజీలకు వెళ్తున్నారు. యువత మీతో ఏం చెబుతోంది?

**నారా లోకేష్:** ఈరోజు యువత మమ్మల్ని అడుగుతున్న ఒకే ఒక్క విషయం మరిన్ని ఉద్యోగాలు కల్పించండి. అందుకే మా ప్రభుత్వం కూడా ఉద్యోగాల కల్పనే ప్రధాన ఎజెండా పెట్టుకుంది. ముఖ్యమంత్రి నుంచి చివరిస్థాయి ఉద్యోగి వరకు అందరూ ఉద్యోగాల సృష్టిపైనే పనిచేస్తున్నారు. యువత కలల సాకారం కోసమే 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం నిర్ణయించాం.

ఉద్యోగాల సమస్యకు పరిష్కారం విద్యతో ప్రారంభమవుతుంది. మేము విద్యా పాఠ్యాంశాలను పూర్తిగా పునఃపరిశీలిస్తున్నాం. పరిశ్రమలతో కలిసి ఉద్యోగాలు సృష్టిస్తున్నాం. గత ఏడాది కాలంలో భారతదేశానికి వచ్చిన పెట్టుబడుల్లో దాదాపు 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. ఇదే మమ్మల్ని ఇతర రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా నిలబెడుతోంది. కొత్తగా ఎనర్జీ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఎల్జీ, ప్రీమియర్ ఎనర్జీ వంటి సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయి. ఈ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు యువతలో పెంచుతున్నాం. హార్టికల్చర్ నుంచి క్వాంటమ్ కంప్యూటింగ్ వరకు అన్ని రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించాలి. ప్రతి రంగానికి ప్రత్యేక క్లస్టర్, మిషన్, ఫోకస్ ఉండాలి. మేము అదే విధానాన్ని అనుసరిస్తున్నాం. స్కైరూట్ వంటి సంస్థలు ఎక్కువ మందికి తెలియకముందే మేము వారిని ఏపీకి తీసుకురావడానికి ప్రయత్నించాం. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు, కంపెనీలను వెతికి, వెంటపడి, పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించేలా చేస్తున్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్షల విషయంలో ప్రతిపక్షం ఆరోపణలు చేస్తోంది. దేశంలో పరీక్షల నిర్వహణ విధానాన్ని పూర్తిగా సమీక్షించాల్సిన అవసరం ఉందా? ఇటీవల డీఎస్సీపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలకు మీ సమాధానం ఏమిటి?

**నారా లోకేష్:** రాజకీయ నిరుద్యోగులే డీఎస్సీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డిఎస్సీ పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహించాం. ఇది కంప్యూటర్ ఆధారిత పరీక్ష. ఒక్క ఆరోపణ కూడా ఇప్పటివరకు నిరూపించలేదు. గత ప్రభుత్వంలో క్రీడా కోటాలో ఎంపికైన విద్యార్థులకు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలే సర్టిఫికెట్లు ఇచ్చారు. ఇప్పుడు అదే అంశంపై ఆరోపణలు చేస్తున్నారు. క్రీడా కోటా అంశంపై వారు కోర్టుకు వెళ్లారు, సీబీఐ దర్యాప్తు

(తరువాయి 8లో..)

చైతన్యరథం

# యువతకు ఉద్యోగాల కల్పనే మా ఏకైక ఎజెండా

(7వ పేజీ తరువాయి..)

అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలే సర్టిఫికెట్లు ఇచ్చారు. ఇప్పుడు అదే అంశంపై ఆరోపణలు చేస్తున్నారు. క్రీడా కోటా అంశంపై వారు కోర్టుకు వెళ్లారు, సీబీఐ దర్యాప్తు కోరారు. మేము ఎలాంటి తప్పు చేయలేదు, కోర్టు ఏ ఆదేశం ఇచ్చినా దానికి సిద్ధంగా ఉన్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** దేశంలోని విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని మీరు భావిస్తున్నారా?

**నారా లోకేష్:** ఖచ్చితంగా. నేను మీతో ఏకీభవిస్తున్నాను. విద్యా వ్యవస్థ నిన్నటి అవసరాలకు కాకుండా రేపటి అవసరాలకు అనుగుణంగా మారాలి. ఇది నేను చాలా సీరియస్‌గా తీసుకున్నాను. 16 వేలమంది టీచర్లను అత్యంత పారదర్శకమైన విధానంలో నియమించాం. ఇప్పుడు ప్రతి విద్యార్థికి సంబంధించిన డేటా మా వద్ద ఉంది. పిల్లలు చదువు మధ్యలో మానేయకుండా చూసేందుకు ఈ డేటాను ఉపయోగిస్తున్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** గ్రామీణ ప్రాంతాల్లో చదివే పిల్లలను ఏఐ ఆధారిత ప్రపంచానికి ఎలా సిద్ధం చేస్తారు?

**నారా లోకేష్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన -ప్రతి కుటుంబం ఏఐని ఉపయోగించేదిగా ఉండాలి లేదా ఏఐకి సంబంధించి ఒక ఉపయోగకరమైన వినియోగం ఉండాలి. విద్యాశాఖ ద్వారా ఏఐ నుంచి క్వాంటమ్ వరకు భవిష్యత్ టెక్నాలజీలపై విద్యార్థులకు పరిచయం కల్పిస్తున్నాం. కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థులకు కొత్త టెక్నాలజీలపై అవగాహన కల్పిస్తున్నాం. అయితే ఇది ఒక్కరోజులో జరిగే మార్పు కాదు. విద్యా వ్యవస్థను సంస్కరించడానికి కనీసం ఒక దశాబ్ద కాలం పడుతుంది.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** ప్రజాప్రతినిధులు కాలేజీలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడటం సరైన మార్గమని భావిస్తున్నారా?

**నారా లోకేష్:** ప్రతి ప్రభుత్వం యువత మనోభావాలను వినాలి. ఆంధ్రప్రదేశ్‌లో మేము అదే చేస్తున్నాం. నేను కూడా ఎలాంటి అజెండా లేకుండా కాలేజీలకు వెళ్తాను. విద్యార్థులతో ఓపెన్‌గా మాట్లాడుతాను. ఇటీవల నర్సరావుపేటలో విద్యార్థులు క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సులు కావాలని అడిగారు. వారికోసం ఐబీఎంతో మాట్లాడి వారికి క్యాప్సూల్ కోర్సులు తీసుకొచ్చాం. వాటికి క్రెడిట్ కూడా లభిస్తుంది. యువత చెప్పేది వినడం ద్వారా మంచి ఆలోచనలు వస్తాయి.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా మార్చాలన్న చంద్రబాబు నాయుడి ఆలోచన కలగానే మిగులుతుందా? వాస్తవ రూపం దాల్చుతుందా?

**నారా లోకేష్:** హైదరాబాద్‌లో ఐటీ గురించి చంద్రబాబు మాట్లాడినప్పుడు కూడా చాలామంది ఇలాగే ప్రశ్నించారు. బెంగళూరు ఇప్పటికే చాలా ముందుంది అన్నారు. కానీ ఒక నాయకుడి దార్శనికత ఒక ఆర్థిక వ్యవస్థను మార్చగలదు. ఒక్క చొరవ మొత్తం నగర భవిష్యత్తును మార్చేసింది. క్వాంటమ్ అనేది ఊహ కాదు. ఇది నెక్స్ట్ జెనరేషన్ టెక్నాలజీ. భారతదేశానికి క్వాంటమ్ మెషీన్ వచ్చింది. కానీ ఏ రాష్ట్రం దాన్ని తీసుకోలేదు. ఆంధ్రప్రదేశ్ దాన్ని అందిపుచ్చుకుంది. తొలి 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నాం. దానిపై పరిశోధనలు, మెటీరియల్ సైన్స్, క్రయోజెనిక్ టెక్నాలజీవంటి రంగాల్లో పని చేసి క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనుకుంటున్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** ఇతర రాష్ట్రాలకంటే ఏపీకి పెట్టుబడులు రావడానికి మీరు ఏం కొత్తగా అందిస్తున్నారు?

**నారా లోకేష్:** పెట్టుబడుల కోసం మేం 'త్రీ ఎస్' మంత్రాన్ని అనుసరిస్తున్నాం. అదే -స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ప్రాజెక్ట్ ప్రతిపాదనలను క్లియర్ చేసే వేగంలో ఏపీ కొత్త ప్రమాణాలను పాటిస్తోంది. రెండోది సర్వీస్.



పెట్టుబడిదారులకు వారి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం. ప్రతి ప్రాజెక్ట్‌ను ఈఆర్‌పీ వ్యవస్థ ద్వారా సమీక్షిస్తున్నాం. మూడవది స్టెబిలిటీ. ప్రభుత్వాలు మారితే పాలసీలు కొనసాగుతాయా అనేది పెట్టుబడిదారులకు ఉన్న సందేహం. అందుకే స్థిరమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తున్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** డేటా సెంటర్లకు అవసరమైన నీరు, విద్యుత్‌వంటి మౌలిక వనరుల విషయంలో భవిష్యత్ సవాళ్లను ఆలోచించారా? లేక పెట్టుబడులు రావాలనే తొందరలో ముందుకు వెళ్తున్నారా?

**నారా లోకేష్:** మేము తొందరలో ఉన్నామా అంటే ఖచ్చితంగా ఉన్నాం. మన దగ్గర ఐదేళ్ల సమయం మాత్రమే ఉంది. ప్రస్తుత తరం మార్పును చూడాలనుకుంటోంది. యువత కూడా తొందరలో ఉంది. వారు త్వరగా ఫలితాలు చూడాలనుకుంటున్నారు. వేగం మా ప్రధాన లక్షణం. అదే సమయంలో క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు వెళ్తున్నాం. నీటి, విద్యుత్ అవసరాలను ముందుగానే ప్రణాళిక చేస్తున్నాం. గూగుల్‌తో సహా చాలా డేటా సెంటర్లు ఎయిర్-కూల్డ్ డేటా సెంటర్లుగా ఉంటాయి. అవి వినియోగించే నీటి పరిమాణం ఐటీ సెంటర్ ఉపయోగించే నీటితో సమానంగా ఉంటుంది. అందువల్ల మేము దీనికి ప్రణాళిక చేస్తున్నాం. మేం కేవలం డాటా సెంటర్లపై మాత్రమే దృష్టిపెట్టడంలేదు. దేశీయ ఐటీ కంపెనీలతో పాటు స్టీల్, సిమెంట్, ఆక్వా, ఫార్మా, మెడికల్ డివైసెస్ తయారీ రంగాల్లోనూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. వ్యవసాయం నుంచి క్వాంటమ్ వరకు 23 క్లస్టర్లలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాం. ఒక క్లస్టర్‌ను నిర్మించడానికి అవసరమైన అన్ని రంగాలను తీసుకురావాలి. ఎండ్-టు-ఎండ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలి.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** మీరు విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. గత రెండేళ్లలో విద్యా రంగంలో ఏం జరిగింది?

**నారా లోకేష్:** నేను స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేశాను. అందుకే విద్యాశాఖను ఎంచుకున్నాను. సమాజానికి పెద్దస్థాయిలో తిరిగి సేవ చేయగలనని భావించి విద్యాశాఖను ఎంచుకున్నాను. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారని గణాంకాలు చెబుతున్నాయి. గత రెండేళ్లలో 1.1 లక్షలమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు తిరిగి వచ్చారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నిర్ణయాల్లో ఒకటి ఉపాధ్యాయుల నియామకం. 16 వేలమంది ఉపాధ్యాయులను నియమించి, శిక్షణ ఇచ్చి, పాఠశాలల్లో నియమించాం. మా ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారు. గత ఏడాది మా పనితీరు మెరుగ్గా ఉంది. ఇప్పుడు గత పనితీరు నుంచి అత్యుత్తమ స్థాయికి వెళ్లాలి. ఆ దిశగా నిర్మాణాత్మకంగా అడుగులు వేస్తున్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** రియల్ టైమ్ గవర్నెన్స్ అంటే ఏమిటి? ఇది కేవలం మంచి మార్కెటింగ్ పేరా?

**నారా లోకేష్:** రియల్ టైమ్ గవర్నెన్స్ అనేది ఒక శాఖ. ఇందులో వివిధ మంత్రిత్వ శాఖలనుంచి వచ్చే డేటాను ఒకచోట సమీకరించి ఒక డేటా లేయర్‌ను రూపొందిస్తాం. తర్వాత అవసరమైన అంశాలపై సంబంధిత మంత్రులు, శాఖలకు సూచనలు, అలర్ట్‌లు, అడ్వైజరీ నోట్స్ ఇస్తాం. విద్యుత్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగినంత మందులు ఉన్నాయా అనే అంశం వరకు డేటాను విశ్లేషిస్తాం. అదే మమ్మల్ని ఇతర రాష్ట్రాల నుంచి భిన్నంగా నిలబెడుతోంది.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** రైతులకు రియల్ టైమ్ గవర్నెన్స్ ఎలా ఉపయోగపడుతుంది?

**నారా లోకేష్:** ఇందుకు నీటి నిర్వహణ ఒక మంచి ఉదాహరణ. గోదావరి, కృష్ణా నదుల నుంచి వాతావరణ అంచనాల ఆధారంగా నీటిని ఎలా తరలించాలి? నష్టాలను ఎలా తగ్గించాలి? అనే అంశాల్లో డేటా ఉపయోగపడుతుంది. వాతావరణ అంచనాల ఆధారంగా రైతులకు ఎప్పుడు విత్తాలి, ఏ పంటలు వేయాలి అనే సూచనలు ఇవ్వవచ్చు. ఎల్‌నినో వస్తే విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది. దానికి ముందుగానే సిద్ధం కావాలి. మేము కూడా ఒక శాఖగా నేర్చుకుంటున్నాం. విద్యుత్ ప్రణాళిక విషయంలో మేము ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోయాం. ఎనర్జీ ప్లానింగ్‌లో ఇంకా సామర్థ్యాన్ని పెంచుకోవాలి. ఆ దిశగా పనిచేస్తున్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** దేశంలోని అనేక రాష్ట్రాలు ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ 18 ప్రధాన రాష్ట్రాల్లో 17వ స్థానంలో ఉంది. ఎన్నికల హామీ పథకాలు, ఇతర ఖర్చుల వల్ల ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి ఉందా?

**నారా లోకేష్:** రాష్ట్రాలకు ఇది ఒక సవాలే. కానీ మరో వైపు కూడా చూడాలి. ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి. మా జీఎస్టీ వృద్ధి దాదాపు రెండంకెల స్థాయిలో ఉంది. 17-18 శాతానికి పైగా ఉంది. దీర్ఘకాలంలో మా అప్పులను తీర్చగలమనే నమ్మకం ఉంది. ఓటింగ్ విధానం కేవలం ఎన్నికల హామీల ఆధారంగా మారుతున్నట్లయితే రాజకీయ నాయకులను మాత్రమే ఎందుకు నిందించాలి? ప్రజలు కూడా బాధ్యత వహించాలి. ఒక కుటుంబం పేదరికం నుంచి బయటపడిన తర్వాత ఇక సంక్షేమం అవసరం లేని స్థాయికి రావాలి. వారికి ఉద్యోగాలు ఉండాలి. వారు తమ కుటుంబాలను తాము నిర్వహించుకోగలగాలి. అలాంటి సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** దక్షిణాది రాష్ట్రాలు తమకు అన్యాయం జరుగుతోందని భావిస్తున్నాయి. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళనపై మీరు ఏమంటారు?

**నారా లోకేష్:** ఇది చాలా ముఖ్యమైన అంశం. డీలిమిటేషన్ విషయంలో మేము స్పష్టమైన వైఖరిని తీసుకున్నాం. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఉన్న ప్రాతినిధ్యాన్ని కొనసాగించాలి. ప్రాతినిధ్యాన్ని తగ్గించకూడదనేది తెలుగుదేశం పార్టీ వైఖరి. 2026 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోయే అవకాశం ఉందనే అంశంపై మేము ఆందోళన వ్యక్తం చేశాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** రాష్ట్రాలన్నింటిలో 50 శాతం ప్రాతినిధ్యం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉంటే మీరు మద్దతు ఇస్తారా?

**నారా లోకేష్:** మహిళలకు రిజర్వేషన్ తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. మా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ తీసుకొచ్చారు. ఇది మాకు కొత్త విషయం కాదు. 40 ఏళ్ల క్రితమే దీనిపై నిర్ణయం తీసుకున్నాం.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** చంద్రబాబు నాయుడు ప్రజలు ఇద్దరికిమించి పిల్లలను కనాలని ఇటీవల చెప్పారు. ఇది గతంలో ఉన్న "హమ్ దో, హమారే దో" ఆలోచనకు పూర్తి విరుద్ధంగా ఉంది. ఎందుకు?

**నారా లోకేష్:** జనాభా నిర్వహణ అనేది జపాన్, సింగపూర్ వంటి దేశాలు ఇప్పటికే ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటి. భారతదేశాన్ని ఒకే దేశంగా మాత్రమే చూడకూడదు. ఉత్తర భారతదేశంలో జనాభా పునరుత్పత్తి రేటు ఒకస్థాయిలో ఉంది. దక్షిణ భారతదేశంలో మరోస్థాయిలో ఉంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాలు తమ రీప్లేస్‌మెంట్ రేట్‌ను 2.1 వద్ద కొనసాగించాలి. ఆంధ్రప్రదేశ్

(తరువాయి 9లో..)






# యువతకు ఉద్యోగాల కల్పనే మా ఏకైక ఎజెండా




(8వ పేజీ తరువాయి..)

ప్రస్తుతం 1.5 వద్ద ఉంది. ఇది మరింత తగ్గే అవకాశం ఉంది. చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని ఇప్పుడు మాత్రమే మాట్లాడటం లేదు. 2019 నుంచే దీనిపై మాట్లాడుతున్నారు. భవిష్యత్తులో అత్యంత ముఖ్యమైన అంశంగా మారబోయే విషయంపై దేశం దృష్టిని ఆకర్షిస్తున్నారు. అదే సమయంలో విద్య నాణ్యతను మెరుగుపరచడం, ఉద్యోగాలు కల్పించడం కూడా ముఖ్యమే.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** 2024లో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మీరు నేర్చుకున్న ఒక ముఖ్యమైన పాఠం ఏమిటి?

**నారా లోకేష్:** ఇది మంత్రిగా నా రెండో టర్మ్. నేను నేర్చుకున్నది –అపారమైన సహనంతో వినాలి. అన్నివర్గాల వద్దనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి. ఏ వ్యవస్థా పరిపూర్ణం కాదు. ఒక వ్యవస్థను సరిచేయాలనుకుంటే ఎప్పుడూ కొన్ని అంశాల్లో మెరుగుదలకు అవకాశం ఉంటుంది. ఇదే నేను నేర్చుకున్న ప్రధాన పాఠం.

రాజ్ దీప్ సర్దేశాయ్: మీరు మీ యాప్ ద్వారా పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ స్పందిస్తూ ఉంటారు. మీకు కుటుంబం కూడా ఉంది. ఇంత సమయం ఎలా కేటాయిస్తారు?

**నారా లోకేష్:** ఇది నాకు సులభమైన విషయం కాదు. కానీ నా భార్య నాకు ఎంతో మద్దతు ఇస్తున్నారు. మంత్రిగా ఉన్నప్పటికీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పటికీ ఆమె ఎప్పుడూ నాకు అండగా నిలిచారు. ఆమె మద్దతు వల్లే నేను నా పని చేయగలుగుతున్నాను. మై టీడీపీ యాప్ ద్వారా నా సహచరుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ వస్తుంది.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** మీరు చంద్రబాబు నాయుడి కుమారుడు, ఎన్టీఆర్ మనవడు. ఈ వారసత్వం మీపై ఎప్పుడూ ఒక ఒత్తిడిగా ఉంటుందా? మీరు నిరంతరం మీ సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సి వస్తుందా?

**నారా లోకేష్:** నేను ఎప్పుడూ ఉన్నత పదవులను ఆశించలేదు. ప్రజల హృదయాలను గెలుచుకోవాలనే లక్ష్యంతోనే పనిచేశాను. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి నా ప్రాధాన్యత కాదు. విద్యా వ్యవస్థను వీలైనంత త్వరగా మార్చడమే ఇప్పుడు నా ప్రాధాన్యత. అదే నన్ను ప్రతిరోజూ ముందుకు నడిపిస్తుంది. పరీక్షలు జరుగుతున్నప్పుడు మొత్తం బృందం అప్రమత్తంగా ఉంటుంది. ఎలాంటి తప్పులు జరగకుండా పర్యవేక్షిస్తాం. ఎందుకంటే అది పిల్లల భవిష్యత్తు. అందుకే నేను ప్రతిరోజూ దానిపైనే దృష్టి పెడతాను.

**రాజ్ దీప్ సర్దేశాయ్:** పొలిటికల్ బిజీ షెడ్యూళ్ల వల్ల సాధారణ జీవితం, క్రీడలు వంటివి మిస్ అవుతారా?

**నారా లోకేష్:** ఇదే నా జీవితం. నేను చేస్తున్న పనిని ఆస్వాదిస్తున్నాను. నేను ఏదీ మార్చుకోవాలని అనుకోవడం లేదు. నేను ఎప్పుడూ "ఏబీసీ–ఆల్వేస్ బీ క్లోజింగ్" అని నమ్ముతాను. ఎప్పుడూ ఒక అవకాశాన్ని ముగింపునకు తీసుకెళ్లాలి.నేను క్రికెట్ మ్యాచ్‌కు వెళ్తాను. అక్కడ కూడా ఆంధ్రప్రదేశ్ కోసం పెట్టుబడి ఒప్పందాన్ని ముగిస్తాను. ఒక టీ20 మ్యాచ్‌లో నేను ఎంతమంది పారిశ్రామికవేత్తలను, వ్యాపారవేత్తలను కలిశానో మీరు ఆశ్చర్యపోతారు. వారిలో చాలామంది తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టారు. అందుకే ఏబీసీ –ఆల్వేస్ బీ క్లోజింగ్.







చైతన్యరథం



## కిటెక్స్ ఫ్యాక్టరీ సందర్శించిన మంత్రి లోకేష్

కొచ్చి (చైతన్య రథం): కేరళ రాష్ట్ర పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ మంగళవారం కొచ్చిలో కిటెక్స్ గార్మెంట్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సబు ఎం. జాకబ్‌ను కలిశారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్, దుస్తుల రంగం, తయారీ అవకాశాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధిపై చర్చించారు. ఏపీలో అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించి, రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామ్యమవ్వాల్సిందిగా కిటెక్స్ సంస్థను మంత్రి ఆహ్వానించారు. జాకబ్ ఆహ్వానం మేరకు కొచ్చిలోని కిటెక్స్ ఫ్యాక్టరీని మంత్రి నారా లోకేష్ సందర్శించారు. భారతదేశంలోని ప్రముఖ దుస్తుల తయారీ సంస్థల్లో ఒకటైన కిటెక్స్ ఇంటిగ్రేటెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆపరేషన్స్‌ను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. తయారీ ప్రక్రియ, సంస్థ కార్యకలాపాలను ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.









# ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలు

### మంత్రి లోకేష్‌కు ఆహ్వానం పలికిన ఆలయ అధికారులు



ఉండవల్లి (చైతన్య రథం): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైవున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అక్టోబర్ 11 నుంచి 20వరకు జరగనున్న దసరా మహోత్సవాలకు రావాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌ను కలిసిన ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి లోకేష్‌కు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. మంత్రి లోకేష్‌ను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించిన వారిలో దుర్గగుడి ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్, బోర్డు సభ్యులు ఉన్నారు.



# బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం

- సునీల్ యాదవ్ వాంగ్మూలంపై జగన్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదు?
- నాడు లోటస్ పాండ్‌లో బటన్ నొక్కితేనే.. పులివెందులలో ప్రాణాలు గాల్లో కలిశాయి
- నిందితుల వాంగ్మూలాలపై పాటిస్తున్న మౌనం ముమ్మాటికీ నేరాన్ని అంగీకరించడమే
- ఆయన అవినీతి, నేర మనస్తత్వం ముందు అంతర్జాతీయ మాఫియా డాన్లు దిగదుడుపే
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



మంగళగిరి(చైతన్యరథం): బాబాయ్ హత్యతో అబ్బాయి మాత్రమే లాభం పొందాడని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి అవినీతి,నేరపూరిత మనస్తత్వం ముందు అంతర్జాతీయ మాఫి యా డాన్లు సైతం దిగదుడుపేనని, తాను చేసిన ఘోర నేరాలు, హత్యలను ఇతరులపైకి నెట్టేసి తప్పించుకోవడంలో జగన్ నేర సామ్రాజ్యానికే సరికొత్త పాఠాలు నేర్పుతున్నారని మండిపడ్డారు. కేవలం ఆర్థిక ఉగ్రవాదిగానే కాకుండా నేరాల సూత్రధారిగా అవతరించిన జగన్, తాత రాజారెడ్డి వారసత్వాన్ని అందిపుచ్చు కుని రాష్ట్రంలో తన అనుచరులకు 'రప్పా రప్పా' హింసా సంస్కృ తిని నూరిపోస్తున్నారని మండిపడ్డారు. సొంత బాబాయ్ వివేకా హత్య కేసులో ప్రధాన నిందితుడు సునీల్ యాదవ్ స్వయంగా వాస్తవాలు వెల్లడిస్తుంటే జగన్‌రెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమ లబ్ధిపొందింది జగన్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యులు, అవినాష్‌రెడ్డి మాత్రమేనని సునీల్ యాదవ్ స్పష్టంగా చెప్పిన నేపథ్యంలో ప్రజలకు జగన్ సమాధా నం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. తమను విచారిస్తే న్యాయం జరగదని, అంతిమ లబ్ధిదారులైన జగన్, అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారిస్తేనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని సునీల్ యాదవ్ కోర్టు సాక్షిగా చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. జగన్, అవినాష్‌రెడ్డిల నుంచే తనకు ప్రాణహాని ఉందని, జైలు నుంచి బయటకు వచ్చాక తనపై ఇప్పటికే మూడుసార్లు హత్యా యత్నం జరిగిందని కూడా సునీల్‌యాదవ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నా తాడేపల్లి ప్యాలెస్ ఎందుకు నిశ్శబ్దంగా ఉందని ప్రశ్నించారు.

## కీలక సాక్షుల మరణాల వెనుక నిజాలేమిటి?

వివేకా హత్య కేసుతో సంబంధమున్న కీలక సాక్షులు వరుసగా అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోతుండటం వెనుక ఉన్న అసలు నిజాలేమిటని ప్రశ్నించారు. హత్య సమాచారం ముందుగా తెలిసిన కసనూరు శ్రీనివాస్‌రెడ్డి, మృతదేహానికి కుట్లు వేసిన ఆసుపత్రి యజమాని ఈసీ గంగిరెడ్డి, హత్యను తనపై వేసుకుంటే శివశంకర్‌రెడ్డి రూ.10 కోట్లు ఇస్తానన్నట్లు వాంగ్మూలం ఇచ్చిన కువైట్ గంగాధర్‌రెడ్డి, హైదరాబాద్ నుంచి పులివెందులకు జగన్ దంపతులను తీసుకొచ్చిన డ్రైవర్ నారాయణ, రక్తపు మరకలు తుడిచి కుట్లు వేసిన పరిస్థితులపై సాక్ష్యమిచ్చిన వైఎస్ అభిషేక్ రెడ్డి, నిందితులు గోడ దూకి పారిపోయిన తీరును వివరించిన వాచ్‌మెన్ రంగయ్య.. ఇలా కీలక వ్యక్తులంతా అనుమానాస్పదం గా మరణించడం జగన్ మార్క్ నేర రాజకీయాలకు పరాకాష్ట అని ధ్వజమెత్తారు.

## సుపారీ ఇచ్చే స్థోమత జగన్‌రెడ్డికే ఉంది

వివేకా హత్య కోసం చేతులు మారిన రూ.40 కోట్ల భారీ సుపారీ ఇచ్చే ఆర్థిక స్తోమత ఎర్ర గంగిరెడ్డికో, శివశంకర్‌రెడ్డికో లేదని, హత్య ద్వారా రాజకీయంగా లబ్ధిపొందిన జగన్ కుటుంబా నికి మాత్రమే ఆ స్థోమత ఉందని స్పష్టం చేశారు. సుపారీలో అడ్వాన్స్‌గా ఇచ్చిన కోటి రూపాయల్లో సునీల్ యాదవ్ లాకర్‌లోని రూ.40 లక్షలను ఈడీ అటాచ్ చేసిందని, ఈ నగదు మొత్తం తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లోనే చేతులు మారిందని ఆధారాలు ఉన్నాయన్నారు. హత్య జరిగిన రోజు వేకువజామున నాలుగున్నర గంటల ప్రాంతంలోనే జగన్‌రెడ్డి తన వద్దకు వచ్చి 'వివేకానం దరెడ్డి నో మోర్' అని చెప్పినట్లు నాటి ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారని గుర్తుచేశారు. వేకువ జామునే బాబాయ్ చనిపోయిన విషయం తెలిసినా సాయంత్రం 5 గంటల వరకు పులివెందుల వెళ్లకుండా హైదరాబాద్‌లోనే ఎందుకు ఉండిపోయారో జగన్ సమాధానం చెప్పాలని ప్రశ్నించా రు. ఘటనా స్థలంలో నాలుగు లీటర్ల రక్తాన్ని తుడిచేసి గుండె పోటు అంటూ సాక్షి పత్రిక ద్వారా తప్పుడు కథనాలు ప్రసారం చేసి సాక్ష్యాలను తారుమారు చేసేందుకే ఆ సమయాన్ని వాడుకు న్నారని ఆరోపించారు.

## విచారణను తొక్కిపెట్టే ప్రయత్నం చేశారు

గతంలో అధికారం లేనప్పుడు సీబీఐ దర్యాప్తు కోరిన జగ న్‌రెడ్డి..ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యాక కర్నూలు ఆసుపత్రి వద్ద సీబీఐ అధికారులపైనే దాడులు చేయించి విచారణను తొక్కిపెట్టే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. దస్తగిరి నిజాలు, సునీల్ యాదవ్ వాస్తవాలు, దర్యాప్తు సంస్థల నివేదికలు, గూగుల్ టేక్ అవుట్ సాంకేతిక ఆధారాలు, ఈడీ అటాచ్‌మెంట్లు అన్నీ తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ ఉచ్చు బిగిస్తున్నాయని తెలిపారు. వారం వారం ప్రెస్‌మీట్లు పెట్టి గంటల తరబడి ఉపన్యాసాలు దంచే జగన్‌రెడ్డి, సొంత బాబాయ్ హత్యపై నిందితులు నేరుగా తనపైనే వేలెత్తి చూపుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. నిందితుల వాంగ్మూలాలపై జగన్ పాటిస్తున్న నేరపూరిత మౌనం ముమ్మాటికీ హత్యను, ఆ కుట్రను అంగీకరించడమేనని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అంతఃపుర నెత్తుటి రహస్యా న్ని స్వయంగా ప్రజల ముందు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థలకు సర్వసన్నద్ధం కావాలి



- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం
- శ్రీకాకుళం పార్లమెంటరీ కమిటీ సమావేశం

శ్రీకాకుళం(చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూర్తిస్థాయి లో సర్వసన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం శ్రీకాకుళం పార్లమెంటరీ కమిటీ సమావేశం నిర్వ హించారు. జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేసేలా ముంద స్తు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని మరింత పెంచుకోవాలని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకు స్థాపన కార్యక్రమాల్లో శాసనసభ్యులు తప్పనిసరిగా పాల్గొని వాటిని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి నాయకులు, ప్రజాప్రతి నిధులు బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సభ్యులు గొండు శంకర్, బగ్గ రమణమూర్తి, బెందాళం అశోక్, గౌతు శిరీష, గోవింద రావుతో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏషియన్ గేమ్స్‌లో ఆర్చరీ జట్టుకు స్వర్ణం

## మంత్రి మండిపల్లి, శాప్‌చైర్మన్ అభినందన

అమరావతి(చైతన్యరథం): ఏషియన్ గేమ్స్ 2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణ పతకం సాధించడంపై క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో చైనాను 238-234తో ఓడిం చి స్వర్ణం సాధించిన వెన్నం జ్యోతి సురేఖ, చికితా తణిపర్తి, పృథికా ప్రదీప్ లను అభినం దించారు. ఈ విజయం భారత క్రీడాకారుల ప్రతిభకు, ఆర్చరీలో దేశం సాధిస్తున్న ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన జ్యోతి సురేఖ ఏషియన్ గేమ్స్‌లో నాలుగో స్వర్ణ పతకం సాధించడం విశేషమని, ఆమెతో పాటు మొత్తం భారత జట్టుకు అభినంద నలు తెలిపారు. దేశానికి మరిన్ని పతకా లు సాధించి భారత కీర్తిని ప్రపంచ వేదికపై చాటాలని ఆకాంక్షించారు.

## శాప్‌చైర్మన్ అభినందన

ఏషియన్ గేమ్స్‌లో ఆర్చరీ కాంపౌండ్ విభాగంలో స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్న భారత పురుషుల, మహిళా జట్లను శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు అభినందించారు. ప్రత్యే



కంగా జట్టు సభ్యులైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి సురేఖ, గణేష్ మణి రత్నంలను ప్రశంసించారు. భారత ఆర్చరీ మహిళా జట్టుఫైనల్స్‌లో చైనాను ఓడించి స్వర్ణ పతకం సాధించింది. ఈ మహిళల జట్టులో చికితా తనపర్తి, ప్రతికా ప్రదీప్‌తోపాటు ఏపీకి చెందిన వెన్నం జ్యోతి సురేఖ ఉన్నారు. అలాగే ఏషియన్ గేమ్స్‌లో జ్యోతి సురేఖకు ఇది నాలుగో స్వర్ణ పతకం కావడం విశేషం. అదేవిధంగా భారత పురుషుల జట్టు కూడా ఫైనల్‌లో చైనాను ఓడించి స్వర్ణ పతకాన్ని సాధించింది.

ఈ జట్టులో సాహిల్ జాదవ్, కుశాల్ దలాల్‌తో పాటు ఏపీలోని నాయుడుపేటకు సంబంధించిన గణేష్ మణిరత్నం కూడా ఉన్నారు. దేశానికే కాకుండా ఆంధ్ర ప్రదేశ్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చిన వెన్నం జ్యోతి సురేఖ, గణేష్ మణిరత్నంతోపాటు మొత్తం జట్టు సభ్యులను రవినాయుడు అభినందించారు.



చైతన్యరథం

# కూటమి పాలనలో ప్రతిరోజూ పండుగే

- గొడ్డలి పార్టీ ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి ఆగదు
- మచిలీపట్నాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తా
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- రూ.6 కోట్లతో 23 పనులకు శంకుస్థాపనలు



మచిలీపట్నం(చైతన్యరథం): నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి చూపించే వరకు వెనకడుగు వేసేది లేదని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 23 ప్రాంతాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. సుమారు రూ.6 కోట్ల విలువైన 23 పనులు ప్రారం భించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిరోజూ కూడా పండుగే..బంగారు బందరుని సాకారం చేయ డమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ఈ మధ్యనే సుమారు రూ.52 కోట్ల హామ్ నిధులతో మున్సిపా లిటీ పరిధిలో డ్రైనేజీ నిర్మాణ పనులు, సాగునీటి కాలువలు, పార్కులు, శ్మశాన వాటికల అభివృద్ధి పనులు చేపట్టాం. ఇప్పుడు ఏకంగా 23 రకాల పనులకు ఒకేరోజు శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. బందరు కోటలో రూ.28 లక్షల వ్యయంతో పార్కులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బందరు కోట రైల్వేగేట్ నుంచి రామాలయం వరకు 1.34 కి.మీల మేర రూ.40 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన స్ట్రీట్ లైటింగ్ పనులకు, బందరు కోట రైల్వే గేట్ 22వ డివిజన్ పరిధిలో రూ.30 లక్షల వ్యయంతో బాంబే కెనాల్ అభివృ ద్ధి పనులకు, రూ.28.60 లక్షల వ్యయంతో ఈవిఎస్ఆర్ ట్రావెలర్స్ బంగ్లా కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 19వ డివిజన్ బందరు కోట రైల్వేగేట్ వద్ద పైలాన్ పార్కులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.28 లక్షలు, రూ.60 లక్షల జనరల్ ఫండ్స్‌తో చేపట్టిన గ్రీనరీ, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. 23వ డివిజన్ పెద్ద ఉలింగిపాలెం లోని ఈద్గా వద్ద రూ.40 లక్షల వ్యయంతో 355 మీటర్ల పొడవు, 1.50 మీటర్ల వెడల్పుతో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, హిందూ శ్మశానవాటిక చుట్టూ రూ.40 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 26వ డివిజన్ జవ్వారుపేట హజ్రత్ సయ్యద్‌షా దర్గా ఖబరిస్తాన్ వద్ద రూ.11.62 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

27వ డివిజన్ చింత చెట్టు సెంటర్ నుంచి కొత్తమసీదు వరకు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజ్ పనులకు శంకు స్థాపన చేశారు. 33వ డివిజన్‌లోని మసీదు ఈ మీరన్ బరియల్ గ్రౌండ్ చుట్టూ రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 33వ డివిజన్ చింతచెట్టు సెంటర్ రైతుబజార్ వద్ద రూ.15 లక్షల వ్యయంతో చిన్న పిల్లల క్రీడా ప్రాంగణం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 36వ డివిజన్ మూడు స్తంభాల సెంటర్ నుంచి డంపింగ్ యార్డు వరకు రూ.19.90 లక్షల వ్యయంతో 26 స్తంభాలతో వీధి దీపాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. 41వ డివిజన్ పరిధిలోని కాబరిస్తాన్ చుట్టూ రూ.40 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశా రు. మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ పశువైద్యశాల ప్రాంగణంలో వీధి కుక్కల కోసం రూ.37.84 లక్షల వ్యయంతో కెన్నెల్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 4వ డివిజన్ పరిధిలోని స్విమ్మిం గ్ పూల్ వద్ద వాకింగ్ ట్రాక్, పార్కు ఏర్పాటుకు రూ.13.15 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించారు. 5వ డివిజన్ పరిధి లోని సర్కార్ తోట రిజర్వాయర్ వద్ద రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన వాకింగ్ ట్రాక్, పార్కు పనులకు శంకుస్థాపన చేశారు. 6వ డివిజన్ పరిధిలోని కొబ్బరితోట పార్కు చుట్టూ రూ.15 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశా రు. 8వ డివిజన్ పరిధిలోని విశ్వబ్రాహ్మణ కాలనీ పార్కు చుట్టూ రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ప్రజలకు మెరుగైన సదుపాయా లు కల్పించడం కోసమే పట్టణంలో విరివిగా వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బందరు అభివృద్ధి గురించి కబుర్లు చెప్పడం కాదు.. ఎవరు ఏం చేశారో చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. బందరు పోర్టు పూర్తి చేయకుంటే ముక్కు నేలకు రాస్తానన్న పేర్ని నాని ఐదేళ్ల అధికారంలో ఉండి ఏం ఉద్ధరించారు. పోర్టు, హార్బర్ లాంటి అన్ని ప్రాజెక్టులు ప్రారంభించింది మేమే..పూర్తి చేయబోయేది కూడా మేమే. గోవా షిప్పింగ్ కంపెనీ రూ.8000కోట్ల పెట్టుబడితో బందరులో ఏర్పాటు చేస్తున్నాం. 10వేల మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పి స్తాం. మరో 10వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. పేర్నినానికి ఇలాంటివి ఏమైనా చేతనవుతాయా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, బీజేపీ నాయకులు పంతం గజేంద్ర, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పల్లె పండుగతో గ్రామీణ రహదారులకు కొత్త ఊపిరి

- మూడు దశల్లో రూ.59.77 కోటతో 459 పనులు
- రాయచోటిలో మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి(చైతన్యరథం): నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు తది తర మౌలికవసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గణనీయమైన పురోగతి సాధిస్తు న్నట్లు రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 1.0, 2.0 దశల్లో మంజూరైన 388 పనులను పూర్తి చేయగా, ప్రస్తుతం పల్లె పండుగ-3.0లో మరో 71 పనులు మంజూరై పనులు ప్రారంభమయ్యాయని వివరించారు. పల్లె పండుగ-3.0లో భాగంగా బుధవారం రాయచోటి నియోజక వర్గంలో రూ.10.30 కోట్ల అంచనా వ్యయంతో దాదాపు 25 కి.మీ మేర రహదారి పనులకు శంకుస్థాపన చేసినటు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించడం, గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడం ఈ పనుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పల్లె పండుగ 1.0, 2.0, 3.0 దశల్లో రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కలిపి 459 అభివృద్ధి పనులు మంజూరయ్యాయని, వీటికి మొత్తం రూ.59. 775 కోట్ల అంచనా వ్యయం అవుతున్నట్లు తెలిపారు.

## హార్టీకల్చర్ హబ్‌తో దేశంలోనే నెంబర్‌వన్‌గా రాయలసీమ

- అక్టోబరు 2న సీఎం చంద్రబాబు శ్రీకారం
- రైజింగ్ రాయలసీమే లక్ష్యంగా కూటమి పాలన
- సీమలో సాగునీటి ప్రాజెక్టులు, పెద్దఎత్తున పరిశ్రమలు
- ప్రజల నమ్మకాన్ని చంద్రబాబు నిలబెట్టుకుంటున్నారు
- సీమ సహా పులివెందుల వాసులను జగన్ మోసగించారు
- స్థానిక ఎన్నికల్లో పులివెందులలో మాదే విజయం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



పులివెందుల/కడప(చైతన్యరథం): రూ.లక్ష కోట్లతో ఏర్పాటు చేయనున్న హార్టీకల్చర్ హబ్‌తో దేశంలోనే రాయల సీమ ఉద్యాన వన సాగులో నెంబర్‌వన్‌గా నిలవనున్నదని బీసీ సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబరు 2న మదనపల్లె లో సీఎం చంద్రబాబు హార్టీకల్చర్ హబ్ కు శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పులివెందుల వాసులను, రాష్ట్ర ప్రజలను జగన్ నమ్మించి మోసం చేస్తే... కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమా లను పరుగులు పెట్టిస్తోందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీలో కూటమి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. రూ.లక్ష కోట్లతో రాయల సీమలో హార్టీకల్చర్ హబ్ ఏర్పాటును హర్షిస్తూ బుధవారం పులివెందులలో మంత్రి సవిత నేతృత్వంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి నాలుగు కిలోమీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపి కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం విలేకరుల సమావేశంలో పులివెందుల నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి, ఇతర కూటమి నాయకులతో కలిసి మాట్లా డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రాయలసీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఒకవైపు సాగునీటి ప్రాజెక్టుల పనులు కొనసాగి స్తూనే... మరో వైపు పెద్దఎత్తున పరి శ్రమలను నెలకొల్పుతున్నారని పేర్కొ న్నారు. దీనిలో భాగంగా రూ.లక్ష కోట్లతో రాయసీమలో హార్టీకల్చర్ హబ్ ను ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ హార్టీకల్చర్ హబ్‌తో రాయలసీమతో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లా లు కూడా లబ్ధి పొందుతుందన్నారు. హార్టీకల్చర్ హబ్‌తో దేశంలోనే ఉద్యాన వన సాగులో రాయలసీమ నెంబర్‌వన్ గా నిలవనుందని వివరించారు. రైజింగ్ రాయలసీమే లక్ష్యంగా సాగునీటి ప్రాజె క్టుల నిర్మాణంతోపాటు పరిశ్రమలను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి మాట్లాడుతూ కడపతోపాటు పులి వెందులకు సాగు, తాగునీరిచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనని తెలిపా రు.పులివెందుల ప్రజలకు జగన్ కుటుం బం ద్రోహం చేసిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపిస్తే... పులివెందులలో అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు.

## జరుగుమల్లి ఘటనపై
# మంత్రి సవిత ఆగ్రహం

- నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలి
- హాస్టల్ కుక్‌పై చర్యలు తీసుకోవాలి
- వార్డెన్‌ను సస్పెన్షన్ చేయాలని ఆదేశం



అమరావతి(చైతన్యరథం): ఒంగోలు జిల్లా జరుగుమల్లి బీసీ హాస్టల్ విద్యార్థినుల వేధింపుల ఘటనపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇద్దరు విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని, ఇందుకు కారణమైన హాస్టల్ కుక్‌ను విధుల్లో నుంచి తొలగించడమే కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. విద్యార్థినులను, మహిళలను వేధించినా, లైగింక దాడులు చేసినా క్షమించేది లేదని, అదే నిందితులకు ఆఖరి రోజు అని హెచ్చరించారు. ఒంగోలు జిల్లా జరుగుమల్లి బీసీ హాస్టల్‌లో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులను ఒంగోలు నివాసముంటున్న రిటైర్డ్ ఉద్యోగి బొడ్డు వెంకట్రావు ఇంటికి కుక్ శారద మంగళవారం పంపింది. ఇంటికి వచ్చిన విద్యార్థినులతో రిటైర్డ్‌ఉద్యోగి బొడ్డు వెంకట్రావు అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాధితులు తమ కుటుంబసభ్యులకు ఫోన్‌లో సమాచారమందించారు. ఘటనపై ఒంగోలు జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత ఫోన్‌లో మాట్లాడారు. విద్యార్థినులపై అసభ్యకర వేధింపులు క్షమించరాని నేరమన్నారు. తక్షణ మే నిందితుడు బొడ్డు వెంకట్రావును అరెస్టు చేయాలని ఆదేశించారు. వెంకట్రావు ఇంటికి ఇద్దరు బాలికలను పంపిన కుక్ శారదను విధుల నుంచి తొలగించడమే కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత ఆదేశించారు. ఘటనపై తక్షణమే నివేదిక అందించాలని, రాత్రి సమయాల్లో హాస్టళ్లలో వార్డెన్‌లు తప్పని సరిగా ఉండాల్సిందేనని, విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకో వాలని బీసీ సంక్షేమ శాఖాధికారులకు స్పష్టం చేశారు. హాస్టళ్లను డీబీసీడబ్ల్యూవో, ఏబీసీడబ్ల్యూవోలు రాత్రి సమయాల్లో కూడా తనిఖీ చేయాల్సిందేనన్నారు. జరుగుమల్లి బీసీ హాస్టల్ వంటి ఘటనలు పునరావృతమైతే క్షమించే లేదని హెచ్చరించారు. విద్యార్థినులను వేధించినా, లైగింక దాడులు చేసినా నిందితులకు అదే ఆఖరి రోజు అని హెచ్చరించారు.

# ఘన చరిత్ర ఒంగోలుకే సొంతం

## పోరాటవీరులు, కళాకారులకు పుట్టినిల్లు

## విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఒంగోలు(చైతన్యరథం): ఒంగోలుకు ఎంతో ఘన చరిత్ర ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పట్టణ అభివృద్ధిలో ఎందరో మహానుభావుల భాగస్వామ్యం ఉందని తెలిపారు. ఒంగోలు మున్సిపాలిటీగా ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం నిర్వహించిన ఒంగోలు ఉత్సవ్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ తెలుగురాష్ట్రాల్లో ఘనచరిత్ర కలిగిన ప్రాంతంగా ఒంగోలుకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఒంగోలు నుంచి ఎందరో మహానుభావులు దేశసేవ చేశారని చెప్పారు. పోరాటవీరులు, కవులు, చరిత్రకారులు, రాజకీయ నాయకులకు ఈప్రాంతం పుట్టినిల్లుగా నిలిచిందన్నారు. మద్రాసు ఏజెన్సీగా నెల్లూరుజిల్లాలో ఉన్నప్పటి నుంచే ఒంగోలు తన ప్రత్యేకతను చాటుకుంటోందని పేర్కొన్నారు. ఎంతో ఘన చరిత్ర, పూర్వ వైభవం ఒంగోలు పట్టణ సొంతమని తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్త నిర్వహణలో ఒంగోలుపట్టణం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం అందరూ గర్వించదగ్గ విషయమన్నారు. ఒకప్పుడు ఉమ్మడి నెల్లూరుజిల్లాలో భాగమైన ఒంగోలు అభివృద్ధికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర మంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు ఆంధ్రప్రదేశ్‌కు 12 లక్షల టిడ్కో ఇళ్లను కేటాయించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి నగరం అభివృద్ధిలోనూ ఆయన పాత్ర ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే జనార్దన్‌తోపాటు పలువురు ప్రముఖులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# రబీ పంటలకు ధర పెంపు రైతులకు భరోసా

**- కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతించిన వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**




అమరావతి(చైతన్యరథం): మార్కెటింగ్ సీజన్ 2027-28కి సంబంధించి రబీ పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో అన్ని నిర్దేశిత రబీ పంటల ఎంఎస్‌పీ పెంపునకు ఆమోదం తెలపడం రైతులకు మరింత ధర భరోసా కల్పించే నిర్ణయమని పేర్కొన్నారు. గోధుమకు క్వింటాల్‌కు రూ.2,610, బార్లీకి రూ.2,286, శనగకు రూ.5,958, మసూర్ పప్పుకు రూ.7,390, రేప్‌సీడ్, మస్టర్డ్/ఆవాలకు రూ.6,613, కుసుమకు రూ.7,215 కనీస మద్దతు ధరగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. గత సీజన్‌తో పోలిస్తే కుసుమకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్, మస్టర్డ్‌కు రూ.413, మసూర్ పప్పుకు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున ఎంఎస్‌పీ పెంచినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలకు అధిక మద్దతు ధర కల్పిం చడం ద్వారా రైతులను పంటల వైవిధ్యీకరణ వైపు ప్రోత్సహిం చేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి పంటకు పెట్టుబడికి తగిన ప్రతిఫలం, గిట్టుబాటు ధర అందాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, మార్కెట్లో ధరల ఒడిదుడుకుల నుంచి రైతులను రక్షించడం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం అవసరమన్నారు. రాష్ట్రంలోనూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్లు సకాలంలో అందుబాటులో ఉంచడంతో పాటు, అవసర మైన సందర్భాల్లో మార్కెట్ జోక్యం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అన్నదాతకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని వివరించారు.

# ఏపీలో పెట్టుబడులకు ముంబైలో రోడ్‌షో

- విశాఖ సీఐఐ సదస్సుకు ఆరంభ వేదిక
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్




అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను పారిశ్రామిక వేత్తలకు వివరించేందుకు, నూతన భాగస్వామ్యాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభు త్వం, భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సంయుక్తంగా ముంబైలో బుధవారం భారీ 'ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ రోడ్‌షో' నిర్వహించాయి. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ రోడ్‌షోలో ప్రముఖ పారిశ్రామిక సంఘాలు, వాణిజ్య సంస్థలు, విదేశీ వాణిజ్య ప్రతినిధులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు కావలసిన భూమి, సహజ వనరులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ పెట్టుబడులను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. ఈ రోడ్‌షోలో ప్రధానంగా బీఎఫ్ఎస్ఐ, ఫిన్‌టెక్, జౌళి-వస్త్ర రంగం, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, కెమికల్స్, పెట్రోకెమికల్స్, పోర్టులు, షిప్పింగ్ లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎఫ్ఎమ్‌సీజీ, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగాలలో ఉన్న విస్తృత అవ కాశాలను ప్రత్యేకంగా వివరించారు. ఇక ప్రభుత్వం 3ఎస్ కాన్సెప్ట్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సర్వీస్, స్టెబులిటీ) విధానంతో పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిం చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర వ్యూహంలో భాగంగా ఈ రోడ్‌షో నిర్వహించినట్టు మంత్రి తెలిపారు. ఈ రోడ్ షో నవంబరు 12, 13 తేదీల్లో విశాఖ పట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఆరంభ వేదికగా నిలిచిందన్నారు. ఈ రోడ్‌షో ద్వారా మహారాష్ట్రకు చెందిన ప్రముఖ కంపెనీలు రాబోయే విశాఖ సదస్సులో పాల్గొని ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలు మరింత విస్తృతమైనట్టు తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

## అధికారులకు మంత్రుల సూచనలు



మదనపల్లె(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అక్టోబరు 2న మదనపల్లె పర్యటన నేపథ్యంలో బీకే పల్లి ప్రాంతంలో జరుగుతున్న పర్యటన ఏర్పాట్లను బుధవారం మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జేసీ శివనారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి, టీడీపీ పార్లమెంటరీ ఇన్‌చార్జి సుగవాసి ప్రసాద్ బాబు, టీడీపీ జోనల్ ఇన్‌చార్జి సత్యకుమార్, పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల ఇన్‌చార్జులు మధుసూదన్, శంకర యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, వివిధ శాఖల అధికారులు తదితరులతో కలిసి హెలి ప్యాడ్, గ్లోబల్ హార్టికల్చర్ హబ్ సభా ప్రాంగణాలను విస్తృతంగా సంద ర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగ ణంలో ప్రధాన వేదిక, గ్యాలరీలు, స్టాల్స్, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు, హెలిప్యాడ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, బ్యారికేడింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసీ, ఇతర అధికారులతో మంత్రులు సమగ్రంగా చర్చించారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు.

# ఒంగోలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట




- కార్పొరేషన్ స్థాయి చారిత్రక పరిణామం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- ఘనంగా 150 ఏళ్ల ప్రస్థానం వేడుకలు

ఒంగోలు(చైతన్యరథం): ఒంగోలు నగర 150 ఏళ్ల ప్రస్థానా న్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఒంగోలు చరిత్ర, అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించారు. 1876 సెప్టెంబరు 30న మున్సిపాలిటీగా ఏర్పడిన ఒంగోలు నేడు కార్పొరేషన్ స్థాయికి ఎదగడం చారిత్రక పరిణామమని పేర్కొన్నారు. ఎందరో పోరాట యోధులు, కవులు, ప్రముఖులకు ఒంగోలు నేల పుట్టినిల్లుగా నిలిచిందని పల్లా అన్నారు. ఒంగోలు గిత్తకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ ప్రాంతానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను భావితరాలకు చాటి చెప్పేలా 150 ఏళ్ల వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చారిత్రక వారసత్వాన్ని కాపాడుకుంటూనే ఆధునిక అభివృద్ధి వైపు ఒంగోలు శరవేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. ఒంగోలు వంటి చారిత్రక నగరాలకు మౌలికవసతులు, వైద్య, విద్య, పారిశ్రామిక రంగాల్లో మరింత ఊతమిచ్చి అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. 150 ఏళ్ల చరిత్రను స్మరించుకోవడం మాత్రమే కాకుండా రాబోయే తరాలకుమరింత అభివృద్ధిచెందిన ఒంగోలును అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఒంగోలు చరిత్ర, సంస్కృతి, ప్రత్యేకతలను ప్రపంచానికి చాటేలా ఈ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.



## తిరుపతి నుంచి సేవా సంకల్ప యాత్ర



- 25 మంది బైక్ రైడర్లతో కార్యక్రమం
- ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితానికి అభినందనలు

తిరుపతి(చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలమేరకు,యువ నాయకుడు నారా లోకేష్ సూచనతో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతిలో సేవా సంకల్ప యాత్రను బుధవారం ఆయన ప్రారంభించారు.అనంతరం యాత్రవివరాలను మీడియాకు వివరించారు. తిరుపతి నుంచి వారణాసి వరకు 25మంది బైక్ రైడర్లతో ఈ యాత్ర కొన సాగుతుంది. శ్రీవారి ఆశీస్సులతో అలిపిరి నుంచి ప్రారంభమైన ఈయాత్ర ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మీదుగాసుమారు ఎనిమిదిరోజులపాటు కొనసాగి అక్టోబర్ 8న వారణాసికి చేరుకుంటుంది. ఆయారాష్ట్రాల్లో బీజేపీ నాయకత్వం యాత్రకు స్వాగతం పలకనున్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా జీవితంలో నిబద్ధతతో పనిచేసే నాయకత్వం నరేంద్ర మోదీ, చంద్రబాబు రూపంలో దేశానికి, రాష్ట్రానికి ఉంది. ప్రజాజీవితం,సమాజ నిర్మాణం, సంఘ నిర్మాణం కోసం నిరంతరం పని చేయాల్సిన అవసరంఉంది. నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశంప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించింది. అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లోనూ అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేస్తున్నాం. ప్రజలకు మరింత మెరుగైన, ప్రజారంజకమైన పాలన అందించడమే మా లక్ష్యం. మోదీ 25ఏళ్ల ప్రజా సేవను గుర్తిస్తూ ఈసేవా సంకల్పయాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉందనిసంతోష: వ్యక్తం చేశారు.

## వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల నిర్వహణపై శిక్షణ



- సీఎం ఆదేశాల మేరకు నెట్‌జీరో అమలు
- పబ్లిక్ ప్రదేశాల్లో టాయిలెట్స్ ఏర్పాటు
- రోడ్డు పక్కన క్లీనింగ్‌కు యంత్రాల వినియోగం
- గ్రామాలలో చెరువుల శుభ్రతపై దృష్టి
- డంప్ యార్డ్ ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దాలి
- స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ సమావేశంలో నిర్ణయం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా 107వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల సమర్థ నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రాయపూడిలోని 3వ బ్లాక్‌లో కార్పోరేషన్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అధ్యక్షతన డైరెక్టర్ల సమావేశం జరిగింది. సమర్థవంతమైన నిర్వహణతో డంప్ యార్డ్‌ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. వాతావరణ కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కాన్పూరు ఐఐటీ, ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ కేపీఎంజీ ఇన్ ఇండియా సహకారంతో స్పెషల్ ఆపరేటింగ్ ప్రాసెసింగ్(ఎస్ఓపీ) విధానంలో రాష్ట్రంలో నెట్‌జీరో అమలు చేయాలని నిర్ణయించారు. మార్కెట్లు, దేవాలయాలు వంటి పబ్లిక్ ప్రదేశాల్లో టాయిలెట్స్ నిర్మించాలని, రోడ్డు పక్కన వేస్ట్ క్లీనింగ్‌కు యంత్రాలను వినియోగించాలని, గ్రామాలలో చెరువుల శుభ్రతపై దృష్టిపెట్టాలని సమావేశం నిర్ణయించింది.

### లెగసీ వేస్ట్ తొలగింపునకు చర్యలు

కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన లెగసీ వేస్ట్‌ని త్వరగా తొలగించే ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. లెగసీ వేస్ట్ త్వరితగతిన క్లియర్ చేయడానికి అవసరమైన చోట్ల జేసీబీలను వినియోగించాలని సూచించారు. నగరాలు, పట్టణాలలో ఫ్రెష్‌గా వచ్చే వేస్ట్‌ని లెగసీ వేస్ట్‌లో కలపకుండా చూడాలని చెప్పారు. ఇన్సూరెన్స్ లేని ఈ-ఆటోలకు ఇన్సూరెన్స్ చేయించాలని తెలిపారు. రోడ్డు పక్కన వేస్ట్ క్లీన్ చేయడానికి కొత్తగా 'స్వచ్ఛ పథం'పేరుతో యంత్రాలను వినియోగించనున్నట్లు తెలిపారు.మొదట ప్రయోగాత్మకంగా జిల్లాకు ఒక యంత్రం ఇచ్చే ఆలోచన ఉన్నట్లు చెప్పారు.ఈ యంత్రాలు రోడ్ల పక్కన కొబ్బరిబోండాలను కూడా క్లీన్ చేస్తాయని వివరించారు. కార్పోరేషన్ తరపున చేపట్టే ప్రతి కార్యక్రమం పూర్తి వివరాలు డైరెక్టర్లకు అందజేయాలని తెలిపారు. గ్రామాలలో చెరువుల శుభ్రతపై దృష్టిపెట్టాలని అధికారులను కోరారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలకు, పంచాయతీలకు ఇవ్వడానికి 267 ఈఆటోలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పి.సంపత్‌కుమార్ వర్చువల్‌గా, కార్పోరేషన్ ఎండీ బండా సునీల్ కుమార్‌రెడ్డి, డైరెక్టర్లు చిన్ని శ్రీనివాసరావు, రవికుమార్, ఆరుద్ర భూలక్ష్మి, లక్ష్మణరావు బొమ్మినేని, ఎం.నాగలక్ష్మి, ఎన్.పర్వీన్ భాను,నాగమణి బోలెం,పరుచూరి భవానీ రవికుమార్, రాము బుచ్చా, రెడ్డివారి మంజునాథ్, సానారెడ్డి కల్పనారెడ్డి, ఉదయభాస్కర్ కూచిపూడి, పట్టాభిరామయ్య సాలాది, ముప్వల వెంకటరమణ, కార్పోరేషన్ సీఈ వేణుగోపాల్, సీఓఓ దశరథ రామిరెడ్డి,ఈడీ ఊర్మిళాదేవి, అర్జునరావు,ఎఫ్ఎం విజయశేఖర్, ఈఈ సుహాసిని, డీఈలు వరప్రసాద్, జయదేవ్, సతీష్, లక్ష్మి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు కూటమి సమన్వయ కమిటీ

- కోర్టు వివాదం లేని చోట నిర్వహణకు చర్యలు
- ఏకాభిప్రాయం తర్వాత పేర్లు ప్రకటిస్తాం
- కాకినాడ నేతలతో సమీక్షలో మంత్రి నారాయణ
- సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపికపై చర్చలు



కాకినాడ(చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకకమిటీని ఏర్పాటుచేసినట్లు మున్సిపల్,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కాకినాడ జిల్లాలో బుధవారం పర్యటించిన ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానికసంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు,అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌తోపాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి అందరి అభిప్రా యాలను తీసుకున్నామని నారాయణ తెలిపారు. కూటమి పార్టీల మధ్య సమ న్వయంతో ఎన్నికలకువెళ్లేలా అవసరమై న చర్యలుతీసుకుంటున్నామని చెప్పారు. పార్టీ అధినేతల ఆదేశాలమేరకే తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీల మధ్య సమన్వయం పెంచుకుని ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించామని చెప్పారు.

### అభ్యర్థుల ఎంపికపై కమిటీ

జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ చైర్మన్, మేయర్ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కూటమి పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరిన చోట అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని తెలిపారు. అభ్యర్థుల ఎంపికపై కమిటీ నిర్ణయం తీసుకున్న అనంతరం పార్టీ అధినేతల ఆదేశాల మేరకే పేర్లను అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సీట్ల సర్దుబాటు విషయంలోనూ కూటమి పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి, స్థానిక సంస్థలకు 16వ ఆర్థిక సంఘం ద్వారా రావాల్సిన నిధులు అందాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. కోర్టు వివాదాలులేని ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముందుకు వెళతామని చెప్పారు. న్యాయపరమైన వివాదాలు లేని ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు సత్కారం



అమరావతి(చైతన్యరథం): కెనడాలో జరిగిన కామన్వెల్త్ 75కిలోల పవర్ లిఫ్టింగ్‌లో రజత పథకం సాధించిన ఏపీ ఎక్సైజ్ కానిస్టేబుల్ చంద్రకళను మంత్రి కొల్లు రవీంద్ర సత్కరించారు. ఒలంపిక్ క్రీడల్లో రాష్ట్రం నుంచి మెడల్స్ సాధించే విధంగా తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు.

ఏపీ నుంచి ఒలంపిక్ మెడల్ సాధించేలా క్రీడాకారులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కానీ జగన్‌రెడ్డి మాత్రం మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వారిని అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి సహా వైసీపీ నేతలు క్రీడాకారుల జీవితాలతో ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌తో క్రీడాకారులు, ఉపాధ్యాయులపై దాడులు చేశారు..జగన్ రెడ్డి అరాచకాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# ప్రకాశం జిల్లాతో అనుబంధం మరువలేను

- ఒంగోలు 150 ఏళ్ల వేడుకలు అభినందనీయం
- ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు




ఒంగోలు(చైతన్యరథం): స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంగా రాష్ట్రం ముందుకెళుతుందని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు తెలిపారు. 100 స్మార్ట్ సిటీల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఒంగోలు అభ్యున్నతిలో భాగస్వాములైన ప్రతి పౌరుడికి హృదయపూర్వక అభినందనలు, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లాతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధం, ఈవేడుకను మరింత ప్రత్యేకంగా నిలుపుతోందని చెప్పుకొచ్చారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు మున్సిపాలిటీ శతాబ్దిన్నర ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు మినీ స్టేడియంలో జరిగిన ఉత్సవాలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కంభంపాటి హరిబాబు, ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా,ప్రజలమధ్యకు రావడం, తనకు మళ్లీ స్వగ్రామానికి వచ్చినంత ఆనందాన్ని కలిగిస్తోందని వెల్లడించారు. ప్రకాశం గడ్డ తన చరిత్ర, సంస్కృతి, దేశానికి అందించిన మహనీయులతో ఎల్లప్పుడూ ప్రత్యేకమైన గుర్తింపును కలిగి ఉందని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో ప్రకాశం జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన ప్రజా ప్రతినిధులందరి ఫొటోలు కూడా పెట్టడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఒంగోలు చరిత్రను కేవలం పురపాలక ప్రస్థానంగా పరిమితం చేయలేమని చెప్పారు. 2000 ఏళ్ల పైబడిన ఘనమైన చారిత్రక వారసత్వం కలిగిన ఈ పుణ్యభూమి, ప్రాచీన రాజవంశాల పాలనా వైభవానికి, నాగరికత వికాసానికి, సంస్కృతి సంప్రదాయాల ఔన్నత్యానికి ప్రతీకగానిలిచిందని ఉద్ఘాటించారు. కాల గమనంలో ఇది ఓ ముఖ్యమైన పరిపాలనా కేంద్రంగా రూపుది ద్దుకుని విద్య, వైద్యం, ప్రజాసేవ రంగాల్లోనూ తనదైన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం, ఆనాడు వెంకయ్యనాయుడు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఆ స్వచ్ఛత, తాగునీటి భద్రత, మురుగునీటి నిర్వహణ, జలవనరుల పరిరక్షణ, గృహ వసతి, వంటి కీలక రంగాలకు విశేష ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు.

### సాంకేతిక పరిపాలనకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం

స్వచ్ఛ భారత్‌మిషన్, అర్బన్, అమృత్ 2.0, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, అర్బన్ 2.0వంటి కార్యక్రమాల ద్వారా, పట్టణ ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపరిచే దిశగా అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు.అదే స్ఫూర్తితో పట్టణ స్థానిక సంస్థల ద్వారా పౌర సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భాగస్వామ్యం, సాంకేతిక ఆధారిత పరిపాలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారనితెలిపారు.స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా, పరిశుభ్రమైన, సురక్షితమైన, సుస్థిరమైన, ప్రజా కేంద్రిత నగరాల నిర్మాణం దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే అభివృద్ధికి అంతిమ లక్ష్యంగా భావించి, పట్టణాల సమగ్ర ప్రగతికి కృషిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఈసందర్భంగా అభినందించారు.

# భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలి

- పెండింగ్‌పై మంత్రి నారాయణ సూచనలు
- దరఖాస్తుదారులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్



అమరావతి(చైతన్యరథం): బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతుల కోసం దాఖలైన పెండింగ్ దరఖాస్తులపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టిసారించారు. వివిధ కారణాలతో అనుమతులు నిలిచిపోయిన దరఖాస్తులపై టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లతతో కలిసి ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులతో మంత్రి నేరుగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి వారి దరఖాస్తులు ఏ కారణంతో నిలిచిపోయాయోస్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనుమతుల జారీలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి,వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెద్దగా ఇబ్బందులు లేని దరఖాస్తులను వెంటనే పరిశీలించి గురువారం లోగా అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. మిగిలిన దరఖాస్తుల్లో ఉన్న సమస్యలను కూడా వేగంగా పరిష్కరించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో అన వసర జాప్యానికి తావులేకుండా అధికారులుచర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# న్యాయవాదులపై లాఠీఛార్జ్ అవాస్తవం

### విజయవాడ పోలీసు కమిషనరేట్ ఖండన

అమరావతి(చైతన్యరథం): విజయవాడ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారంటూ ఒక దినపత్రికలో ప్రచురితమైన వార్తలు పూర్తిగా అవాస్తవమని విజయవాడ నగర పోలీసు కమిషనరేట్ ఖండించింది. కొంత మంది న్యాయవాదులు తమ డిమాండ్స్‌పై నిరసన తెలిపే సమయంలో అదేరూట్‌లో ముఖ్యమంత్రి కాన్వాయ్ పర్యటన ఉంది. ఈ సమయంలో వీఐపీ భద్రత, సాధారణ ప్రజలరాకపోకలకు ఇబ్బంది కలగకుండా వారిని 2 నిమిషాలు ఆగాలని కోరాం. అయినా లాయర్లు బందర్ రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారు. ఈ సమయంలో పోలీసులు వారికి నచ్చజెప్పి అంబేద్కర్ స్మారక ద్వారం వద్దకు పంపగావారు తమ వినతిపత్రం సమర్పించారు.ఆసమయంలో విధులునిర్వహిస్తున్న ఏ పోలీసు అధికారి,సిబ్బందివద్ద ఎలాంటి లాఠీలు లేవు. అలాంటప్పుడు లాఠీఛార్జ్ చేసే ఆస్కారమే లేదు.న్యాయవాదుల పట్ల పోలీసులు ఎలాంటి దురుసు ప్రవర్తన చేయలేదు. లాఠీఛార్జ్ కూడా జరగలేదు. వాస్తవాలను గమనించకుండా పోలీస్ వారి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించేలా,ప్రజల్లో పోలీసులపై అభద్రతాభావం కలిగేలా ఆదినపత్రిక కథనాన్ని ప్రచురించడం శోచనీయమని ఖండించారు.

# రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35

### ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

### ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ(చైతన్యరథం): ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. విజయవాడ ఏఐసీసీ కాలనీ రైతు బజార్‌లో ఉల్లిపాయల పంపిణీని మంత్రి ప్రారంభించారు.ఒక్కో రేషన్ కార్డుదారుడికి రెండుకిలోల చొప్పున ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రజలపై భారం పడకుండా సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధరల స్థిరీకరణకు నిధిని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు. బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లుచేశామని వివరించారు.

# జగన్‌రెడ్డి బంధువుల కంపెనీ నిర్వాకం

- రూ.29 లక్షల బాకీ ఎగ్గొట్టి ఐదేళ్లుగా వేధింపులు
- వైసీపీ నేతలఅండతో అత్తింటి నుంచి వేధింపులు
- టీడీపీ ఏజెంట్‌గా ఉన్నందుకు కానిస్టేబుల్ కక్ష.. పొలానికి వెళ్లే దారి మూసివేసి దౌర్జన్యం
- వైసీపీ వర్గీయుల దాష్టీకం.. భూమి ఆక్రమించి చంపుతామని బెదిరింపులు
- ఇంటిపై టీడీపీ జెండా కట్టినందుకు దాడి.. ఊరు విడిచి వెళ్లామని వెబ్‌ల్యాండ్‌లో చేరని భూమి
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి నారాయణ, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఛైర్మన్ ఎస్.రాజశేఖర్



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై బాధితులు గోడు వెళ్లబోసుకున్నారు. మున్సిపల్ మంత్రి పొంగూ రు నారాయణ, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఛైర్మన్ ఎస్.రాజశేఖర్ అర్జీలు స్వీకరించారు. కర్నూలుకు చెందిన పాలెటిగాండ్ల శంకర్ సమస్య ను వివరిస్తూ ఆదోనికి చెందిన సీతారామ్ కన్‌స్ట్రక్షన్స్ వారికి వేరే వ్యక్తుల వద్ద అప్పు తెచ్చి మరీ ఎల్‌డీఈ ఆయిల్ సరఫరా చేశాను. మొత్తం చెల్లించాల్సిన రూ.39,93,080లో కేవలం రూ. 10,00,000 మాత్రమే చెల్లించారు. మిగిలిన బాకీ మొత్తానికి సంబంధించి ఇచ్చిన బ్యాంకు చెక్కులను మార్చుకునే గడువు ముగిసేవరకు "ఈ రోజు, రేపు, వచ్చే నెల" అంటూ కాలయాపన చేశారు. దాదాపు ఐదేళ్లు గడుస్తున్నా మిగిలిన బకాయిలను చెల్లించలేదు. బయట అప్పులు తెచ్చి వ్యాపారం చేయడం వల్ల అప్పులవాళ్లు ఇంటికి వచ్చి తీవ్ర ఒత్తిడి చేస్తూ అవమానిస్తున్నారు. మాజీ సీఎం జగన్‌కు బంధువులైన సంస్థ ప్రతినిధులు ప్రభాకర్, విశ్వనాథరెడ్డి, ఈశ్వరరెడ్డి బాకీ చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యాను. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

## అత్తింటి వారు ఇంటి నుంచి గెంటేశారు

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కనవరం గ్రామానికి చెందిన బొర్రా వీరలక్ష్మి సమస్యను వివరిస్తూ అత్తగారైన బొర్రా మంగమ్మ, తోడికోడళ్లు బొర్రా వెంకటేశ్వరి, వెంకటలక్ష్మి, బావలు గోవిందు, రాంబాబులు తనపై తీవ్రంగా చేయిచేసు కుని దారుణంగా కొట్టి ఇంటి నుంచి బయటకు గెంటివేశారని తెలిపింది. తనపై వారు చేసిన దాడికి సంబంధించిన దృశ్యాలు, సాక్ష్య ధారాలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేయగా ఆ ఫోన్‌ను వారు బలవంతంగా లాక్కున్నారు.ఈ విషయమై రాజానగరం పోలీస్‌స్టేషన్, డీఎస్పీ ఆఫీస్, జిల్లా ఎస్పీ కార్యాలయా ల్లో ఫిర్యాదు చేసినప్పటికీ తగిన న్యాయం జరగలేదు. స్థానిక వైసీపీ నాయకుల అండదండలతో ప్రత్యర్థులు పోలీసుల నుంచి తనకు ఎలాంటి సహాయం అందకుండా అడ్డుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

## పోలీసు కానిస్టేబుల్ మునికుమార్ వేధింపులు

తిరుపతి జిల్లా వడమాలపేట మండలం సీతారామా పురం గ్రామానికి చెందిన డి.భాస్కరనాయుడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గతంలో టీడీపీ పోలింగ్ బూత్ ఏజెంట్‌గా పనిచేసిన కారణంతో వైసీపీ మద్దతుదారుడైన పోలీసు కానిస్టేబుల్ మునికుమార్ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. తమకు చెందిన వ్యవసాయ పొలాన్ని తమకే విక్ర యించాలని సదరు కానిస్టేబుల్ తీవ్ర ఒత్తిడి తెచ్చాడు. అందుకు అంగీకరించక పోవడంతో నకిలీ అగ్రి మెంట్లు సృష్టించి కోర్టులో అక్రమ కేసులు బనా యించి మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నాడు. కాని స్టేబుల్ మునికుమార్‌పై గతంలోనే ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్లు నమోదై ఉన్నాయి. పోలీస్‌శాఖలో ఉంటూనే గ్రామంలోని పొలాలకు వెళ్లే దారులను ముళ్ల కంపలు వేసి మూసివేయిస్తున్నాడు. దీనివల్ల నిత్యం పొలం పనులకు వెళ్లలేక తీవ్ర అవస్థలు పడుతున్నాం. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## వైసీపీకి చెందిన వారు ఊరినుంచి వెళ్లగొట్టారు

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కేతావత్ నాగేశ్వరరావు నాయక్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 2018-19 నుంచి స్థానిక వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు తనపై తీవ్రంగా దాడులు చేస్తూ చంపుతామని బెదిరించి బలవంతంగా ఊరి నుంచి వెళ్లగొట్టారు. వ్యవసాయ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా, సొంత ఇంటికి తాళాలు వేసి ఊర్లోకి రానివ్వకుండా అడ్డుకున్నారు.దీంతో దిక్కుతోచని స్థితిలో విజయవాడ లోని నిరాశ్రయుల ఆశ్రమంలో తలదాచుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాను.ఈఅన్యాయంపై స్థానిక పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు.పైగా ఎస్సై ముందే ప్రత్యర్థులు తనపై చేతులతో, చెప్పులతో విచక్షణారహితంగా దాడి చేశారని వివరించారు. కేతావత్ బాలు నాయక్, జర్ప ల మోతీలాల్,కేతావత్ శంకర్‌నాయక్,కేతావత్ అంజి, జర్పల మనీష, కేతావత్‌బాయి, కేతావత్ పార్వ తీబాయి తదితరులు నిరంతరం వేధింపులకు పాల్ప డుతూ ప్రాణభయం కల్పిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

## కాంగ్రెస్ నాయకుడి అండతో అధికారుల వేధింపులు

వైఎస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సంజీగాళ్ల రాముడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 394/2, 395/2లలో మొత్తం 1.89ఎకరాల భూమిని 26-06-1975న ప్రభుత్వం తమకు డీకేటీ పట్టాగా మంజూరు చేసింది. సుమారు 35 సంవత్సరాలపాటు ఆ పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నాను. 2013లో రాజకీయ కక్షల కారణంగా కాంగ్రెస్ పార్టీ వారు తెలుగుదేశం జెండా తమ ఇంటిపై కట్టు కున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన రామిరెడ్డి తమ ఇంటిపై దాడి చేయించారు. ఇల్లు దగ్ధం కావడంతో ప్రాణభయంతో భార్యాపిల్లల ను తీసుకుని పక్కనే ఉన్న చాగలమర్రికి వలస వెళ్లాల్సి వచ్చింది. నాటి నుంచి ఇప్పటివరకు తన భూమిని ఆన్‌లైన్ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో నమోదు చేయాలని కోరుతూ తహశీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

## అధికారులతో కలిసి వేధిస్తున్నారు

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామానికి చెందిన తోట రాణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త చిట్టిమోతి శాంతిసాగర్ కేఎల్‌యూ ఉద్యోగి. తమ ముగ్గురు చిన్న పిల్లలు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వృద్ధురాలైన తల్లి తో కలిసి తమ గ్రామంలో డోర్ నెం.7-130/1లో మూడేళ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంట్లో నివాసముంటున్నాం. గత నాలుగు నెలలుగా పక్క ఇంటి యజమానులైన గద్దె పర్వీన్ భాను, సాయి ప్రభ (తల్లీకూతుళ్లు) కాంపౌండ్ వాల్ తమదేనంటూ రాళ్లు, మట్టి పోస్తూ ప్రతిరోజూ గొడవలకు దిగుతున్నారు. రెండు నెలల క్రితం కొందరితో కలిసి దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబడి గోడకు రంగులు వేసి రేకులు వేయడానికి ప్రయత్నించగా పోలీసులకు ఫిర్యాదు చేశాం. స్థానిక వీఆర్వో ఆర్.సుబ్రహ్మణ్యం, అతని భార్య కనకదుర్గ పక్కవారితో కుమ్మక్కై 15 అడుగుల రోడ్డును ఆక్రమించడమే కాకుండా, తమ ఇంటి కాంపౌండ్ గోడపైన రేకులు వేసేందుకు సహకరిస్తూ తమ కారు అద్దాలు పగలగొట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తమకి ఇల్లు విక్రయించిన బిల్డర్ యలమంచిలి వెంకట్రావు (చిన్నబాబు) కూడా వారికే వత్తాసు పలుకుతున్నారు. 26-09-2026న భర్త విధులకు వెళ్లిన సమ యంలో కంకిపాడు మండల తహశీల్దార్, వీఆర్వో, సిబ్బందితో కలిసి ఇంటికి వచ్చి "మీకు అధికారికంగా నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు.. నేనే జడ్జిని.. ఈ ఏరియాలో నన్ను మించిన వాళ్లు లేరు.. వాళ్లు రేకులు వేసుకుంటారు.. మీరు ఏం చేసుకుం టారో చేసుకోండి" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## భూమి ఆక్రమణ యత్నం.. చంపేస్తామని బెదిరింపులు

విశాఖపట్నంకు చెందిన రూపాకుల రవికుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తాతగారు స్వర్గీయ రూపాకుల రామకృష్ణయ్య 1920 నుంచి జాతీయోద్యమంలో పాల్గొని మహాత్మా గాంధీ నేతృత్వంలో ఏపీ హరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తల్లిదండ్రులు రూపాకుల సుబ్రహ్మణ్యం, విశాలాక్షిలు కూడా క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం, హరిజనుల ఆలయ ప్రవేశ ఉద్యమాల్లో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన తామ్రపత్ర గ్రహీతలు. వారి దేశ సేవను గుర్తించి 1989 ఆగస్టు 15న ప్రభుత్వం పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ బర్లపేట పరిధిలోని సర్వే నెం. 42/1, 42/2లలో 12.10 ఎకరాల మెట్ట భూమిని కేటాయించింది. అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అప్పగించిన నాటి నుంచి ఎంతో శ్రమకోర్చి మామిడి, జీడి, టేకు, నీలగిరి తోటలు పెంచి సాగు చేసుకుంటున్నాం. ఈ భూమికి సంబంధించి ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఎన్‌వోసీలు కూడా ఉన్నాయి. గత కొంతకాలంగా పాండ్రంగి గ్రామానికి చెందిన పిన్నింటి వెంకట్రావు, పిన్నింటి బంగారు నాయుడు, ఎగువ పాలవలస గ్రామానికి చెందిన మద్ది శేఖర్ మరికొందరు స్థానిక రౌడీషీటర్లతో కలిసి నకిలీ వన్-బి (1-బీ), అడంగల్, నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు సృష్టించారు. భూమి చుట్టూ ఏర్పాటు చేసుకున్న సిమెంట్ పోల్స్, కంచెను విరగ్గొట్టి లోపలికి చొరబడి దాదాపు 5 వేల నీలగిరి మొక్కలను ధ్వంసం చేశారు. అడ్డువచ్చిన వాచ్‌మెన్ కుటుంబంతో పాటు తమను చంపేస్తామని బెదిరిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్య పరిష్కరించాలని కోరారు.

## పొలం సాగుచేసుకోకుండా అడ్డుకుంటున్నారు

వైఎస్సార్ కడప జిల్లా జమ్ములమడుగుకు చెందిన మెరుగు అరుణ కుమారి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ భర్త పేరున సర్వే నెం.339-38-బీ,4లో దాదాపు 9 సెంట్ల విస్తీర్ణంలో పట్టా కలిగిన భూమి ఉంది. అయితే పొరుగున ఉన్న బాలమ్మ అనే ఆమె తమ పొలంలో పనులు చేసుకోకుండా నిరంతరం అడ్డు పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఆస్తి వివాదంలో దాడి చేసి బెదిరించారు

కృష్ణా జిల్లా మోపిదేవి మండలం కె.కొత్తపాలెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ లేయమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కుటుంబ, ఆస్తి వివాదాలపై గతంలోనే ఉన్నతాధికారులకు అర్జీలు సమర్పించాను. అయితే ఆ అర్జీలపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో ఎదుటి పక్షం మరింత రెచ్చిపోయింది. మాపైనే ఫిర్యాదు చేస్తావా.. కేసు వెంటనే వెనక్కి తీసుకోమంటూ తమ మరిది కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, భార్య సుజాత, కుమారుడు అఖిలేష్‌తో పాటు కొక్కిలిగడ్డ నాంచారయ్య, లీలమ్మ, నల్లోడు, వారి అనుచరులు పథకం ప్రకారం దాడికి తెగబడ్డారు. రోడ్డుపై ఒంటరిగా వెళుతున్న తమను చిన్న వంతెన వద్ద అడ్డగించి నడి రోడ్డుపై పడవేసి బట్టలు లాగేసి, బండరాళ్లతో విచక్షణారహితంగా కొట్టారు. స్థానికులు అడ్డుకోవాలని చూసినా వినకుండా తీవ్రంగా కొట్టడంతో భయంతో పక్కనే ఉన్న బంధువుల ఇళ్లలోకి పారిపోయి తలుపులు వేసుకున్నాం. అయినా తలుపులు పగలగొట్టి మరీ చితకబాదారు. మా వాళ్లు హైదరాబాద్‌లో ఉన్నారు.. పోలీసులే మమ్మల్ని ఏమీ చేయలేరు.. నువ్వేం చేస్తావ్" అంటూ తీవ్ర అసభ్య పదజాలంతో దూషించి చంపుతామని బెదిరించారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

## భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు

వైఎస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన తలారి మల్లమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.479-4లో సుమారు 1.13 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గతంలో తమ తండ్రి గున్నాగాళ్ల మల్లయ్యకి ప్రభు త్వం ల్యాండ్ సీలింగ్ పట్టాగా మంజూరు చేసింది. తండ్రి మరణానంతరం ఆ భూమిలో తామే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. అయితే సీలింగ్ భూమి అనే విషయం తెలిసి కూడా కొందరు వ్యక్తులు మోసపూరితంగా ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రశ్నించినందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ రిజిస్ట్రేషన్ ను తక్షణమే రద్దు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తమ కుటుంబానికి జీవనాధారమైన భూమిని ఇప్పించాలని కోరారు.



# జోన్ - 1

(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

## మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే కిమిడి



గరివిడి (చైతన్యరథం): పల్లెపండగ 3.0 కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా గరివిడి మండలంలో రూ.4.90 కోట్లతో చేపట్టనున్న రహదారుల అభివృద్ధి పనులకు చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు శంకుస్థాపన చేశారు. ఎనుగువలస బీటీ రోడ్డు (రూ.75 లక్షలు), రేగటి అగ్రహారం-ఇప్పలవలస (రూ.1.36 కోట్లు), కుమారాం-విజయరాంపురం (రూ.1.22 కోట్లు), తాటిగూడ-గెడ్డపువలస (రూ.89 లక్షలు), గరివిడి రైల్వేస్టేషన్-షేరిపేట (రూ.68 లక్షలు) రహదారుల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రహదారుల నిర్మాణంతో రైతులు, విద్యార్థులు, ప్రజలకు రవాణా కష్టాలు తీరుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉన్నారు.

## వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల నిర్వహణపై ఒక రోజు శిక్షణ

- ●సీఎం ఆదేశాల మేరకు నెట్ జీరో అమలు
- ●స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ల సమావేశం నిర్ణయం
- ●పాల్గొన్న సంస్థ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం




అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల సమర్థ నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రాయపూడిలోని 3వ బ్లాక్‌లో కార్పోరేషన్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అధ్యక్షతన డైరెక్టర్ల సమావేశం జరిగింది. సమర్థవంతమైన నిర్వహణతో డంప్ యార్డ్ ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని, వాతావరణ కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కాన్పూరు ఐఐటీ, ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ కేపీఎంజీ ఇన్ ఇండియా వారి సహకారంతో స్పెషల్ ఆపరేటింగ్ ప్రాసెసింగ్(ఎస్ఓపీ) విధానంలో రాష్ట్రంలో నెట్ జీరో అమలు చేయాలని, మార్కెట్లు, దేవాలయాలు... వంటి పబ్లిక్ ప్రదేశాల్లో టాయిలెట్స్ నిర్మించాలని, రోడ్డు పక్కన వేస్ట్ క్లీనింగ్‌కు యంత్రాలను వినియోగించాలని, గ్రామాలలో చెరువుల శుభ్రతపై దృష్టి పెట్టాలని సమావేశం నిర్ణయించింది.

కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిపోయిన లెగసీ వేస్ట్‌ని త్వరగా తొలగించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లెగసీ వేస్ట్ త్వరితగతిన క్లియర్ చేయడానికి అవసరమైనచోట్ల జేసీబీలను వినియోగించాలన్నారు. నగరాలు, పట్టణాలలో ఫ్రెష్‌గా వచ్చే వేస్ట్‌ని లెగసీ వేస్ట్‌లో కలపకుండా చూడాలని, కమిషనర్లకు అందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. లెగసీ వేస్ట్ తొలగించే క్రమంలో లోడింగ్ సమయంలో వేస్ట్ కింద పడకుండా చూడాలన్నారు. కార్పోరేషన్ కార్యక్రమాలన్నీ ఎటువంటి లోపాలు లేకుండా పక్కాగా ఉంచాలని చెప్పారు. ఇన్సూరెన్స్ లేని ఈ-ఆటోలకు ఇన్సూరెన్స్ చేయించాలని చెప్పారు. రోడ్డు పక్కన వేస్ట్ క్లీన్ చేయడానికి కొత్తగా 'స్వచ్ఛపథం'పేరుతో యంత్రాలను వినియోగించనున్నట్లు తెలిపారు. మొదట ప్రయోగాత్మకంగా జిల్లాకు ఒక యంత్రం ఇచ్చే ఆలోచన ఉన్నట్లు చెప్పారు. ఈ యంత్రాలు రోడ్ల పక్కన కొబ్బరిబోండాలను కూడా క్లీన్ చేస్తాయన్నారు. కార్పోరేషన్ తరఫున చేపట్టే ప్రతి కార్యక్రమం బయోమైనింగ్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, ఈ-ఆటోలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగు దొడ్లు, జరుగుతున్న పనులు, ఇతర మిషనరీకి సంబంధించిన పూర్తి వివరాలు జిల్లాల వారీగా, మున్సిపాల్టీల వారీగా తయారు చేసి డైరెక్టర్లకు అందజేయాలని అర్బన్, గ్రామీణ విభాగాలకు చెందిన అధికారులకు ఆయన చెప్పారు. కార్పోరేషన్ తరఫున కొనుగోలు చేసే యంత్రాల నాణ్యత విషయంలో, నాణ్యత చెక్ చేయడంలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అలాగే, గ్రామాలలో చెరువుల శుభ్రతపై దృష్టి పెట్టాలని అధికారులను కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 24 మందికి రూ.13.55 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఇందులో ఆనందపురం మండలం నుంచి 11 మందికి రూ. 6.26 లక్షలు, 2, 4, 5, 6, 8, 98 వార్డుల నుంచి 11 మందికి రూ.6.62 లక్షలు, పద్మనాభం మండలం, శ్రీకాకుళం నుంచి ఇద్దరికి రూ. 67 వేలు ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో బాధ పడే పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా గంటా భరోసా ఇచ్చారు.

## 29 మంది లబ్ధిదారులకు రూ.16.49 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- ●చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ సీనియర్ నేత కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్



ఎల్.కోట (చైతన్యరథం): తీవ్ర అనారోగ్యం, అత్యవసర వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. ఎల్.కోటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె టీడీపీ సీనియర్ నాయకులు కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్‌తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని మొత్తం 29 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.16.49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని సరైన వైద్య అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అలాగే, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చొప్పా ఎర్నికా దేవి కుమార్తె అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.5.01 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే లలితకుమారి, రాంప్రసాద్ అందజేశారు. చికిత్స సకాలంలో అంది చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న పేద ప్రజలకు వైద్య సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని వారు స్పష్టం చేశారు. తక్షణమే స్పందించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ మంజూరు చేయించినందుకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి సన్నద్ధం

- ●ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో అరకు పార్లమెంటు పరిధిలోని కూటమి నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు.

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఎన్నికల కార్యాచరణ, అభ్యర్థుల ఎంపిక, పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సన్నద్ధత తదితర అంశాలపై అరకు పార్లమెంటు పరిధిలో కూటమి నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయి నుంచి సమష్టి కార్యాచరణతో ముందుకు సాగాలని నిర్ణయించారు. స్థానిక పరిస్థితులు, పార్టీ బలాబలాలు, అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటు, నాయకులు,కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై చర్చించి, ఎన్నికలకు పటిష్టంగా సన్నద్ధం కావాలని సూచించారు.

### కూటమి ఐక్యతే కీలకం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. పార్టీలు, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయంతో ముందుకు సాగుతూ క్షేత్రస్థాయిలో కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేయాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో పార్టీ నిర్ణయమే తుది నిర్ణయంగా భావించి, సీటు ఆశిస్తున్న ప్రతి ఒక్కరూ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని స్పష్టం చేశారు. ఎవరికి అవకాశం లభించినా మిగిలిన ఆశావహులు, నాయకులు, కార్యకర్తలు ఎలాంటి మనస్పర్ధలకు తావులేకుండా కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. మహిళలు, యువతకు తగిన ప్రాధాన్యం కల్పించేలా ఎన్నికల కార్యాచరణ రూపొందించనున్నారు ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సమావేశంలో చర్చించారు. అరకు పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

### కూటమి శాసన సభ్యులు, కూటమి ముఖ్య నాయకులు

విజయ్ చంద్ర బొనేల (టీడీపీ), ఎమ్మెల్యే మిరియాల శిరీష (టీడీపీ), ఎమ్మెల్యే, జయకృష్ణ (జనసేన) – ఎమ్మెల్యే మోజూరు తేజోవతి (టీడీపీ) – పార్లమెంట్ అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు (బీజేపీ), జిల్లా అధ్యక్షుడు, ఈక బుల్లికొండలు దొర (BJP), జిల్లా అధ్యక్షుడు పడాల భూదేవి (TDP), ACI, సియారి దోన్ను దొర (టీడీపీ, ACI, గిడ్డి ఈశ్వరి (TDP) - ACI, దాడి రత్నాకర్ (TDP) TDP పెరాబతులా రాజశేఖర్ TDP, కుడుపూడి సతిబాబు JSP, కొరికాన రవి కుమార్ JSP, గర్బనా సత్తి బాబుJSP, వి గంగులయ్య JSP, సెగ్గె భావన సాయి జయంతి BJP, పాంగి రాజారావు ఆదాడ మోహన్‌రావు, కుస్తా రాజశేఖర్ రెడ్డి, రంశెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం

- ● పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగజగదీశ్వరరావు



అనకాపల్లి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పల్లె పండుగ 3.0 కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం వాటాగా రూ.5,391 కోట్లు రాష్ట్రం వాటాగా, రూ.5,694 కోట్లతో అభివృద్ధి పనులతో పల్లెలలో పండగ వాతావరణం నెలకొందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుద్దా నాగజగదీశ్వరరావు వ్యాఖ్యానించారు. బుధవారం అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలంలో ఏనుగుతుని గ్రామంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రారంభోత్సవాలు శంకుస్థాపనకు కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఉగ్గిన రమణమూర్తి, వుజ్జి నిరంజన్ కుమార్, జీ.నూకనాయుడు, మల్ల సురేంద్ర, జనసేన నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సూర్యనారాయణ, మండల నాయకులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**●నూతనంగా ఎంపికైన అంగన్వాడీ టీచర్లకు నియామక పత్రాలు అందజేత**

**●2,926 మంది చిన్నారులకు పాఠ్యపుస్తకాలు, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ**

**●482 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు దుస్తుల పంపిణీ...**



పొన్నూరు (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి, చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం, విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. బుధవారం పొన్నూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమం మరియు సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తక్కెళ్లపాడు, శేకూరుపాలెం, దొప్పలపూడి, చింతలపూడి గ్రామాలకు నూతనంగా ఎంపికైన అంగన్వాడీ టీచర్లకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని 2,926 మంది చిన్నారులకు పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారం తీసుకునేందుకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. అలాగే 482 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, పోషణతో పాటు ప్రాథమిక విద్యకు అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం, విద్యా సామగ్రి అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు అభినందనీయమని, వారి సేవలను మరింత సమర్థవంతంగా కొనసాగించేలా ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. నూతనంగా ఎంపికైన అంగన్వాడీ టీచర్లు తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించి, చిన్నారుల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు మెరుగైన విద్య, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ అందించడంలో అంగన్వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

# అందరి సహకారంతోనే అభివృద్ధి.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు (చైతన్యరథం): వివిధ అభివృద్ధి పనులకు భూసేకరణ చేసే సమయంలో స్థానిక ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తూ ముందుకు వెళతామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం ఏలూరు క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎంపీ ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను కలిశారు. కొత్తగా నిర్మిస్తున్న అమరావతి -ఖరగపూర్ ఎక్స్ ప్రెస్ హైవే భూ సేకరణలో తమ భూములు, ఇళ్ళు నష్టపోకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవే అధికారులతో, కేంద్ర మంత్రితో మాట్లాడి న్యాయం చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వారికి హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో ప్రధానంగా బయ్యనగూడెం, సీతంపేట, వీరన్నగూడెం, సరిపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు, ప్రజలు ఉన్నారు.

**నేవీ డిపోపై సీఎంతో చర్చించి నిర్ణయం..**

నేవీ ఆయుధ డిపో ఏర్పాటుతో భూములు కోల్పోతున్న కొయ్యలగూడెం మండలం బోడిగూడెం గ్రామస్థులు బుధవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. భూములు కోల్పోతే తమ జీవనోపాధి దెబ్బతింటుందని వారు ఎంపీ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడుతానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ, భూములు కోల్పోయే రైతులకు, గ్రామస్థులకు న్యాయమైన పరిహారం, హామీల అమలు తర్వాతే, సంబంధిత గ్రామాల ప్రజలందరి అంగీకారంతోనే నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు పై ముందుకు వెళతామని స్పష్టం చేశారు. దీనిపై తాను త్వరలోనే సీఎంతో సమావేశమై చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.

# కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గం సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశానికి ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం, కూటమి సమన్వయం, అభ్యర్థుల ఎంపిక, విజయావకాశాలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తాను చాటేలా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమిలో చిన్నచిన్న విభేదాలు, అభిప్రాయ భేదాలు ఉండటం సహజమేనని, అయితే ఎన్నికల సమయంలో వాటిని పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి తరపున గెలుపొందే అభ్యర్థిని ఎంపిక చేసిన తర్వాత ఆయన విజయమే లక్ష్యంగా కూటమిలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత అభిప్రాయాల కంటే కూటమి ప్రయోజనాలు, ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు అందించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతకుమించిన ఫలితాలు సాధించే దిశగా పనిచేయాలని పార్టీ నాయకత్వం ఆశిస్తోందన్నారు.

# సుబ్బారావుపేట పార్కుకు కొత్త రూపం

**● రూ.10.23 లక్షలతో అభివృద్ధి.. భవాని చారిటబుల్ ట్రస్ట్ నిధులతో రూ.2 లక్షలతో షెడ్ ఏర్పాటు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలోని పార్కులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక 1వ డివిజన్ సుబ్బారావుపేటలో రూ. 10.23 లక్షలతో అభివృద్ధి చేసిన పార్కును, భవాని చారిటబుల్ ట్రస్ట్ నిధులు రూ. 2 లక్షలతో ఏర్పాటు చేసిన షెడ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులో వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలం, ప్లే ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే ఉన్న జిమ్‌ను అభివృద్ధి చేసి, ఫ్లోరింగ్‌ను మెరుగుపరిచినట్లు తెలిపారు. హైమాస్ట్ లైటింగ్, పెయింటింగ్, గ్రిల్స్ తదితర పనులు చేపట్టి పార్కుకు కొత్త రూపాన్ని తీసుకొచ్చామన్నారు. గతంలో చీకటిగా ఉండి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన ఈ పార్కును ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలోని అనేక పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ వార్డులో డ్వాక్రా మహిళా సంఘాలు అధికంగా ఉన్నందున సమావేశాలు నిర్వహించేందుకు షెడ్ అవసరమని స్థానిక మహిళలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వారి విజ్ఞప్తి మేరకు యోగా, డ్వాక్రా సంఘాల సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడేలా భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 2 లక్షల సొంత నిధులతో షెడ్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఐదేళ్ల తర్వాత కాకుండా, సాధ్యమైనంత త్వరగా అమలు చేయడమే తమ లక్ష్యమన్నారు. రెండేళ్లలోనే అనేక ప్రాంతాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. ఇదే డివిజన్‌లోని బత్తిన నగర్‌లో పార్కు అభివృద్ధి, దేవాలయానికి షెడ్ ఏర్పాటు వంటి పనులు చేపట్టామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి పార్కులు, రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులను ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తున్నామని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రజలు అభివృద్ధి చేసిన పార్కులను సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా మహిళలు ప్రతిరోజూ వాకింగ్, యోగా వంటి కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నూజివీడు పట్టణ అభివృద్ధే మా అజెండా... స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**● సొంత నగదుతో సుమారు 200 విద్యుత్ స్తంభాలు నిర్మిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి**



నూజివీడు (చైతన్యరథం): నూజివీడు పట్టణంలో గత 20 సంవత్సరాలుగా కొన్ని వార్డులు, కొన్ని ఏరియాల్లో విద్యుత్ స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్నాయి. ఎన్నోసార్లు టెండర్లు వేసినా కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి. విషయం తెలుసుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తమ సొంత నగదు వెచ్చించి 200 విద్యుత్ స్తంభాలు, కండక్టర్, ఇతర సామగ్రి కొనుగోలు చేసి నేడు పనులు ప్రారంభించారు. యానాదుల కాలనీ, గాంధీనగర్, గొడుగువారి గూడెం. వచ్చే 20 రోజుల్లో పనులు పూర్తి చేసి పట్టణాన్ని కొత్త వెలుగులతో నింపుతామని మంత్రి పత్రికా ముఖంగా తెలిపారు. ఎన్నో ఏళ్లుగా చీకటిలో బిక్కుబిక్కుమంటూ గడిపామని, వీధి లైట్లు లేక పాముల బెడద, కుక్కల బెడద, దొంగల భయంతో నిద్రలేని రాత్రులు గడిపామని, నేడు మంత్రి చొరవతో వీకట్లు పోయి వెలుగులు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత పాలకులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఇదిగో చేస్తాం, అదిగో చేస్తాం అంటూ కాలయాపన చేసి చీకట్లో నెట్టేశారని, దూరదృష్టి, మంచి మనసున్న మంత్రివర్యుల రాకతో పట్టణ రూపురేఖలే మారుతున్నాయని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, సెంట్రల్ లైటింగ్, ఇండోర్ స్టేడియం, త్రాగునీటి సదుపాయాలు. 20 ఏళ్లుగా లేని విద్యుత్ స్తంభాలను సొంత నగదుతో నిర్మిస్తున్న మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని పట్టణ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఐక్యతతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది

**●అవనిగడ్డ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు**



అవనిగడ్డ (చైతన్యరథం): నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న సందర్భంగా అవనిగడ్డ ప్రధాన సెంటర్లో బుధవారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు అధ్యక్షతన నాయకులు విక్కుర్తి రాంబాబు పర్యవేక్షణలో తొలుత ఒకటవ వార్డులోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి కాలినడకన ర్యాలీగా విక్కుర్తి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావులు కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. వారి వెంట కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు చేతపట్టి, కూటమి ఐక్యత వర్ధిల్లాలి అంటూ.... పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రతిమకు విక్కుర్తి, కనపర్తి, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావులు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్‌ల సారధ్యంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకు దూసుకు వెళుతుంది అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో శాశ్వత సమస్యలపై తాను ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అనుభవాన్ని ఉపయోగించుకుంటూ, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను అహర్నిశలు శ్రమిస్తానని చెప్పారు. అనంతరం కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో కూటమి పార్టీలకు చెందిన మూడు పార్టీల కుటుంబ సభ్యులు పాల్గొనాలని సూచించారు.

# పల్లెపండుగ-3.0తో పల్లెల్లో అభివృద్ధి పరుగులు

**●వినుకొండ నియోజకవర్గంలో 15 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**●మద్యం కుంభకోణంపై సమాధానం చెప్పలేకే జగన్ మౌనం.. కోర్టులో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న అంశాలు**



వినుకొండ (చైతన్యరథం): పల్లెపండుగ-3.0 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పల్లెల అభివృద్ధే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా వినుకొండ నియోజకవర్గంలోని కొచ్చర్ల గ్రామంలో ?20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో రహదారులు, కల్వర్టులు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల రాకపోకలతో పాటు రైతుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**వినుకొండలో రూ.15 కోట్లతో రోడ్లకు మహా ప్రణాళిక**

నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారి సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు రూ.10 కోట్లతో సీసీ రోడ్లు, మరో రూ.5 కోట్లతో కనెక్టివిటీ లేని గ్రామాలకు బీటీ రోడ్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని జీవీ ఆంజనేయులు తెలిపారు. పల్లెపండుగ-1, 2 ద్వారా ప్రారంభమైన గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు పల్లెపండుగ-3.0తో మరింత వేగం పుంజుకున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తూ పనులను క్షేత్రస్థాయిలోకి తీసుకువస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పల్లెపండుగలో చేపడుతున్న పనుల ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు.

**మద్యం వ్యవహారంపై జగన్ సమాధానం చెప్పాలి**

మద్యం వ్యవహారానికి సంబంధించిన కోర్టు విచారణలో వెలుగులోకి వస్తున్న అంశాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. సాక్షుల వాంగ్మూలాలు, కోర్టు విచారణలో ప్రస్తావనకు వస్తున్న అంశాలపై సంబంధిత వ్యక్తులు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కోర్టు విచారణలో ఉన్న ఆరోపణలు తుది నేర నిర్ధారణ కాదని, ఎవరి బాధ్యత ఎంత అనేది న్యాయస్థానంలోనే తేలాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దర్యాప్తులో తప్పు చేసినట్లు న్యాయపరంగా నిర్ధారణ అయితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసులపై తప్పుడు కేసులు పెట్టి వారిని ఒత్తిడికి గురిచేసే ప్రయత్నాలు జరిగితే సహించేది లేదని జీవీహెచ్చరించారు.

# వార్డుల్లో చెత్తాచెదారాలు కనిపిస్తే సహించం : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): అన్ని వీధులను అద్దంలా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, చెత్తాచెదారాలు ఎక్కడ కనిపించినా సహించబోనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గంలోని 12,13,14 వార్డుల్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. లాలాపేట, చౌత్ర సెంటర్, మంత్రుల బజార్, సంగడిగుంట, వడ్డెరగూడెం, క్రిస్టియన్ పేట ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వయంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రధాన డ్రెయిన్లలో సిల్ట్ పేరుకుపోయి ఉండటాన్ని చూసి వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులను పిలిపించారు. ఎక్కడా మురుగు నిల్వలు ఉండకూడదని, వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు అవసరమైన చోట విద్యుత్ దీపాలు, స్తంభాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు సైతం సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు.

# సీఎంకు 5వేల మందితో ఘనస్వాగతం పలికిన టీడీపీ నేత బుద్ధా వెంకన్న



విజయవాడ పశ్చిమ (చైతన్యరథం): నియోజకవర్గం వినాయకుని గుడి వద్ద నిర్వహించిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరైన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో సుమారు 5000 మంది ప్రజలు, పార్టీ శ్రేణులతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమానికి చేరుకున్న సమయంలో పశ్చిమ నియోజకవర్గం మొత్తం పసుపుమయం కాగా, భారీగా తరలివచ్చిన ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలతో స్వాగతం పలికారు. బుద్ధా వెంకన్న నాయకత్వంలో భారీ జన సమీకరణతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు భూమిపై హక్కు కల్పించే దిశగా పట్టాల పంపిణీ కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత కలిగిందని, ప్రజలకు సొంత స్థలం, సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుంటున్న నిర్ణయాలకు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల (చైతన్యరథం): బాపట్ల పట్టణ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. పట్టణంలోని 1, 2, 3 వార్డుల పరిధిలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు జమ్ములపాలెం రోడ్డు (హోసన్న మందిరం పక్కన) బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే ఈ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు ఎక్కడా రాజీ పడకుండా, అధికారుల పర్యవేక్షణలో నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ, మాజీ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మాజీ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాలనారాయణ, 1వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ సోముల ప్రసాద్,2వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ అంకాల శ్రీనివాసరావు, 3వ వార్డు ప్రెసిడెంట్ యలవుల వెంకటేశ్వర్లు మరియు తెలుగుదేశం జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల కళ్లలో ఆనందబాష్పాలు.. చంద్రబాబు పాలనకు ప్రజల ఆశీర్వాదాలు

**●పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో లబ్ధిదారులతో గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): దశాబ్దాలుగా తమ సొంత ఇంటి స్థలంపై హక్కుల కోసం ఎదురుచూస్తున్న పేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుభహస్తాల మీదుగా పట్టాలు అందుతున్న ఈ రోజు వారి జీవితాల్లో మరచిపోలేని రోజని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గం పరిధిలోని 6,2 డివిజన్లలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమానికి తరలివెళ్తున్న లబ్ధిదారులను కలిసి వారికి భోజన ప్యాకెట్లు అందజేసి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఇళ్ళ పట్టాల లబ్ధిదారులను గద్దె అనురాధ ఆప్యాయంగా పలుకరిస్తూ వారితో ముచ్చటించి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్బంగా పలువురు మహిళలు ఆనందబాష్పాలతో కళ్ళవెంట నీరు పెట్టుకుని తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ సందర్బంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... పట్టా పత్రం చేతిలోకి వస్తుందన్న ఆనందంతో పేదల కళ్లలో కనిపిస్తున్న సంతోషం, వారి కళ్ల వెంట వస్తున్న ఆనందబాష్పాలు హృదయాన్ని కదిలిస్తున్నాయని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తమ ఇళ్లపై పూర్తి హక్కులు లేకుండా, తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతూ జీవించిన కుటుంబాలకు నేడు శాశ్వత హక్కులు లభిస్తున్నాయని లబ్ధిదారులు తెలిపారన్నారు.

**పేదల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంతో గొప్పది**

"లబ్ధిదారులను కలిసినప్పుడు వారు ఎంతో భావోద్వేగానికి గురవుతున్నారని, 'ఇన్నాళ్ల మా కల నెరవేరింది.. ఇక మా పిల్లలకు ఈ ఆస్తి భద్రంగా ఉంటుంది' అంటూ ఆనందంతో పరవశించి పోతున్నారని, మరికొందరు ఏకంగా  కళ్లలో నీళ్లు పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారు. ఆ దృశ్యాలు చూస్తుంటే పేదల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంత గొప్పదో అర్థమవుతోంది" అని గద్దె అనురాధ అన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని, దశాబ్దాలుగా పరిష్కారం కాని ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల సంక్షేమ నిధి చెక్కు అందజేత

**●కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీ  టీడీపీ: ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఏటి అగ్రహారానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త డి.అంజిరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబానికి పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును అంజిరెడ్డి సతీమణి దిట్టుకుంట తులసమ్మకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యురాలు గళ్ళా మాధవి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని, కార్యకర్తల సంక్షేమం విషయంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఆ దిశగా కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అనంతరం ఎన్డీయే కూటమి నేతల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, కూటమి నాయకులు మరియు కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# యువత భక్తితో పాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవాలి

ఉయ్యూరు (చైతన్యరథం): చింతల తోట ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నవినాయక ఉత్సవాల తుదిఘట్టమైన నిమజ్జనం కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని గణేష్ దేవునికి పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... వినాయకుడు విఘ్నాలు తొలగించే దేవుడు కనుక అదే స్ఫూర్తితో సమాజంలోని కుల, మత,ప్రాంత భేదాలు లేకుండా అందర్నీ ఏకం చేసే బాధ్యత యువత తీసుకోవాలని అన్నారు. శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, అందరూ ప్రశాంతంగా ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. మద్యం,మత్తు పదార్థాలుకు దూరంగా ఉండి, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతకు సహకరించాలని రాజేంద్రప్రసాద్ కోరారు.

## సభ్యుల నమ్మకమే బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి బలం

●రూ.100 కోట్ల డిపాజిట్లు, లక్ష సభ్యత్వమే లక్ష్యంగా

●18-60 ఏళ్ల సభ్యులకు రూ.50 వేల ఇన్సూరెన్స్ రక్షణ: బుచ్చిరామ్



విజయవాడ (చైతన్యరథం): బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని మరింత బలోపేతం చేసి, ప్రతి సభ్యుడికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె. బుచ్చిరామ్ ప్రసాద్ తెలిపారు. గొల్లపూడిలోని బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో సొసైటీ ప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో సొసైటీ ప్రగతి, సభ్యుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, మంత్రి నారా లోకేష్ సమన్వయంతో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని చైర్మన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో బ్రాహ్మణ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సుమారు రూ.140 కోట్ల మేర ప్రయోజనాలను అర్హులకు అందించినట్లు పేర్కొన్నారు. సొసైటీలో ప్రస్తుతం సుమారు 82 వేల మంది సభ్యులు ఉన్నారని, గతంలో రూ.32 కోట్లుగా ఉన్న డిపాజిట్లు ప్రస్తుతం రూ.79.64 కోట్లకు, షేర్ క్యాపిటల్ రూ.45.63 కోట్లకు చేరడం సభ్యుల నమ్మకానికి నిదర్శనమన్నారు. త్వరలో లక్ష మంది సభ్యులు, రూ.100 కోట్ల డిపాజిట్లు సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు.

**రూ.50వేల ఇన్సూరెన్స్ రక్షణ**

సభ్యుల కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకు 18 నుంచి 60 సంవత్సరాల లోపు అర్హత కలిగిన సభ్యులకు రూ.50 వేల ఇన్సూరెన్స్ రక్షణ కల్పిస్తున్నామని చైర్మన్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆరు నెలల్లో సుమారు 40 మంది సభ్యులకు రూ.18.20 లక్షల ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు పరిష్కరించగా, ఇప్పటివరకు సుమారు 227 మంది సభ్యులకు రూ.63.20 లక్షల మేర ఇన్సూరెన్స్ ప్రయోజనం అందినట్లు వివరించారు. పేద బ్రాహ్మణ కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం 'గరుడ దహన సంస్కారాల పథకం'ను ప్రకటించిందని చైర్మన్ తెలిపారు. దహన సంస్కారాల సమయంలో అవసరమైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా ఈ పథకం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే అకాల మరణం చెందిన సభ్యుల కుటుంబాలపై రుణభారం పడకుండా బెనెవలెంట్ ఫండ్ ద్వారా రుణ బకాయిలను పరిష్కరిస్తున్నామని, ఇటీవల 11 మంది సభ్యులకు సంబంధించి సుమారు రూ.5.14 లక్షల రుణ బకాయిలను పరిష్కరించినట్లు తెలిపారు. సొసైటీ సభ్యులకు రావాల్సిన డివిడెండ్‌ను పారదర్శకంగా చెల్లించామని చైర్మన్ తెలిపారు. 2017 నుంచి 2022 వరకు అర్హత కలిగిన సభ్యులకు సంబంధించిన డివిడెండ్ ఇప్పటికే చెల్లించామని, గత సంవత్సరాల్లో 17 నుంచి 22 శాతం వరకు డివిడెండ్ ప్రకటించినట్లు చెప్పారు. మొదటి దశలో సేవింగ్ ఖాతా వివరాలు అందుబాటులో ఉన్న సుమారు 12 వేల మంది సభ్యుల ఖాతాల్లో నేరుగా డివిడెండ్ జమ చేశామని, రూ.500కు పైగా షేర్ క్యాపిటల్ కలిగి ఉండి రుణాలు తీసుకున్న సుమారు 1,500 మంది సభ్యులకు డివిడెండ్ వివరాలను మెసేజ్ ద్వారా తెలియజేశామని తెలిపారు.

## 150 వసంతాల వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది : దర్శి ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ




ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు మినీ స్టేడియంలో ఒంగోలు మునిసిపాలిటీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నిర్వహించిన వేడుకలలో ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ రాజబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావుతో పాటు కలిసి దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... ఒంగోలు మున్సిపాలిటీ 150 వసంతాల వేడుకల్లో పాల్గొనడం గర్వంగా, ఆనందంగా ఉందని, ఘనమైన చరిత్ర, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా ఒంగోలు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందన్నారు. ఎందరో పోరాట వీరులు, కవులు, చరిత్రకారులను అందించిన ఈ గడ్డ చరిత్రలో చెరగని ముద్ర వేసుకుందని, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఒంగోలుకు ప్రత్యేక స్థానం దక్కడం మనందరికీ గర్వకారణమన్నారు. 150 ఏళ్ల ఘన చరిత్రకు మరింత ఘనమైన భవిష్యత్తును నిర్మిస్తూ, ఆధునిక మౌలిక వసతులు, మెరుగైన ప్రజా సౌకర్యాలు, వేగవంతమైన అభివృద్ధితో ఒంగోలును అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గొట్టిపాటి లక్ష్మీ తెలియజేశారు.

## నెల్లూరు రూరల్ అభివృద్ధే మా జెండా... అజెండా : కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం) : నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాత వెల్లంటి గ్రామంలో 56 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ. రోడ్డు మరియు కొండ్లపూడి గ్రామంలో 39 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ. రోడ్డు పనులకు టీడీపీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాము. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్‌లో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతోందన్నారు. అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి విజయాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 ఏళ్ల సుదీర్ఘ సేవలకు నిదర్శనం 'సేవా సంకల్ప్ యాత్ర' : కావ్య కృష్ణారెడ్డి

కావలి (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో (ముఖ్యమంత్రిగా, ప్రధానిగా) 25 సంవత్సరాల సుదీర్ఘ సేవలను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తిరుపతి నుంచి కాశీ (వారణాసి) వరకు చేపట్టిన "సేవా సంకల్ప్ యాత్ర" బైక్ ర్యాలీ బుధవారం కావలి పట్టణానికి చేరుకుంది. కావలి పట్టణంలోని 'ఐ లవ్ కావలి' సెల్ఫీ పాయింట్ వద్దకు చేరుకున్న యాత్రకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ నాయకులు, శ్రేణులు అత్యంత ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తిరుపతిలోని పవిత్ర అలిపిరి పాదాల చెంత నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక మోటార్ సైకిల్ యాత్రలో తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ మరియు కూటమికి చెందిన 25 మంది ప్రతినిధులు బైకర్లుగా ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ యాత్ర అక్టోబర్ 8, 2026 నాటికి కాశీ (వారణాసి) చేరుకోనుంది.

## పల్లె పండుగ 3.0లో అభివృద్ధికి శ్రీకారం : టీడీపీ నేత ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): యర్రగొండపాలెం మండలం, గంగపాలెం, నరసాయపాలెం పంచాయతీలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా నరసాయపాలెం నుండి గంగపాలెం వరకు రూ.1.90 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించనున్న తారు రోడ్డుకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యర్రగొండపాలెం నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.26.40 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, తారు రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సమస్యలతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. పల్లెల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, గంగపాలెం, నరసాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తాం : ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం): ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. పట్టణంలోని జవహర్‌నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తున్నామని, ఏమైనా పరిష్కారం కాని అర్జీలు ఉంటే త్వరలోనే వాటికి పరిష్కారం చూపిస్తామని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు దాదా ప్రతి ఒక్కరికి న్యాయం చేసామని ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే వాటికి కూడా అధికారులను కలిసి మాట్లాడి పరిష్కారం చూపిస్తామని పేర్కొన్నారు.

## ఒంగోలు ఉత్సవం...అత్యద్భుతం : ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



ఒంగోలు (చైతన్యరథం): భారత 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, మంత్రులు గొట్టిపాటి రవి, డోలా బాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తదితర ప్రముఖులతో కలసి ఒంగోలు ఉత్సవంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒంగోలు పురపాలన 150 సంవత్సరాల వేడుకను శాశ్వతంగా గుర్తుండిపోయేలా అద్భుతంగా నిర్వహిస్తున్నారు. శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలో ప్రముఖులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. గతంలో ఒంగోలు ప్రాంతం మా నెల్లూరులో అంతర్భాగంగా ఉండేది. ఒంగోలుతో మాకు, మా కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో నెల్లూరు జిల్లాకు సంబంధించిన రాజకీయాల్లో ఒక గ్రూప్‌కు మా శ్రీనివాసమహల్ వేదికగా ఉండేది. దామచర్ల జనార్ధన్ తాత ఆంజనేయులుతో మాకున్న అనుబంధం చాలా ప్రత్యేకమైనది. 1987లో మేమిద్దం ఒకేసారి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులయ్యాం...1991లో ఇద్దరం టీడీపీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టాం..1994లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాం..1996లో మంత్రులయ్యాం.. 1999లో మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలిచాం..2002లో మళ్లీ మంత్రులుగా బాధ్యతలు చేపట్టాం. ఇప్పుడు ఆంజనేయులు మనుమడు దామచర్ల జనార్ధన్‌తో కలిసి శాసనసభ్యుడిగా ఉన్నాను. ఒంగోలు నగరపాలక సంస్థ మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## గుడివాడ ఆధ్యాత్మిక వైభవంలో భీమేశ్వర స్వామి ఆలయానికి విశిష్ట స్థానం: ఎమ్మెల్యే రాము

గుడివాడ (చైతన్యరథం): గుడివాడ పట్టణంలోని బంటుమిల్లి రోడ్డులో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన ధర్మకర్తల కమిటీ చైర్మన్‌గా పట్టపు చిన్నాతో పాటు ఇతర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు, ఆలయ అధికారులు, భక్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీ భీమేశ్వర స్వామివారూ, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్మకర్తల కమిటీ అభినందన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... గుడివాడ పట్టణ ఆధ్యాత్మిక వైభవంలో శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానానికి విశిష్టమైన స్థానం ఉందన్నారు. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ఈ ఆలయం భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక భావాలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ధర్మకర్తల కమిటీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దాతలు, భక్తులు,అందరి భాగస్వామ్యంతో ఆలయ వైభవాన్ని మరింత పెంచేలా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. భక్తులకు మరింత మెరుగైన వసతులు కల్పించడంతో పాటు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు




లేకుండా అవసరమైన సౌకర్యాల కల్పనకు నూతన కమిటీ కృషి చేయాలని అన్నారు. శ్రీ భీమేశ్వర స్వామివారి ఆశీస్సులతో రాబోయే శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులుగా పెన్నేరు విశ్వనాథ్ రావు, తీళ్ళ సూర్యనారాయణ, దొండపాటి నాగరాజు, గేదల కళ్యాణి, వి మాధురీ లత, వై సుశీల, మాదాల సునీత, ముప్పిడి ఉమ, పాతపాటి శ్రీవిద్య ప్రమాణ స్వీకారం చేశారు.

## హార్టికల్చర్ హబ్‌కు సంఘీభావంగా పులివెందులలో భారీ ట్రాక్టర్ల ర్యాలీ

పులివెందుల (చైతన్యరథం): రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన రంగానికి కొత్త దిశానిర్దేశం చేసే 'రాయలసీమ హార్టికల్చర్ హబ్' శంకుస్థాపన కార్యక్రమం అక్టోబర్ 2న మదనపల్లెలో జరగనున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమానికి సంఘీభావంగా పులివెందులలో బుధవారం భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో వందలాది మంది రైతులు ట్రాక్టర్లతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా, వందలాది ట్రాక్టర్లు వరుసగా కదిలాయి. పులివెందుల టీడీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన




ర్యాలీ పార్నపల్లె రింగ్ రోడ్డు – పూల అంగళ్లు -- పడగొట్టిన బస్టాండ్ మీదుగా మినీ సెక్రటేరియట్ వరకు కొనసాగింది. రైతుల ప్రయోజనాలకు, ఉద్యాన పంటల అభివృద్ధికి, ఆధునిక మార్కెటింగ్ సదుపాయాల విస్తరణకు 'రాయలసీమ హార్టికల్చర్ హబ్' కీలకంగా నిలుస్తుందనే ఆకాంక్షతో రైతులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య చొరవతో సీఎం సహాయ నిధి

**●94 మంది లబ్ధిదారులకు రూ 64,40,521 పంపిణీ**



చీరాల (చైతన్యరథం): ఇప్పటివరకు 1280 మందికి 11.11ఎతీ సీఎం సహా నిధి చీరాల నియోజకవర్గం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో అందించడం జరిగింది. చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 94మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ .64,40,521 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్టానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో 2024 ఫలితాలను మించి విజయాలు సాధించాలి : టీడీపీ జిల్లా అధ్యక్షుడు జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం (చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలను మించి తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఘన విజయాలు సాధించేలా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతినెల నాలుగో బుధవారం నిర్వహించే జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశాన్ని బుధవారం అనంతపురంలోని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి క్లస్టర్ స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు విభేదాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మద్దతును మరింత బలోపేతం చేసుకుని, స్థానిక సంస్థల



ఎన్నికల్లో అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది. ప్రతి నియోజకవర్గంలో స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా వైసీపీ నేతలు చేస్తున్నారని టీడీపీ నాయకత్వం పేర్కొన్న తప్పుడు, ఫేక్ ప్రచారాన్ని గ్రామస్థాయి నుంచే సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. వాస్తవాలను ప్రజలకు వివరించడంతో పాటు, సోషల్ మీడియా వేదికగా కూడా తప్పుడు ప్రచారానికి దీటుగా సమాధానం ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా వ్యవహరిస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాయకులు సూచించారు. స్థానిక ఎన్నికల నాటికి పార్టీ యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేసి కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పూల నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జొన్నవాడలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**●ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**●పల్లె పండుగ 3.0 కింద కోవూరు నియోజకవర్గానికి 217 పనులు.. రూ.9.16 కోట్ల మంజూరు**

**●గ్రామాల్లో రోడ్లు, కాలువలతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**



కోవూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమాన్ని, మరొకవైపు అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ గ్రామాల సమగ్ర వికాసానికి పెద్దపీట వేస్తోందని కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బుచ్చిరెడ్డిపాళెం రూరల్ పరిధిలోని జొన్నవాడ గ్రామం ఎస్టీ కాలనీలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో భారీ ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.

**కోవూరు నియోజకవర్గానికి రూ.9.16 కోట్లు**

వీబీజీ రామ్ జీ – 'పల్లె పండుగ 3.0' పథకం కింద కోవూరు నియోజకవర్గానికి మొత్తం 217 పనులకు గాను రూ.9.16 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. మండలాల వారీగా నిధుల కేటాయింపులను పరిశీలిస్తే, బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 47 పనులకు గాను రూ.1.88 కోట్లు కేటాయించారు. అలాగే కొడవలూరు మండలంలో 56 పనులకు రూ.2.06 కోట్లు, ఇందుకూరుపేట మండలంలో 36 పనులకు రూ.2.00 కోట్లు, విడవలూరు మండలంలో 46 పనులకు రూ.1.62 కోట్లు, కోవూరు మండలంలో 32 పనులకు గాను రూ.1.60 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

**స్థానిక నాయకుల భాగస్వామ్యంతోనే పనులు**

మంజూరైన 217 పనులను తొలిపనిగా జొన్నవాడ ఎస్టీ కాలనీ సీసీ రోడ్డుతో ప్రారంభించామని, రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లోని ఎస్టీ, ఎస్సీ, బీసీ కాలనీల్లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ పనులన్నింటినీ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతోనే పూర్తి చేయించి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. పర్యటనలో భాగంగా స్థానికులు కోరిన తాగునీటి ట్యాంకు, మురుగు కాలువలు, అంతర్గత రహదారుల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**కూటమి అభ్యర్థులను ఆదరించాలి**

రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామాలు, పట్టణాలు సస్యశ్యామలంగా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. గ్రామాల్లో గుంతలు లేని రోడ్లు, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రజలంతా అండగా నిలవాలని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల మేరకు పోటీ చేసే కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు.

## 26 నెలల్లో రికార్డ్ స్థాయిలో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే దగ్గుపాటి

కమలానగర్ (చైతన్యరథం): 26 నెలల్లో రికార్డ్ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఒకేరోజు రూ.2.66 కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. టవర్ క్లాక్ నుంచి రైల్వే స్టేషన్ వరకు రూ.1.12కోట్లతో ఫుట్పాత్, రూ.60 లక్షలతో మైనార్టీ కమిటీ హాల్ తో పాటు వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. 26 నెలల్లో సుమారు రూ.1300 కోట్లకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్టు వివరించారు. ఇటీవలే రూ.107 కోట్లతో తాగునీరు, వేస్ట్ వాటర్ మేనేజ్మెంట్ ప్లాంట్ ప్రారంభించామని.. ఆరు నెలల్లోనే దానిని పూర్తి చేస్తామన్నారు. హైబ్రిడ్ యాన్యుటి మోడల్ (హామ్) పథకం ద్వారా రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. వచ్చే నెలలో మరో రూ.160 కోట్లతో డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి విషయంలో తాము రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడైన వైకాపా నాయకులు ఇలాంటి అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు.

# ‘మెటా’లో మరో భారతీయుడికి అరుదైన గౌరవం

## చీఫ్ ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్ ఆఫీసర్‌గా చిరంతన్ దేశాయ్ నియామకం

**వాషింగ్టన్:** అమెరికా దిగ్గజ టెక్ సంస్థ మెటా (Meta)లో మరో భారత సంతతి వ్యక్తి కీలక బాధ్యతలు చేపట్టారు. భారత సంతతికి చెందిన ప్రముఖ టెక్ నిపుణుడు చిరంతన్ దేశాయ్‌ను మెటా సంస్థ ‘చీఫ్ ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్ ఆఫీసర్’గా నియమించింది. ప్రస్తుతం డేటాబేస్ సాఫ్ట్‌వేర్ ప్రొవైడర్ ‘మాంగోడీబీ’లో సీఈవోగా సేవలందిస్తున్న దేశాయ్... అక్కడ ఏడాది పూర్తికాకుండానే మెటాలోని ఈ కొత్త పాత్రల్లోకి వచ్చారు. ఈయన నేరుగా మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్‌కే రిపోర్టింగ్ చేస్తారని సంస్థ వెల్లడించింది.



**ఏఐ బిజినెస్ విస్తరణే లక్ష్యం:**

మెటా కొన్ని వారాల క్రితం ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్ ఆధ్వర్యంలో ‘పర్సనల్ ఏఐ ఏజెంట్ మ్యూజ్’ను అందుబాటులోకి తెచ్చింది. వ్యాపార సంస్థలు, వినియోగదారులకు అవసరమైన ఏఐ ఆధారిత సేవలు అందించడంలో భాగంగా ఈ ఏఐ ఏజెంట్ యాప్స్‌ను సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలోనే దేశాయ్ నియామకం జరిగింది. వ్యాపార సంస్థలు ఉపయోగించే సాఫ్ట్‌వేర్, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. సాధారణంగా వినియోగదారుల యాప్‌లపైనే ఎక్కువ దృష్టి పెట్టే మెటా... ఇప్పుడు తన ఏఐ టెక్నాలజీ, టూల్స్‌ను ఇతర వ్యాపార సంస్థలకు విక్రయించే లక్ష్యంతో ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించి దేశాయ్‌ను నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**భారత్ నుంచి అమెరికా దిగ్గజ స్థాయికి...**

భారత్‌లో జన్మించిన చిరంతన్ దేశాయ్ 1993లో అమెరికాకు వెళ్లారు. ‘యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినోయీ అర్బనా-చాంపెయిన్’ నుంచి కంప్యూటర్ సైన్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో రెండు మాస్టర్స్ పట్టాలు పొందారు. అనంతర కాలంలో ఆ విశ్వవిద్యాలయం నుంచి విశిష్ట పూర్వ విద్యార్థి అచీవ్‌మెంట్ అవార్డు కూడా అందుకున్నారు. తొలుత ఒరాకిల్‌లో చేరిన ఆయన.. ఈఎమ్‌సీ, సర్వీస్‌నౌ, క్లౌడ్‌ఫ్లేర్, మాంగోడీబీ వంటి దిగ్గజ సంస్థల్లో సీనియర్ హోదాల్లో పని చేశారు. 2025 నవంబరులో మాంగోడీబీ సీఈవో చేరిన ఆయన ఇప్పుడు మెటాలో చీఫ్ ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.



# ఆస్ట్రేలియాలో తెలుగు మహిళ ఘన కీర్తి

## స్ట్రాత్‌ఫీల్డ్ కౌన్సిల్ మేయర్‌గా సంధ్యారెడ్డి

**స్ట్రాత్‌ఫీల్డ్:** ఆస్ట్రేలియాలోని స్ట్రాత్‌ఫీల్డ్ కౌన్సిల్ 73వ మేయర్‌గా తెలుగు మహిళ సంధ్యారెడ్డి ఎలియాస్ శాండీరెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన స్ట్రాత్‌ఫీల్డ్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో సహచర కౌన్సిలర్లు ఆమెను మేయర్‌గా ఎన్నుకున్నారు. ఆమె 2028 సెప్టెంబరు వరకు కౌన్సిల్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారు. సంధ్యారెడ్డి స్వస్థలం తెలంగాణలోని వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం మల్లారెడ్డిగూడెం. ఆమె చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి సమీప బంధువు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, స్టాన్లీ కళాశాలలో విద్యనభ్యసించిన సంధ్యారెడ్డి ఆస్ట్రేలియాలో ఇమ్మిగ్రేషన్ లాయర్‌గా సేవలందించారు. ఇప్పటికే రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న సంధ్యారెడ్డి.. 2023 సెప్టెంబరు నుంచి ఏడాది పాటు, ఆ తర్వాత 2025 సెప్టెంబరు నుంచి డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు మేయర్‌గా అత్యున్నత పదవిని చేపట్టి తెలుగువారి కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటారు.

# రియల్ హీరో స్మిత్ మచ్చార్

## ఫ్లై దుబాయ్ విమానంలో అనూహ్య ఘటన

## తబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ చేసిన ఘనుడు

## 174 మంది ప్రాణాలను కాపాడిన భారత పైలట్

**రియాద్:** సౌదీ అరేబియా ఆకాశంలో ఒక ఫ్లై దుబాయ్ విమానంలో చోటుచేసుకున్న అనూహ్య ఘటన నుంచి 174 మంది ప్రయాణికులను ఒక భారత పైలట్ తన సాహసంతో, సమయస్ఫూర్తితో కాపాడారు. ఆ ప్యాసింజర్ విమానానికి కెప్టెన్‌గా వ్యవహరించిన భారత పౌరుడు స్మిత్ మచ్చార్ ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటూ రియల్ హీరోగా నిలిచారు. ఈ వివరాలను రియాద్‌లోని భారత దౌత్య వర్గాలు వెల్లడించిన వివరాలు ఇలా వున్నాయి... విమానం గాల్లో ఉండగా కాక్‌పిట్‌లో కో-పైలట్‌తో జరిగిన ఘర్షణ సమయంలో కెప్టెన్ స్మిత్ మచ్చార్ తీవ్రంగా గాయపడ్డాడు. అటువంటి క్లిష్ట పరిస్థితిలోనూ, తీవ్రమైన నొప్పిని తట్టుకుంటూ ఆయన అసాధారణ నియంత్రణ ప్రదర్శించారు. బోయింగ్ 737 మ్యాక్స్ 8 విమానాన్ని వెంటనే తన పూర్తి ఆధీనంలోకి తెచ్చుకున్నారు. విమానంపై నియంత్రణ సాధించిన అనంతరం 174 మంది ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టకుండా అత్యవసరంగా సౌదీ అరేబియాలోని తబుక్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. దీంతో ప్రయాణికులందరూ ఊపిరి పీల్చుకున్నారు.



కాగా కెప్టెన్ స్మిత్ మచ్చార్‌కు విమానయాన రంగంలో సుదీర్ఘమైన అనుభవం ఉంది. ఆయన గతంలో భారతీయ విమానయాన సంస్థ ‘స్పైస్‌జెట్’లో దాదాపు పదేళ్లపాటు సీనియర్ పైలట్‌గా సేవలందించారు. 2022లో ఆయన ‘ఫ్లై దుబాయ్’ సంస్థలో చేరారు. ఆయన చూపిన చాకచక్యం, వృత్తిపరమైన బాధ్యతాయుత ప్రవర్తనపై పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# టాంటెక్స్ 5కే వాక్/రన్

## అక్టోబరు 3న ఫ్రిస్కోలో నిర్వహణ

**ఫ్రిస్కో (అమెరికా):** ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) ఆధ్వర్యంలో 40వ వార్షికోత్సవం, దీపావళి వేడుకల సందడిలో భాగంగా ‘టాంటెక్స్ 5కే వాక్/రన్ 2026’ కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. అక్టోబరు 3వ తేదీ శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫ్రిస్కోలోని షానీ ట్రైల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ వేడుక నిర్వహించనున్నారు. 5కే వాక్/రన్‌తో పాటు ఉచిత సీపీఆర్ శిక్షణ, బీపీ, బీఎంఐ పరీక్షలు, హార్ట్ హెల్త్ అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. క్లబ్ పిలేట్స్ ఈస్ట్ ఫ్రిస్కో ఆధ్వర్యంలో ప్రత్యేక పిలేట్స్ సెషన్, ఆకర్షణీయమైన బహుమతులు అందించనున్నారు. ఈ ఈవెంట్ ద్వారా సమకూరే విరాళాలను ‘ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్’ ప్రతినిధులకు అందజేయనున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్యం, సమాజ సేవ, స్నేహభావం చాటుదామని, ప్రతి అడుగు ఒక మంచి మార్పునకు దారితీయాలని నిర్వాహకులు కోరారు.




# సేవా ధన్యం

## తెలుగమ్మాయికి ఆస్ట్రేలియాలో ప్రతిష్టాత్మక అవార్డు

## ‘డేమ్ మేరీ బషీర్ పీస్ ప్రైజ్-2026’ అందుకున్న ధన్య వసంత

**సిడ్నీ:** ప్రవాసాంధ్ర విద్యార్థిని ధన్య వసంతను ఆస్ట్రేలియాలో ప్రఖ్యాత ‘డేమ్ మేరీ బషీర్ పీస్ ప్రైజ్-2026’ వరించింది. విజయవాడకు చెందిన ఈ బాలిక చిన్న వయసులోనే సామాజిక సేవా స్ఫూర్తి, నాయకత్వ పటిమతో శాంతి కోసం చేసిన ప్రయత్నాలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. సిడ్నీలోని న్యూసౌత్ వేల్స్ స్టేట్ పార్లమెంట్‌లో సెప్టెంబరు 28న ధన్య ఈ పురస్కారాన్ని అందుకుందని ఆమె కుటుంబ సభ్యులు వెల్లడించారు.



**12 ఏళ్ల వయసులోనే ‘ఎ లిటిల్ లైబ్రరీ’:**

ఆస్ట్రేలియాలో 12వ తరగతి చదువుతున్న ధన్య చిన్న వయసు నుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటోంది. 12 ఏళ్ల వయసులోనే ‘ఎ లిటిల్ లైబ్రరీ’ అనే కార్యక్రమాన్ని ప్రారంభించి వెస్ట్‌మీడ్ చిల్డ్రన్ హాస్పిటల్‌కు 200 పుస్తకాలు అందించింది. ఇదో క్షేత్రస్థాయి అక్షరాస్యతా ఉద్యమంగా మారడంతో పాటు ఆమె సారథ్యంలో ఇప్పటివరకు దాదాపు 10వేలకు పైగా పుస్తకాలను సేకరించారు. వీటిని ఆస్ట్రేలియా, ఆఫ్రికా దేశాల్లో వెనుకబడిన ప్రాంతాల వారికి పంపిణీ చేశారు.

విజయవాడలోని ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మనవరాలైన ధన్య వసంత... మ్యూజిక్ థెరపీ క్లినిక్‌లోనూ సేవలు అందిస్తోంది. యువ నాయకురాలిగా నార్తర్న్ బీచెస్ యూత్ అడ్వైజరీ గ్రూప్‌తో పాటు పలు సంస్థలతో కలిసి యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తోంది.

# ఊయలే ఉరితాడై...

## రియాద్‌లో పిఠాపురం చిన్నారి ప్రమాదవశాత్తు మృతి

**రియాద్:** సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఇంట్లో సరదాగా ఆడుకుంటున్న ఓ తెలుగు బాలిక ప్రమాదవశాత్తు మృతి చెందడం తీవ్ర విషాదం రేపింది. కాకినాడ జిల్లా పిఠాపురానికి చెందిన దంపతుల కుమార్తె (10) ఊయల ఊగుతూ ఆకస్మికంగా మరణించడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. రియాద్‌లోని బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న దంపతులు మూడు రోజుల క్రితం విధులకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి పాప విగతజీవిగా పడి ఉంది. దీంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని సమాచారం. ఆ సమయంలో రెండో పాప (5) ఇంట్లో నిద్రపోతుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. ఊయల ఊగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు గొంతుకు తాడు బిగుసుకోగా బాలిక ఊపిరాడక మృతి చెందినట్లు భావిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తె తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## రిటైర్డ్ ఐఏఎస్ దారుణ హత్య

భోపాల్: రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాకేష్ అగర్వాల్ దారుణ హత్యకు గురయ్యారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని తన నివాసంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆయన గొంతుకోసి చంపేశారు. రక్తమడుగులో విగతజీవిగా పడివున్న ఆయన్ను చూసి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సూరజ్ నగర్‌లో రాకేష్ అగర్వాల్ దంపతులు నివసిస్తున్నారు. ఉదయం 5 గంటల సమయంలో ఆయన హత్యకు గురైనట్టు ఆయన భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్య జరిగిన సమయంలో రాకేష్ అగర్వాల్ భార్య వేరే గదిలో నిద్రిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ ఘటన జరిగినప్పటి నుంచి పనిమనిషి కనిపించకుండా పోవడంతో అతడే హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండు రోజుల క్రితమే అతడిని పనిలో పెట్టుకున్నట్టు తెలుస్తోంది.

## ఆరేళ్ల తర్వాత... తెరుచుకున్న గుండిచా దేవాలయం



ఒడిశాలోని ప్రఖ్యాత గుండిచా దేవాలయం ఆరేళ్ల తర్వాత తెరుచుకుంది. కొవిడ్ సమయంలో మూతబడిన ఈ దేవాలయం ఇన్నాళ్లకు తెరుచుకోవడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది స్థానికంగా చాలా ప్రఖ్యాతి చెందిన దేవాలయం. కారణం.. దీనిని జగన్నాథుడి జన్మ స్థలంగా భావిస్తారు. జన్మవేది అని కూడా పిలుస్తారు. బుధవారం దేవాలయాన్ని ప్రారంభించే ముందు ఆలయం లోపల అర్చకులు ప్రత్యేక పూజలు, ధార్మిక సేవలు నిర్వహించారు. ఉదయం 7.45 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. శ్రీ గుండిచా అని పిలిచే ఈ దేవాలయంలో పూరీ జగన్నాథుడిని జన్మవేదిగా భావిస్తూ, భక్తులు దర్శించుకుంటారు. మొదటి రోజు కావడంతో భక్తులు భారీ స్థాయిలో తరలివచ్చారు. దీంతో దేవాలయం, ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పూరీలోని జగన్నాథుడిని దర్శించుకునే భక్తులు.. శ్రీ గుండిచా ఆలయాన్ని కూడా దర్శించుకుంటారు. అత్యంత పవిత్రంగా భావించే ఈ దేవాలయంలోకి భక్తుల్ని సింగ్ ద్వారం గుండా అనుమతిస్తున్నారు. మొదటి మూడు రోజులు ఉచితంగానే దర్శనం కల్పిస్తారు. ఆ తర్వాత నుంచి రూ.10 ఎంట్రీ టిక్కెట్‌తో దర్శనానికి అనుమతిస్తారు. మరోవైపు ఆలయం ప్రాంగణంలో, బయట భారీ బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. తనిఖీల తర్వాతే భక్తుల్ని ఆలయంలోకి అనుమతిస్తున్నారు.

# 'పీఎం ధార'కు గ్రీన్ సిగ్నల్

- రూ.1,86,405 కోట్ల నిధులు కేటాయింపు
- పునరుత్పాదక ఇంధనం, రైతులు, ఢిల్లీ ట్రాఫిక్‌కు ఊతం
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ: దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం ఢిల్లీలో సమావేశమైన కేంద్ర కేబినెట్ 'పీఎం ధార' పథకానికి ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు కోసం రూ.1,86,405 కోట్ల నిధులు కేటాయించారు. సోలార్/ విండ్ ప్లాంట్లు సాధారణంగా నగరాలకు దూరంగా (ఎడారులు లేదా మైదాన ప్రాంతాల్లో) ఉంటాయి. అక్కడ తయారైన కరెంట్‌ని అక్కడే ఉంచలేం. దాన్ని మన ఇళ్లకు, పరిశ్రమలకు చేర్చాలంటే భారీ ట్రాన్స్‌మిషన్ లైన్లు (విద్యుత్ తీగలు), సబ్-స్టేషన్లు, గ్రిడ్ వ్యవస్థ కావాలి. అక్కడ ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌లోకి సురక్షితంగా తరలించడాన్ని 'పవర్ ఎవాక్యుయేషన్' అంటారు. ఇందుకోసం భారీ విద్యుత్ లైన్లు, గ్రిడ్‌లు, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్‌ను దేశవ్యాప్తంగా నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ భారీ మొత్తాన్ని ఖర్చు చేస్తుంది. వ్యవసాయం, పట్టణ రవాణా రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కేంద్ర మంత్రి మండలి



రూ.2,79,157 కోట్ల (సుమారు రూ.2.79 లక్షల కోట్లు) విలువైన మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.

### రబీ పంటలకు సవరించిన మద్దతు ధరలు

రబీ మార్కెటింగ్ సీజన్ 2027-28కి గాను ఆరు ప్రధాన రబీ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా రైతులకు దాదాపు రూ.90,962 కోట్ల లబ్ధి చేకూరనుంది.

### పంటల వారీగా కొత్త మద్దతు ధరలు (క్వింటాలుకు)

గోధుమలు: రూ.2,610 (గతంలో రూ.2,585-రూ.25 పెంపు)
బార్లీ: రూ.2,286 (రూ.136 పెంపు)
శనగలు: రూ.5,958 (రూ.83 పెంపు)
మసూర్ పప్పు: రూ.7,390 (రూ.390 పెంపు)
ఆవాలు/రైప్ సీడ్: రూ.6,613 (రూ.413 పెంపు)
కుసుమలు: రూ.7,215 (అత్యధికంగా రూ.675 పెంపు)

తృణధాన్యాల కంటే నూనె గింజలు, పప్పు ధాన్యాలకు ఎక్కువ మద్దతు ధరలు ప్రకటించి రైతులకు పంట మార్పిడివైపు ప్రోత్సాహం అందించడం ఈ నిర్ణయం యొక్క ముఖ్య ఉద్దేశం.

### 'పీఎం ధార'-రూ.1,86,405 కోట్లు

దేశంలో పునరుత్పాదక ఇంధన వ్యాప్తిని వేగవంతం చేసేందుకు 'పీఎం ధార' పథకానికి కేబినెట్ రూ.1,86,405 కోట్లు కేటాయించింది. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ద్వారా 135 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని గ్రిడ్‌కు అనుసంధానించడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రాకుండా 50జీడబ్ల్యూహెచ్ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడం ఈ పథకం లక్ష్యం.

ఢిల్లీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్-రూ.1,790 కోట్లు

దేశ రాజధాని ఢిల్లీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం రూ.1,790 కోట్లు కేటాయించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్మార్ట్ సిగ్నల్స్ ద్వారా ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో రవాణా రద్దీని తగ్గించి రోడ్డు భద్రతను పెంచనున్నారు.

# వాణిజ్య, రక్షణ బంధమే లక్ష్యం

## అమెరికా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ఫోను సంభాషణ

భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతలు సహా పలు అంశాలపై ఇద్దరు నేతలు చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ట్రంప్‌తో జరిగిన సంభాషణ ఫలప్రదంగా సాగిందని మోదీ తెలిపారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించినట్లు చెప్పారు.

భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్న సమయంలో మోదీ-ట్రంప్ ఫోన్ సంభాషణ జరిగింది. భారత్-అమెరికా సంబంధాల్లో రక్షణ సహకారం కీలక అంశంగా కొనసాగుతోంది. రక్షణ రంగంతో పాటు ఇంధనం,



వ్యూహాత్మక సాంకేతికతలు, ఇతర కీలక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరు దేశాలు గతంలో పలు కార్యక్రమాలను చేపట్టాయి. ప్రస్తుత ఫోన్ సంభాషణలో కూడా ఈ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. తాజాగా అమెరికా అధ్యక్షుడితో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతలతో పాటు ఇతర రంగాల్లో సహకారంపై చర్చించినట్లు మోదీ పేర్కొన్నారు. భారత్, అమెరికా మధ్య సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా సంప్రదింపులు కొనసాగించాలని నేతలు అంగీకరించారు. జూన్‌లో ఫ్రాన్స్‌లోని ఇవియన్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా మోదీ, ట్రంప్ భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య తాత్కాలిక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చల్లో గణనీయమైన పురోగతి నమోదైందని అప్పుడు ఇరువురు నేతలు పేర్కొన్నారు.

# రేపటి నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

## 'ఇండియా' కూటమి నేతల ప్రకటన




న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘంతో కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబరు 2 నుంచి 8 వరకు 'సేవ్ డెమోక్రసీ' మార్చ్ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నేతలు ప్రకటించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది. అక్టోబరు 2 నుంచి 8 వరకు దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అక్టోబర్ 6న కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పాదయాత్ర చేస్తారని తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి తమ నిరసన గురించి వివరిస్తామని చెప్పారు. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లను వినియోగించాలని కూటమి నేతలు డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ఇండియా బ్లాక్ నాయకులు వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని నాశనంచేసిన వారికి శిక్ష పడేలా చూడాలని ఇండియా కూటమి నాయకులందరూ కోరుకుంటున్నట్లు తెలిపారు. 'వారు ఎంత పెద్ద వారైనా, ఎంత ఉన్నతాధికారులైనా.. వారి కంటే భారత ప్రజాస్వామ్యం గొప్పది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# రాజ్యసభ బరిలో ధనరాజ్ నత్వానీ

## సమాజ్‌వాద్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



లక్నో: రిలయన్స్ ఇండస్ట్రీస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్, రాజ్యసభ సభ్యుడు పరిమల్ నత్వానీ కుమారుడు ధనరాజ్ నత్వానీ ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఆయన్ను తమ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ప్రకటించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్, గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన ధనరాజ్ నత్వానీ బుధవారం ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ సమక్షంలో లక్నోలో నామినేషన్ దాఖలు చేశారు. ఆ తర్వాత ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిగా తనను నామినేట్ చేసినందుకు అఖిలేష్ యాదవ్‌కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. 'ఈ రోజు లక్నోలో గౌరవనీయ అఖిలేష్ యాదవ్ సమక్షంలో, నా ప్రజా జీవితంలో ఒక కొత్త దశకు నాంది పలుకుతూ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశాను' అని పేర్కొన్నారు.

# ‘ఫ్లై దుబాయ’లో ఏం జరిగింది!




దుబాయ్ నుంచి టెల్ అవీవ్ (ఇజ్రాయెల్) వెళ్లాల్సిన ఫ్లై దుబాయ్ సంస్థకు చెందిన విమానం సౌదీ అరేబియాలోని టబుకులో అత్యవసరంగా ల్యాండ్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఈలోపు విమానం హైజాక్ అయినట్లు కంట్రోల్ రూంకు కోడ్ అలర్ట్ వెళ్లింది. దీంతో నిజంగానే ఫ్లైట్ హైజాక్ అయ్యిందేమో అన్న ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంలో ప్రస్తుతం కొన్ని ప్రాథమిక అంశాలు వెల్లడయ్యాయి. విమానం కాక్‌పిట్‌లో పైలట్, కో–పైలట్ మధ్య జరిగిన గొడవే దీనికి కారణం అని తెలుస్తోంది.

ఇద్దరి మధ్య జరిగిన గొడవ కారణంగా హైజాక్ కోడ్ సిగ్నల్స్ పంపినట్లు తెలిసింది. ఈ వివాదం కారణంగా 34వేల అడుగుల ఎత్తులో ఎగురుతున్న విమానం ఏకంగా 17,400 అడుగుల దిగువకు చేరింది. అంటే 16,600 అడుగుల దిగువకు పడిపోయింది. పైలట్ల గొడవకు సంబంధించి పైలట్‌పై కో– పైలట్ దాడి చేశాడు. పైలట్‌ను కో–పైలట్ కత్తితో పొడిచాడు. దీంతో పైలట్ నొప్పితో గట్టిగా అరిచాడు. వెంటనే గమనించిన కొందరు ప్రయాణికులు కాక్ పిట్ డోర్ బ్రేక్ చేసి, లోపలికి వెళ్లారు. కోపైలట్‌ను అదుపుచేసి పట్టుకున్నారు. ఈ ఘటనలో పైలట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడికి రక్తస్రావం జరిగింది. ఇద్దరిలో ఒక పైలట్ ఒమన్ దేశానికి చెందిన వాడిగా తెలుస్తోంది.

ఒక పైలట్ విమానాన్ని కూల్చేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. దీన్ని మరొక పైలట్ అడ్డుకున్నాడు. కాక్‌పిట్‌లో చాలా రక్తస్రావం జరిగిందని ప్రయాణికులు తెలిపారు. అయితే విమానంలో అదృష్టవశాత్తు పైలట్ల రెండో టీం ఉంది. దీంతో గొడవకు దిగిన పైలట్లను పక్కకు తొలగించి.. రెండో టీం పైలట్లు విమానాన్ని సౌదీ అరేబియాలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు.

ఇజ్రాయెల్ వెళ్లాల్సిన విమానం సౌదీలో ల్యాండ్ కావడం చాలా అరుదైన విషయం. ఎందుకంటే ఇజ్రాయెల్ విమానాలు సౌదీకి వెళ్లడం అరుదు. సౌదీ, ఇజ్రాయెల్ మధ్య దౌత్య సంబంధాలు లేవు. ఇదే సమయంలో రెండు యుద్ధ విమానాల్ని ఇజ్రాయెల్ ‘ఫ్లై దుబాయ’ విమానానికి రక్షణగా పంపింది. విమానంలో అత్యవసర పరిస్థితి నెలకొనడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో ఏదైనా ఉగ్ర కుట్ర కోణం ఉందా అనేది తేలాల్సి ఉంది. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోంది.

# ఇరాక్‌లో ముగిసిన అమెరికా సైనిక మిషన్



ఇరాక్‌లో కొనసాగుతున్న తమ సైనిక మిషన్ విజయవంతంగా పూర్తయిందని అమెరికా అధికారికంగా ప్రకటించింది. ఐసిస్ ఉగ్రవాద సంస్థను అణచివేయడమే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేసింది. ఉత్తర ఇరాక్‌లోని ఇర్బిల్ వైమానిక స్థావరం నుంచి అమెరికా చివరి సైనిక బృందం బుధవారం వాషింగ్టన్‌కు తిరుగు పయనమైంది. బలగాల ఉపసంహరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని పెంటగాన్ అధికార ప్రతినిధి సీన్ పారెల్ వెల్లడించారు. ఇకపై ఇరాక్ భద్రత బాధ్యతలను పూర్తిగా ఆ దేశ దళాలే వహించనున్నాయని, అమెరికాతో సాధారణ ద్వైపాక్షిక, భద్రతాపరమైన సంబంధాలు మాత్రమే కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

**హిస్టారికల్ బ్యాక్‌గ్రౌండ్:**

2003: ఇరాక్‌పై దాడి చేసి సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా కూల్చివేసింది.

2011: అమెరికా తొలిసారిగా తమ బలగాలను ఇరాక్ నుంచి ఉపసంహరించుకుంది.

2014: ఐసిస్ ఉగ్రవాదులు ఇరాక్‌లోని పలు ప్రాంతాలను ఆక్రమించడంతో, ఆ దేశ ప్రభుత్వం ఆహ్వానం మేరకు అమెరికా దళాలు తిరిగి ప్రవేశించాయి.

2024: ఐసిస్ ఉగ్రవాద సంస్థ బలహీనపడటంతో మిషన్‌ను పూర్తిస్థాయిలో ముగించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ నిర్ణయాన్ని ఇరాక్ ప్రభుత్వం తమ దేశ సార్వభౌమత్వ బలోపేతానికి సంకేతంగా అభివర్ణించింది.

మరోవైపు, ఇరాక్‌లోని స్వయంప్రతిపత్తి కలిగిన కుర్దిస్థాన్ ప్రాంత అధికారులు మాత్రం ఈ నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తమ ప్రాంతంపై వెయ్యికి పైగా డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో దాడులు జరిగాయని, శత్రువుల దాడులను తిప్పికొట్టే అమెరికా వైమానిక దళాలు వెళ్ళిపోతే తమ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని వారు అభిప్రాయపడ్డారు. అయితే ఇరాన్ మద్దతుతో నడిచే మిలీషియా వర్గాలు మాత్రం అమెరికా సైన్యం వెళ్ళిపోవడాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశాయి.

# వైట్‌హౌస్‌లో ‘ఏఐ అకార్డ్స్’ ఆవిష్కరణ

**- టెక్ దిగ్గజాలతో ట్రంప్ భేటీ**

**- ఏఐ స్వయం నియంత్రణకు కీలక ఒప్పందం**



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడల్స్ అదుపుతప్పి ప్రవర్తిస్తున్నాయనే ఆందోళనల వేళ ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రముఖ టెక్ కంపెనీల ప్రతినిధులతో వైట్‌హౌస్‌లో సమావేశమై ‘ఏఐ అకార్డ్స్’ను ఆవిష్కరించారు. దీంతో ఏఐ సాంకేతికతను అదుపులో పెట్టే నైతిక బాధ్యతను అగ్రశ్రేణి టెక్ కంపెనీలు స్వచ్ఛందంగా స్వీకరించినట్లయింది. ఈ ఒప్పందం ప్రకారం టెక్ కంపెనీలు తమంతట తామే ఐటీ భద్రతను సమీక్షించుకోవడంతో పాటు... అంతర్గత, బాహ్య తనిఖీలు నిర్వహించేందుకు వీలు కలగనుంది. ఏఐ సాంకేతికత అభివృద్ధిని అమెరికా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ నియంత్రించదని, అడ్డుకోదని ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టం చేశారు. ఈ రంగాన్ని ఆయన “సూపర్ ఇంటెలిజెన్స్” అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ టెక్ దిగ్గజాలు మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్, ఎలాన్ మస్క్ తదితరులు పాల్గొన్నారు.

పాలన, ప్రభుత్వ సమాచారం, సేవలను ప్రజలకు మరింత సులభంగా అందుబాటులో ఉంచే లక్ష్యంతో ఏఐ సాంకేతికతతో పనిచేసే America.gov వెబ్‌సైట్‌ను కూడా డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించారు. ఈ సైట్‌లోని ఒక విభాగం యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. అయితే ఇందులో వచ్చిన కొన్ని సమాధానాలు అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనలకు భిన్నంగా ఉండటం చర్చనీయాంశమైంది. ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రముఖ ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు ఉందని ఈ ఏఐ వ్యవస్థ సమాధానమిచ్చింది. ఆ తర్వాత వెంటనే సదరు వెబ్‌సైట్ తన సమాధానాన్ని సవరించుకోవడం గమనార్హం.

**సోమాలియా పైరేట్ల ఘాతుకం**

# నౌక హైజాక్

***భారతీయుడు సహా ఐదుగురి హత్య***



సోమాలియా సముద్రపు దొంగలు (పైరేట్లు) మరోసారి దారుణానికి ఒడిగట్టారు. ఇంధన నౌకను హైజాక్ చేసి అందులోని ఐదుగురు సిబ్బందిని అత్యంత ఘాతుకంగా హతమార్చారు. మృతుల్లో ఒక భారతీయ నావికుడు, ముగ్గురు పాకిస్తానీయులు, ఒక మయన్మార్ జాతీయుడు ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ దాడిలో మరో భారతీయుడితో పాటు ముగ్గురు పాకిస్తానీయులు తీవ్రంగా గాయపడ్డారు. సోమాలియాలోని పుంట్‌ల్యాండ్ తీరం సమీపంలో ఉన్న నౌకను తమ స్వాధీనంలోకి తీసుకునేందుకు భద్రతా దళాలు యత్నించాయి. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన పైరేట్లు సిబ్బందిపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడినట్లు సమాచారం. ఈ ఘటనలో మరణించిన భారత నావికుడికి కెన్యాలోని భారత హైమిషన్ తీవ్ర సంతాపం తెలిపింది. యరోపియన్ యూనియన్ నౌకా దళం అందించిన వివరాల ప్రకారం.. పలావు జెండాతో సోమాలియా రాజధాని మొగదీషు వైపు వెళ్తున్న ‘ఎంటీ ఆనర్ 25’ అనే ఇంధన నౌకను ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పైరేట్లు హైజాక్ చేశారు. ఆ సమయంలో నౌకలో సుమారు 17 మంది సిబ్బంది ఉన్నట్లు తెలిసింది. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు 16 మంది అనుమానిత పైరేట్లను అదుపులోకి తీసుకున్నాయి. ‘ఎంటీ యురేకా’: టోగో జెండాతో ప్రయాణిస్తున్న ఈ ఇంధన నౌకను సముద్రపు దొంగలు విడిచిపెట్టారు. ఇందులోని 12 మంది సిబ్బందిని (8 మంది ఈజిప్షియన్లు, నలుగురు భారతీయులు) స్థానికులకు అప్పగించారు. అయితే పైరేట్లు పారిపోయే ముందు రూ.20,400 బారెళ్ల ఇంధనంతో ఉన్న ఆ ఓడను ధ్వంసం చేసి నిప్పంటించారు. గత మే నెలలో యెమన్‌లోని ఖానా ఓడరేవు సమీపంలో ఈ నౌక హైజాక్‌కు గురికాగా, అందులోని సరుకును పైరేట్లు అమ్మేసుకున్నారు. గత వారం ‘ఎంటీ షిబు 1’ అనే మరొక నౌకను కూడా పైరేట్లు విడిచిపెట్టారు. ఈ నౌకలో 16 మంది భారతీయ సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# మహిళా సిబ్బంది తొలగింపు

**వైదొలగనున్న ‘ఈఫిల్ టవర’ చీఫ్**

పారిస్: హిందూ మత గురువులు ఈఫిల్ టవర్‌ను సందర్శించిన సమయంలో అక్కడ పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులను విధుల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఆ చర్యను ఖండిస్తూ సెప్టెంబరు ఏడో తేదీన ఈఫిల్ టవర్‌ను మూసివేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఈఫిల్ టవర్ సెక్యూర్టీ కంపెనీ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈఫిల్ టవర్ నిర్వహణ కంపెనీకి చీఫ్‌గా చేస్తున్న పాట్రిక్ బ్రాంకో రువియో తన పదవి నుంచి వైదొలగనున్నట్లు తెలిసింది. ఈ ఏడాది చివరలో ఆయన తన పోస్టును వీడనున్నారు. సెప్టెంబరు 5వ తేదీన జరిగిన ఘటనలో నిర్వహణ లోపాలు ఉన్నట్లు దర్యాప్తు ద్వారా తేల్చారు. ఆ వైఫల్యాల వల్ల మహిళా సిబ్బంది ధర్నాకు దిగినట్లు కంపెనీ తన ప్రకటనలో చెప్పింది. ఈఫిల్ టవర్ చీఫ్‌గా 2018లో పాట్రిక్ తన బాధ్యతలను స్వీకరించారు. ప్రతి ఏడాది ఈఫిల్ టవర్‌ను సుమారు 70లక్షల మంది పర్యాటకులు సందర్శిస్తుంటారు. తాజా ఘటన నేపథ్యంలో ఓ కార్మిక నేత స్పందిస్తూ మేనేజ్మెంట్ ఆంక్షలు ఆమోదయోగ్యంగా లేవని తెలిపారు. బోచసన్వాసి శ్రీఅక్షర్ పురుషోత్తమ్ స్వామినారాయణ్ సంస్థ గ్రూపు సభ్యులు ఈఫిల్ టవర్‌ను సందర్శించారు. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని తప్పించారు. ఆ ఘటనపై వివాదం మొదలైంది.



# గిల్ డబుల్ ధమాకా.. భారత్‌కు చారిత్రక విజయం!

- **406 పరుగుల లక్ష్యం బద్దలు.. 8 వికెట్ల తేడాతో విండీస్‌పై ఘన విజయం**
- **గిల్ అజేయ డబుల్ సెంచరీ.. రోహిత్ శర్మ శతకంతో రికార్డు ఛేజింగ్**
- **మరో మ్యాచ్ మిగిలుండగానే వన్డే సిరీస్ భారత్ కైవసం**

గౌహతి: వన్డే క్రికెట్‌లో టీమిండియా పరుగుల ప్రభంజనం సృష్టించింది. వెస్టిండీస్ నిర్దేశించిన 406 పరుగుల భారీ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించి చారిత్రక విజయాన్ని అందుకుంది. బుధవారం గౌహతి వేదికగా జరిగిన రెండో వన్డేలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు 8 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు వన్డేల సిరీస్‌ను కైవసం చేసుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 133 బంతుల్లో 26 ఫోర్లు, 8 సిక్స్‌లతో 223 పరుగులు చేసి అజేయంగా నిలవగా.. రోహిత్ శర్మ 75 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 101 పరుగులు సాధించాడు. వీరిద్దరి విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత్ 43.3 ఓవర్లలోనే 407 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. వన్డే చరిత్రలో రెండో అత్యధిక లక్ష్య ఛేదనగా ఈ మ్యాచ్ నిలవగా, భారత జట్టుకు ఇది ఆల్‌టైమ్ రికార్డు ఛేజింగ్‌గా నమోదైంది.




టాస్ అనంతరం ముందుగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 405 పరుగుల భారీ స్కోర్ సాధించింది. జాన్ క్యాంబెల్ 101, కెప్టెన్ షై హోప్ 104, అమీర్ జంగూ 114 పరుగులతో శతకాల మోత మోగించారు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు సాధించడంతో విండీస్ భారీ స్కోర్‌ను నమోదు చేసింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, గుర్నూర్ బ్రార్, రవీంద్ర జడేజా రెండేసి వికెట్లు పడగొట్టగా.. ప్రసిధ్ కృష్ణ ఒక వికెట్ తీశాడు. వన్డే క్రికెట్‌లో వెస్టిండీస్‌కు ఇది రికార్డు స్కోర్‌గా నిలిచింది.

### రోహిత్-గిల్ జోడీ విధ్వంసం

406 పరుగుల లక్ష్యం భారత్‌కు సవాలుగా మారుతుందని భావించిన అంచనాలను రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తలకిందులు చేశారు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడుతూ విండీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. రోహిత్ ఇచ్చిన క్యాచ్‌ను విండీస్ ఫీల్డర్లు చేజార్చడంతో ఆ జట్టు భారీ మూల్యం చెల్లించుకుంది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న రోహిత్ శర్మ శతకంతో చెలరేగాడు.

గిల్ కేవలం 62 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేయగా, రోహిత్ 72 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. అనంతరం గిల్ మరింత దూకుడు పెంచి భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. రోహిత్ శర్మ జైడెన్ సీల్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగడంతో తొలి వికెట్‌కు నమోదైన 255 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అప్పటికే 25 ఓవర్లలో భారత్ 250 పరుగులు చేయడంతో ఛేదనపై పట్టు సాధించింది.

### గిల్ డబుల్ సెంచరీతో ముగింపు

రోహిత్ నిష్క్రమించిన తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ 19 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో 29 పరుగులు చేసి వేగం పెంచాడు. అయితే అల్జారీ జోసెఫ్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసిన గిల్ చివరి వరకు అజేయంగా నిలిచి భారత్‌కు విజయాన్ని అందించాడు. గైక్వాడ్ 37 బంతుల్లో 31 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

వెస్టిండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్, షమర్ జోసెఫ్ చెరో వికెట్ తీశారు. భారీ లక్ష్యాన్ని రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించిన భారత్.. 39 బంతులు మిగిలుండగానే విజయాన్ని ఖాయం చేసుకుంది.

## టీమిండియా కొత్త చీఫ్ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజా!



టీమిండియా కొత్త చీఫ్ సెలెక్టర్ పదవిపై ఉత్కంఠ కొనసాగుతోంది. భారత మాజీ స్టార్ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా ఈ బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు చీఫ్ సెలెక్టర్‌గా ఉన్న అజిత్ అగార్కర్ తప్పుకోవడంతో.. ప్రస్తుతం తాత్కాలికంగా సెలక్షన్ కమిటీకి ఓజానే నేతృత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆయనే పూర్తిస్థాయి చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. గువాహటిలో భారత కోచ్ గౌతమ్ గంభీర్‌తో జరిగిన కీలక సమావేశంలోనూ ఓజా పాల్గొనడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. వెస్టిండీస్‌తో రెండో వన్డేకు ముందు గువాహటిలోని బర్సాపరా స్టేడియంలో ఈ సమావేశం జరిగింది. వెస్టిండీస్ ఆటగాళ్లు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో.. భారత జట్టు విశ్రాంతి తీసుకుంటోంది. సాధారణంగా ద్వైపాక్షిక సిరీస్ జరుగుతున్న సమయంలో సెలక్షన్ కమిటీ మొత్తం ఇలా సమావేశం కావడం అరుదే. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. భారత్ తదుపరి న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ పర్యటనకు సంబంధించిన జట్ల ఎంపిక, ఆటగాళ్లపై చర్చించేందుకే గంభీర్‌తో సెలెక్టర్లు సమావేశమైనట్లు తెలుస్తోంది.

### ఎవరీ ప్రజ్ఞాన్ ఓజా

భారత్ తరఫున 24 టెస్టులు ఆడిన ఎడమచేతి వాటం స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా.. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత బీసీసీఐ సెలక్షన్ కమిటీలో చోటు దక్కించుకున్నాడు. అగార్కర్ వైదొలగడంతో తాత్కాలికంగా చీఫ్ సెలెక్టర్ బాధ్యతలు చేపట్టాడు. ఇప్పుడు పూర్తిస్థాయి చీఫ్ సెలెక్టర్‌గా అతడినే కొనసాగించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే రాబోయే రోజుల్లో సెలెక్టర్లకు పని భారం భారీగా ఉండనుంది. అక్టోబరు 22 నుంచి నవంబరు 27 వరకు న్యూజిలాండ్ పర్యటనలో భారత్ ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. దీనికి తోడు మూడు టెస్టుల న్యూజిలాండ్ పర్యటనకు భారత్ 'ఎ' జట్టును కూడా ఎంపిక చేయాల్సి ఉంది. 2027 వన్డే ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా జట్టు కాంబినేషన్లు, ఆటగాళ్ల ఫిట్‌నెస్, అందుబాటులో ఉండే ఆటగాళ్లపై సెలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

## రెజ్లింగ్‌లో సునీల్ దూకుడు..

**- ఆసియాడ్‌లో వరసగా రెండో కాంస్యంతో రికార్డు**



ఆసియా క్రీడల్లో భారత్ పతకాల పరంపర కొనసాగుతోంది. రెజ్లింగ్ (మల్లయుద్ధం) విభాగంలో దేశానికి తొలి పతకం దక్కింది. పురుషుల 87 కేజీల గ్రీకో–రోమన్ విభాగంలో భారత రెజ్లర్ సునీల్‌కుమార్ కాంస్య పతకం సాధించాడు. ఫిలిప్పీన్స్‌కు చెందిన రాబర్ట్స్ జాన్‌స్టన్‌తో జరిగిన పోరులో సునీల్ 9–0 తేడాతో ఏకపక్షంగా విజయం సాధించాడు. 2022 ఆసియా క్రీడల్లోనూ కాంస్యం నెగ్గిన సునీల్, వరుసగా రెండోసారి పతకం ఖాతాలో వేసుకున్నాడు. దీనితో ఆసియా క్రీడల గ్రీకో–రోమన్ విభాగంలో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ రెజ్లర్‌గా సునీల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. (గ్రీకో–రోమన్ శైలిలో నడుము కింది భాగాన్ని ఉపయోగించకూడదు. ప్రత్యర్థిని అడ్డుకోవడానికి కాళ్లు వాడితే ఫౌల్‌గా పరిగణిస్తారు).

**అనారోగ్యాన్ని జయించి... ఆసియా క్రీడల్లో స్వర్ణాలతో మెరిసి...**

## షూటర్ నీరూ దాండాకు ప్రధాని మోదీ అభినందనలు





'అమ్మా.. ప్రధాని నరేంద్ర మోదీ నన్ను స్వయంగా కలుస్తారు. నేను అంత బాగా ఆడతాను'.. అని ఆసియా క్రీడలకు వెళ్లేముందు షూటర్ నీరూ దాండా తన తల్లితో చెప్పిన మాటలివి. ఇప్పుడా మాటను నిలబెట్టుకుంది. ఈ ఏడాది ఆసియా క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో చరిత్ర సృష్టించింది. నీరూ విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'ఆసియా గేమ్స్‌లో ట్రాప్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించిన నీరూ దాండా, కైనన్ చెనైకు అభినందనలు. ఫైనల్లో భారత జోడీ ఆసియా రికార్డు నెలకొల్పి, ఈ విభాగంలో భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించింది. భారత షూటింగ్‌కు ఇది చిరస్మరణీయ విజయం. ఇద్దరు క్రీడాకారులూ అద్భుతంగా రాణించారు. రానున్న రోజుల్లోనూ వారు ఇలాగే వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నాను' అని ఎక్స్‌లో పేర్కొన్నారు మోదీ.

హరియాణాలోని జింద్ జిల్లా సంగత్‌పురాకు చెందిన నీరూ దాండా.. షూటింగ్‌లో అడుగు పెట్టేందుకు తన బంధువు, షూటర్ లక్ష్య షెరోన్ ప్రేరణగా నిలిచాడు. తొలుత అతడి తుపాకీతోనే ప్రాక్టీస్ చేసిన ఆమె.. 2019లో భోపాల్‌లోని మధ్యప్రదేశ్ షూటింగ్ అకాడమీలో చేరి మరింత ముమ్మరంగా సాధన చేయడం ప్రారంభించింది. ఆసియా క్రీడలకు ముందు తీవ్ర అనారోగ్యానికి గురైన ఆమె.. ఐదు రోజులు ఆస్పత్రిలోనే ఉంది. ఆ సమయంలో ద్రవ ఆహార పదార్థాలకే పరిమితమై కొన్ని వారాలపాటు శిక్షణకు దూరమైంది. అయినప్పటికీ పట్టుదలతో కోలుకుని ఆసియా క్రీడలకు వెళ్లింది. తన అద్భుత ప్రతిభతో రెండు స్వర్ణాలతో మెరిసింది.

## ముంబై హెడ్ కోచ్‌గా బౌచర్



ఐపీఎల్ జట్టు ముంబై ఇండియన్స్ మాజీ హెడ్ కోచ్ మార్క్ బౌచర్ (Mark Boucher) మరోసారి కీలక బాధ్యతలు చేపట్టనున్నాడు. గతంలో ముంబై ఫ్రాంచైజీతో కొనసాగిన ఈ వెటరన్ క్రికెటర్ ఇంటర్నేషనల్ టీ20లీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఎంపికయ్యాడు. దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ మార్క్ బౌచర్‌ను మరోసారి హెడ్‌కోచ్ పదవి వరించింది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు రెండు సీజన్ల(2023, 2024) కోచ్‌గా వ్యవహరించిన బౌచర్ ఈసారి.. సిస్టర్ ఫ్రాంచైజీని దిశానిర్దేశం చేయనున్నాడు. ఇంటర్నేషనల్ టీ20లీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్‌కు ప్రధాన కోచ్‌గా బౌచర్ నియమితులయ్యాడు. భారత్‌కు చెందిన రాబిన్ సింగ్ స్థానంలో అతడు వచ్చే సీజన్ నుంచి ఎంఐకి కోచింగ్ ఇవ్వనున్నాడు. సుదీర్ఘ అనుభవమున్న బౌచర్‌ను ఎంఐ ఎమిరేట్స్‌కు దిశా నిర్దేశం చేయనున్నాడనే విషయాన్ని ముంబై యాజమాన్యం బుధవారం ప్రకటించింది.

రాబిన్ సింగ్ హయాంలో 2024లో తొలిసారి ఐఎల్‌టీ20లో ఛాంపియన్‌గా నిలిచింది ఎంఐ ఎమిరేట్స్. 2025–26 ఎడిషన్‌లోనూ ఫైనల్ చేరింది. కానీ, డెజర్ట్ వైపర్స్ చేతిలో ఓటమితో రెండో టైటిల్ చేజార్చుకుంది. దాంతో.. ఎంఐని మళ్లీ ట్రోఫీల బాట పట్టించేందుకు బౌచర్ వ్యూహాలు సిద్ధం చేయనున్నాడు. ఐపీఎల్‌లో ముంబై కోచ్‌గా విమర్శలు ఎదుర్కొన్నాడు బౌచర్. ఐదుసార్లు జట్టును విజేతగా నిలిపిన రోహిత్ శర్మను కాదని.. భవిష్యత్ కోసమంటూ హార్దిక్ పాండ్యాను ముంబై కెప్టెన్‌గా ప్రకటించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే.

# ‘చివరి కప్పు కాఫీ’తో వీడ్కోలు




భారతీయ టెలివిజన్, ఓటీటీ రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన సెలబ్రిటీ టాక్ షో ‘కాఫీ విత్ కరణ’ త్వరలోనే ముగియనుంది. సుదీర్ఘకాలంగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఈ ఐకానిక్ షో తాజాగా తన చివరి సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 22 ఏళ్ల ప్రయాణం, 8 విజయవంతమైన సీజన్లు, 161 ఎపిసోడ్లను పూర్తి చేసుకున్న ఈ షో.. ఇప్పుడు సీజన్ 9తో ఫైనల్ రౌండ్‌కు సిద్ధమైంది. ఈ షోకి సంబంధించిన తొమ్మిదవ, ఆఖరి సీజన్‌ను అక్టోబర్ 14 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రముఖ దర్శకుడు, హోస్ట్ కరణ్ జోహార్ అధికారికంగా ప్రకటించారు. తాజాగా విడుదలైన ప్రోమోలో కరణ్ జోహార్ కాస్త భావోద్వేగానికి గురయ్యారు. 2004లో తన తండ్రి యశ్ జోహార్‌కు ఈ టాక్ షో ఐడియా చెప్పిన క్షణాలను గుర్తుచేసుకుంటూ, అప్పట్నుంచి ఇప్పటి వరకు సాగినప్రయాణాన్ని ఆయన నెమరు వేసుకున్నారు. బాలీవుడ్ ప్రముఖులసీక్రెట్స్, వివాదాలు, సరదా సంభాషణలతో పాప్ కల్చర్‌పై చెరగని ముద్ర వేసిన ఈ షోకు చివరిసారిగా ‘ఒక కప్పు కాఫీ’తో వీడ్కోలు పలకనున్నారు. మరోవైపు ఈ ముగింపు సీజన్‌లో టాలీవుడ్ నుంచి అల్లు అర్జున్‌తో పాటు విజయ్ దేవరకొండ పాల్గొనబోతున్నట్టు తెలుస్తోంది.



# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ‘ప్యారడైజ’ యూనిట్

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీకనకదుర్గ అమ్మవారిని టాలీవుడ్ నేచురల్ స్టార్ నానితో పాటు ‘ది ప్యారడైజ’ చిత్ర యూనిట్ సభ్యులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, వేద పండితులు ఘన స్వాగతం పన్నారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, చిత్ర బృందం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు నానికి వేదాశీర్వచనం అందించి అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలను బహూకరించారు.

# హద్దులు దాటుతున్న విమర్శలు

## యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై నటి రాధిక ఆగ్రహం



సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్ల తీరుపై సీనియర్ నటి, నిర్మాత రాధికా శరత్‌కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సినిమాలతో పాటు నటీనటులు, వారి కుటుంబ సభ్యులపై కొందరు అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రివ్యూల పేరుతో హద్దులు దాటుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ‘డిజిటల్ మీడియా విస్తరిస్తున్న కొద్దీ ఇన్‌ఫ్లుయెన్సర్లకు విమర్శలు చేయడం చాలా సులువైంది. సినిమాలు, నటీనటులు, మహిళలు, వారి కుటుంబాల గురించి చాలా దారుణంగా మాట్లాడుతున్నారు. తమను అడిగేవారు, ఆపేవారు ఎవరూ లేరనే ధైర్యంతోనే వాళ్లు ఇలా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ సులభంగా అందుబాటులోకి రావడం వల్లే ఇలాంటివి పెరిగిపోతున్నాయి’ అని రాధిక పేర్కొన్నారు. ‘ప్రస్తుతం సినిమా రివ్యూలు ఎవరి నియంత్రణలోనూ లేకుండా పోయాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్యే అయినా మన దగ్గర మరీ ఎక్కువగా ఉంది. కొన్నిసార్లు సినిమా బాగున్నా.. బాగాలేదంటూ కావాలనే తప్పుడు రివ్యూలను ప్రచారం చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఫిర్యాదులపై తక్షణం చర్యలు తీసుకునేందుకు ఒక బలమైన వ్యవస్థ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.

# జానీ మాస్టర్‌పై బహిష్కరణ వేటు

## ఫెడరేషన్‌పై సుమలత సంచలన ఆరోపణలు



టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు చిత్ర పరిశ్రమ నుంచి ఊహించని షాక్ తగిలింది. దేశవ్యాప్తంగా సినిమా, టెలివిజన్ రంగాల్లో పనిచేస్తున్న వివిధ ఫెడరేషన్లు ఆయనకు వ్యతిరేకంగా కఠిన నిర్ణయం తీసుకున్నాయి. ఆల్ ఇండియా ఫిల్మ్ ఎంప్లాయిస్ కాన్ఫెడరేషన్ తాజా ప్రకటన ప్రకారం... జానీ మాస్టర్‌కు ఎలాంటి సహకారం అందించబోమని, ఆయనతో కలిసి పనిచేయబోమని తేల్చిచెప్పింది.

మరోవైపు జానీ మాస్టర్‌పై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ ఆయన భార్య సుమలత రంగంలోకి దిగారు. ఈ విషయమై ఆమె నేరుగా ఫిలించాంబర్‌ను సంప్రదించి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత చిత్ర పరిశ్రమలో ఒక మహిళా ప్రెసిడెంట్ పదవిని చేపట్టడాన్ని కొందరు జీర్ణించుకోలేక పోతున్నారని ఆమె ఆరోపించారు. డ్యాన్సర్స్ యూనియన్‌లో జరుగుతున్న అవినీతి బాగోతాలను తాము ప్రశ్నిస్తున్నందుకే, తమను అసోసియేషన్ లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. చిత్రపురి హౌసింగ్ సొసైటీలో విపరీతమైన అక్రమాలు జరుగుతున్నాయని, ఫెడరేషన్ పేరును అడ్డుపెట్టుకుని యూనియన్లను తీవ్రంగా బెదిరిస్తున్నారని సుమలత సంచలన వ్యాఖ్యలు చేశారు.

# తమన్నా సినిమా... థియేటర్లలో ప్రసాదాల పంపిణీ



థియేటర్లలో సినిమా చూస్తున్నప్పుడు నచ్చిన పాటలకు డాన్స్ చేయడం, విజిల్స్ వేయడం సాధారణమే. అయితే ఓ బాలీవుడ్ సినిమా ప్రదర్శన సమయంలో ప్రేక్షకులు ఏకంగా ప్రసాదాలు పంచిపెడుతుండటం విశేషం. తమన్నా, సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘ది వన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్’. ఇందులో బిహార్‌తో పాటు ఉత్తరాది ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ‘ఛత్ పూజ’ నేపథ్యంలో తమన్నాపై ఒక పాటను చిత్రీకరించారు. సంస్కృతి, సంప్రదాయాలను ఎంతో అద్భుతంగా ఆవిష్కరించిన ఈ పాట తమకెంతో నచ్చిందని మహిళా ప్రేక్షకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఛత్ వేడుకల సమయంలో ప్రసాదంగా స్వీకరించే ‘ఠెకువా’ అనే ప్రత్యేక స్వీట్ కుకీలను ప్రేక్షకులు థియేటర్లలోకి తీసుకెళ్తున్నారు. సినిమాలో ‘ఛఠీ మైయా..’ పాట వచ్చే సమయంలో తోటి ప్రేక్షకులకు ఆ ప్రసాదాన్ని పంచిపెడుతున్నారు. బిహార్‌లోని ఓ థియేటర్‌లో ఛత్ పూజ సంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన ఒక మహిళా నటి ‘ఠెకువా’ ప్రసాదాన్ని పంచుతున్న వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

# వినోదమే కాదు... సందేశమ ఉండాలి

## మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్



సినిమా అంటే కేవలం వినోదం మాత్రమే కాదని, సమాజానికి మంచి సందేశం ఇచ్చేలా కూడా ఉండాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ వ్యాఖ్యానించారు. ‘ప్రహార’ సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 26/11 ముంబయి ఉగ్రదాడి తర్వాత సాగిన న్యాయ పోరాటం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సభలో ఆయన మాట్లాడుతూ “కావాలనుకుంటే మనం కసబ్‌ను అక్కడికక్కడే కాల్చి చంపేసి ఉండేవాళ్లమని, కానీ మన పోలీస్, న్యాయ వ్యవస్థలు చట్ట ప్రకారం నడుచుకునే దేశమని ప్రపంచానికి నిరూపించాయని” పేర్కొన్నారు. ఉగ్రవాదికి ఉరిశిక్ష పడేలా చేయడమే కాకుండా, ఆ దాడి వెనుక ఉన్న కుట్రను ప్రపంచం ముందు ఉంచినందుకు ప్రముఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్జ్వల్ నికమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ దాడుల్లో పాకిస్థాన్ కుట్ర ఉందనే విషయాన్ని ఆయనే న్యాయస్థానంలో నిరూపించారని గుర్తుచేశారు. నటుడు రాజ్‌కుమార్ రావుపై సీఎం ప్రశంసలు కురిపించారు. ఆయన గొప్ప ప్రతిభావంతుడని కొనియాడారు. ‘ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఉజ్జ్వల్ నికమ’ అనే ఉప శీర్షికతో వస్తున్న ఈ కోర్టు రూమ్ డ్రామా అక్టోబర్ 16న థియేటర్లలో విడుదల కానుంది.